ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, సెప్టెంబర్ 14, 2025 | సంపుటి - 21 | సంచిక 360 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## తల్లీ, ముగ్గురు పిల్లల దుర్మరణం

### ప్రమాదవశాత్తూ కుంటలో పడి మృతి

### కుమ్రం భీమ్ జిల్లాలో విషాదం

**కొమురంభీం, నినాదం:**

వాంకిడి మండలం డాబా గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామంలోని ఓ నీటి గుంతలో పడి తల్లి, ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతిచెందిన వారిని మోర్లే బుజ్జి బాయి (35), మోర్లే గన్ను(12), వాడే మహేశ్వరీ(9), అదే శశిక(9)గా గుర్తించారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు లు మృతదేహాలను స్వాధీనం చేసుకుకొని, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

2

## భారత్, చైనాలపై టారిఫ్‌లు విధించండి

### జి-7 దేశాలపై ట్రంప్ ఒత్తిడి

### ఉక్రెయిన్‌పై యుద్ధం ఆపడానికేనంటూ వెల్లడి

**వాషింగ్టన్, నినాదం:**

2

రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీగా టారిఫ్‌లను విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనకు ఐరోపా సమాఖ్యతో పాటు-, జి 7 దేశాలు అంగీకరించినట్లు- తెలుస్తుంది. ఉక్రెయిన్‌లో శాంతి పునరుద్ధరణ చేయాలని,

## మావోయిస్ట్ అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

### ధృవీకరించిన డీజీపీ జితేందర్

మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు.

2

## పహల్గాం దాడిని అప్పుడే మర్చారా?

### పాక్‌తో మ్యాచ్ ఆడడంపై బాధితుల ఆందోళన

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఎందుకు మాట్లాడాలి

### కెటిఆర్ విమర్శలపై మండిపడ్డ పిసిసి చీఫ్

**హైదరాబాద్, నినాదం:**

ఓట్ చోరీ గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దేశవ్యాప్తంగా దీనిపై ఉద్యమిస్తున్న వేళ రాహుల్‌కు మద్దతు పెరిగిందని అన్నారు. మోడీ ఈ విషయంలో అడ్డంగా దొరికారని అన్నారు. ఓ జాతీయ అంశంపై పోరాటం చేస్తుంటే.. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల గురించి రాహుల్ ఎందుకు మాట్లాడాని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా గాంధీభవన్ లో ఆయన మిడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం సిబిఐకి అప్పజెప్పినా కేంద్రంలో ఎందుకు కదలిక లేదని అన్నారు.

2

## కొండాసురేఖ-నాయిని మధ్య మళ్లీ విభేదాలు

### ఇద్దరు ధర్మకర్తల నియామకంపై నాయిని ఫిర్యాదు

**వరంగల్, నినాదం:**

వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో వర్గ విబేధాలు మళ్లీ ముదురుదుతున్నాయి. భద్రకాళీ ఆలయ పాలక మండలి కమిటీ- విషయంలో మంత్రి కొండా సురేఖ , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య చిచ్చురేగింది. తన నియోజకవర్గంలోని ఆలయంలో తనకు సమాచారం ఇవ్వకుండా ఇద్దరు ధర్మకర్తలను నియమించడంపై ఎమ్మెల్యే మండిపడుతున్నారు. కొండ సురేఖ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే కొనసాగితే నష్టం జరుగుతుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు.

2

## తెలంగాణ ఆకాంక్షను చాటిన సకలజనుల సమ్మె

### ఆనాటి ఘట్టానికి 14 ఏళ్లు పూర్తి.. కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపుతో యావత్ తెలంగాణ సమాజం ఒక్కటైందని చెప్పారు.

# కృష్ణా జలాల వాటాలో రాజీలేదు

## రాష్ట్రానికి రావాల్సిన 71శాతం రాబడతాం

- తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను రాబట్టాల్సిందే
- కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాలి
- న్యాయనిపుణులు, అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
- ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తాం
- న్యాయనిపుణులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్

కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటి వాటాలో ఒక చుక్క నీరు కుడావదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీ-ఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు.

**హైదరాబాద్, సెప్టెంబరు13 (నినాదం):**

కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించేందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,

▸▸తరువాయి2లో..

## గ్రూప్-1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

- 2లక్షల ఉద్యోగాల హామీని విస్మరించిన రేవంత్
- అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ ఏం మాట్లాడారు
- నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం
- గ్రూప్-1పై అప్పీల్‌కు వెళ్లాలి అనుకోవడం దుర్మార్గం
- నిరుద్యోగ మేళాలో మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్ధిపేట,సెప్టెంబరు13 (నినాదం):**

గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిండని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ లో కూర్చోబెట్టి హామీ ఇచ్చి మోసం చేశారు అని అన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 2లో..

## భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధి సాధించింది

- జిఎస్టి సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు
- క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట
- కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు
- 22 తరవాత సిమెంట్,నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల

- దేశానికి మణిహారం మణిపూర్
- మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
- రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ
- శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం
- రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ
- మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు

6

- దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం
- యువత ఇందులో భాగస్వామ్యం కావాలి
- మిజోరంలో రూ.9వేల కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబరు13 (నినాదం):**

తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. ▸▸ 2లో..

## సుపరిపాలన వేళ వైషమ్యాల కుట్రలు

- జనసైనికులు అప్రమత్తంగా ఉండాలి
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు

5

**అమరావతి, నినాదం:**

రాష్ట్రం అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్నామని అలాంటి వేళ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు.

## బి ఫార్మసి విద్యార్థి మైథిలిప్రియ దారుణ హత్య

### రూమ్‌కు పిలిచి కత్తితో పొడిచిన స్నేహితుడు నిఖిల్

నెల్లూరు, నినాదం:

నెల్లూరులో అమానుష ఘటన చోటుచేసుకుంది. కరెంట్ ఆఫీసు సెంటర్ వద్ద బీఫార్మసీ విద్యార్థిని మైధిలి ప్రియ దారుణ హత్యకు గురైంది. ఇటీవల బీఫార్మసీ ఫైనల్ ఇయర్ పూర్తిచేసింది మైధిలిప్రియ. ఆమెతో మాట్లాడాలని స్నేహితుడు నిఖిల్ రూమ్‌కి పిలిచి, కత్తితో పొడిచి చంపేశాడు.

5

## ఎపిలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

### ఎస్పీల బదిలీలు..నియామకాలు

### తిరుపతి ఎస్పీగా తిరిగి సుబ్బారాయుడు నియామకం

**అమరావతి, నినాదం:**

మొన్న ఐఎఎస్‌లను బదిలీచేసిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది.

## యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ డిమాండ్

**హైదరాబాద్, నినాదం:**

యుపిఎస్‌సి తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టిజిపిఎస్‌సి) కూడా జాబ్ క్యాలెండర్ రూపొందించి ప్రతి ఏడాది పరీక్షలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్షకు దిగక ముందే నోటిఫికేషన్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

▸▸తరువాయి2లో..

## తల్లీ, ముగ్గురు పిల్లల దుర్మరణం

పోలీసుల కథనం ప్రకారం.. మోర్లే బుజ్జి బాయి అనే మహిళ పొలం వద్ద పనిచేస్తున్న సమయంలో నీటి కోసం ముగ్గురు పిల్లలు కుంటలో దిగారు. కుంటలో లోతు ఎక్కువగా ఉండటంతో.. చిన్నారులు నీటిలో మునిగిపోయారు. అది గమనించిన మహిళ చిన్నారులను రక్షించేందుకు నీటిగుంతలోకి దిగింది. గుంతలో నీరు, బురద ఎక్కువగా ఉండటంతో నలుగురు నీటిగుంతలోనే చిక్కుకుని మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు– పోలీసులు వెల్లడిరచారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## భారత్,చైనాలపై టారిఫ్‌ల విధించండి

అందుకోసం రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గం అని అందులో భాగంగా రష్యా చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీ టారిఫ్‌లు విధించాలని అమెరికా ప్రతిపాదించింది. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జి 7 దేశాలు సమావేశమయ్యాయి. ఈ భేటీలో సుంకాల విధింపుపై చర్చ సాగింది. ఈ సందర్భంగా అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ మాట్లాడుతూ ... ఇప్పటికే భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ క్లిష్ట సమయంలో నిర్ణయాత్మక చర్య తీసుకోవడానికి జీ 7 దేశాలు ముందుకురావాలని కోరారు. అందుకు జి 7 దేశాలు స్పందిస్తూ ... యుద్ధం ముగింపునకు కట్టు–బడి ఉన్నామని ప్రకటించాయి. రష్యాపై ఒత్తిడి తేవడానికి ఇంతకుముందు ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈ విషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జి 7 దేశాల ముందుపెట్టడం గమనార్హం. ఇప్పుడు కూడా టారిఫ్‌ల విధింపుపై ఐరోపా సమాఖ్య దేశాల నుంచి భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. ఫలితంగా అది ఇంకా సాధ్యపడలేదు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు రష్యా (షశ)పై ఒత్తిడి తేవడమే సరైన మార్గమని అమెరికా భావిస్తోంది. అందులో భాగంగా ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని చూస్తోంది. ఈక్రమంలో ఈయూ, జీ7 దేశాలు భారత్, చైనా లపై టారిఫ్‌లు విధించాలని ట్రంప్ పాలకవర్గం ప్రతిపాదనలు చేసింది. ఇందుకు జీ7 సభ్య దేశాలు కూడా సానుకూలంగా స్పందించినట్లు– తెలుస్తోంది. ఇప్పటికే.. భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని అక్కడ ప్రస్తావించారు. ఈసందర్భంగా యుద్ధం ముగింపునకు కట్టుబడి ఉన్నామంటూ జీ7 సభ్యదేశాలు అమెరికాకు హామీ ఇచ్చాయి. దీంతో భారత్, చైనాలపై సుంకాల విధింపునకు ఆయా దేశాలు కూడా సిద్ధమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. కాగా.. రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ఇంతకుముందు ఐరోపా సమాఖ్య దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈవిషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జీ7 దేశాల ముందుపెట్టడం గమనార్హం.

## మావోయిస్ట్ అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

**హైదరాబాద్, నినాదం:**

మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు. పశ్చిమబెంగాల్‌లో 2011 జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్‌జీ భార్య ఆమె. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్‌ఛార్జిగా ఉన్నట్లు– సమాచారం. సుజాతక్క 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు. ఆమెతో పాటు మరికొందరు మావోయిస్టులు లొంగిపోయినట్లు తెలుస్తోంది. సుజాతక్కపై రూ.కోటి రివార్డు ఉంది. సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ వెల్లడిరచారు. ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు– మండలం పెంచికలపాడు. ఆమె మొదట్లో ఆర్‌ఎస్‌యూ, జన నాట్య మండలిలో పని చేశారు. 1996లో కమాండర్‌గా విధులు నిర్వహించారు. 2001లో రాష్ట్ర కమిటీ– సభ్యురాలిగా పనిచేశారు. అనారోగ్య కారణాలతో సుజాతక్క బయటికి వచ్చారు. ఆమెకు రూ.25 లక్షల రివార్డు అందిస్తాం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఆహ్వానిస్తున్నాం. మావోయిస్టులు చాలా మంది లొంగిపోతున్నారని జితేందర్ తెలిపారు.

## పహల్గాం దాడిని అప్పుడే మర్చారా?

**న్యూఢిల్లీ, నినాదం:**
ఆసియాకప్‌లో భాగంగా ఆదివారం భారత్, పాకిస్థాన్‌ల మధ్య మ్యాచ్ జరుగనుంది. అయితే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్ ఆడవద్దని అంటూ పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. చివరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మ్యాచ్ ఆడుతామని బిసిసిఐ ప్రకటించింది. ఈ విషయాన్ని ఐసిసితో పాటు–, ఎసిసి కూడా అంగీకరించాయి. అయితే పహల్గాం దాడి బాధితురాలు ఐషాన్య ద్వివేది ఈ విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొందరు క్రికెటర్లకు ఈ మ్యాచ్ ఆడటం ఇష్టం లేదని.. కానీ బిసిసిఐ వాళ్లపై ఒత్తిడి తెస్తోందని వ్యాఖ్యనించారు. అసలు మ్యాచ్‌కి బిసిసిఐ ఒప్పుకోకుండా ఉండదాల్సిందని పేర్కొన్నారు. పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగాలను బిసిసిఐ విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలను కోల్పోయిన వారి కుటుంబసభ్యుల ఆవేదన అప్పుడే మర్చిపోయారా? అని స్పాన్సర్లు, క్రికెటర్లను ప్రశ్నించారు. ఈ మ్యాచ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని మళ్లీ ఆ దేశం ఉగ్రవాదులకు పోషించడానకే ఉపయోగిస్తుందని మండిపడ్డారు. మనపై దాడి మనమే వాళ్లను ప్రోత్సాహించినట్లు– అవుతుందని అన్నారు. దేశ ప్రజలంతా కలసి మ్యాచ్‌ను వీక్షించకుండా బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

## బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలపై ఎందుకు మాట్లాడాలి

ఫార్ములా– ఈ కార్ రేసు కేసులో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు జైలు ఖాయం అని అన్నారు. ఢల్లీలో బిఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీష్ రావు, కెటిఆర్, నరేంద్ర మోడిని కలిశారని తెలియజేశారు. వాళ్లు బిజెపిలో చేరినట్లు– తాము కూడా నోటీసులు పంపిస్తామని, సిఎంగా రేవంత్ రెడ్డిని అందరూ కలుస్తారని మహేష్ పేర్కొన్నారు. ఫిరాయింపులపై రాహుల్ స్పందించాలని కెటిఆర్ అంటున్నారని చెప్పారు. రాహుల్ పై మాట్లాడే అర్హత కెటిఆర్ కు ఉందా? అని ప్రశ్నించారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ తప్పించుకోవడానికే.. ఉపరాష్ట్రపతి ఎన్నికకు బిఆర్‌ఎస్ దూరంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## కొండాసురేఖ-నాయిని మధ్య మళ్లీ విభేదాలు

స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా ఆలయ పాలక మండలి సభ్యులను ఎలా నియమిస్తారని అని ప్రశ్నించారు. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా అని నిలదీశారు. తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటని ధ్వజమెత్తారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంభిస్తే తాను చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది దేనికని, తన ఓపికకు పరీక్ష పెట్టవద్దని హెచ్చరించారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించాల్సిందే

మొదటిపేజీ తరువాయి

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం –మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ.ఎన్.సి. అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు. ??ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్కు అందించాలని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకీ 512 టీ–ఎంసీలు కట్టబెట్టి, 299 టీ–ఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 299 టీ–ఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయ పరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిరడి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండిరగ్లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు– నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీ–ఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకురావాలని సీఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీ–ఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థం పెంచుకోవటంతో పాటు– పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు– పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్ ఎదుట వాదనలుగా వినిపించాలని సీఎం ఆదేశించారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని సీఎం అన్నారు. సాగునీటి, తాగునీటి అవసరాలతో పాటు– మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఇప్పటి వరకు తెలంగాణా ప్రాంతంలో తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడం వల్లనే కృష్ణా జలాశయాలను తెలంగాణా వినియోగించుకోలేకపోయిందని గుర్తు చేయాలన్నారు. తెలంగాణ తరపున వాదనలను వినిపించేందుకు ఇదే సరైన అవకాశమని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంతో పాటు–, కృష్ణా నదీ జలాల్లో రావాల్సిన వాటాల భవిష్యత్తును దిశానిర్దేశర చేసే వాదనలు కావటంతో ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో జారవిడుచుకోవద్దని సీఎం న్యాయ నిపుణులకు సూచించారు.

### కృష్ణా జలాల వాటాలో రాజీలేదు

కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చాలా నష్టపోయామని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తామని తెలిపారు. ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ దృష్ట్యా.. నీటిపారుదల రంగ నిపుణులు, న్యాయ నిపుణులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో పాటు–, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 811 టీ–ఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నామన్నారు. ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తామని చెప్పారు. తాగు, సాగునీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటామన్నారు. –ట్రైబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వచ్చి సమీక్షిస్తారని తెలిపారు. తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు 65 శాతం మేర నీటి కేటాయింపులు ఉండాల్సిందేనని అన్నారు. పెరుగుతున్న అవసరాలకు తగ్గట్లుగా నీటి కేటాయింపులు ఉండాలని అందుకు అనుగుణంగా తాజా సమాచారాన్ని –ట్రైబ్యునల్ కు సమర్పించామన్న ఉత్తమ్... ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ అవకాశాన్ని జారవిడుచుకోబోమని పునరుద్ఘాటించారు. జూన్, జూలై మాసాల్లో 80 టీ–ఎంసీల నీటిని అందుబాటు–లో ఉంచడంతో పాటు– ఆపరేషన్ ప్రోటోకాల్ అనుసరించి నీటిని వినియోగించుకునే స్వేచ్ఛ తెలంగాణకు ఉండేలా –ట్రైబ్యునల్ ముందు ఉంచుతామని తెలిపారు. ఏపీ అక్రమంగా వినియోగిస్తున్న 291 టీ–ఎంసీల నీటి ఉదంతం వెలుగులోకి వచ్చినందున... ఆ నీటిని పునర్విభజన చేయాల్సిందేనని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ అడ్డుపడుతోందని... రాష్ట్ర హక్కులను కూడా –ట్రైబ్యునల్ ఎదుట జరిగే వాదనల్లో వినిపిస్తామని చెప్పారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల అంశాలతో కూడిన ప్రత్యేక జీఓను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే కృష్ణా జలాలను తెలంగాణ వినియోగించుకోలేక పోయిందని భారత రాష్ట్ర సమితి నేతలపై ఉత్తమ్ మండిపడ్డారు. గత పాలకుల ఉదాసీనత కారణంగా ఏపీ అక్రమంగా నీటిని తరలించుకుపోయి ప్రయోజనం పొందిందని విమర్శించారు.

## ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించాలి

**అవసరమైతే వారికి ఆయుధాలు కూడా ఇస్తాం**

**అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి**

హైదరాబాద్, నినాదం:
ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేందుకు అవసరమైతే వారికి ఆయుధాలు ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటు–సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్టీఎఫ్ టీ–మ్‌లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడిరచారు. ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి అదేశించారు. నల్ల బెల్లం తయారీ, అమ్మకాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అధ్యాయనం చేయాలని జూపల్లి కృష్ణారావు సూచించారు. ఎ–క్సై–ౖజ్‌శాఖ పట్టు–కున్న నల్ల బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వడానికి అవసరమైన మార్గ దర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. నాన్ డ్యూటీ– పెయిడ్ లిక్కర్‌ను పట్టు–కున్నప్పుడు వాటిని పగులగొట్టకుండా, వినియోగించుకోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వాటిని జాతీయ ఉత్పత్తిగా గుర్తించి అమ్మకాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయితోపాటు– సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణా, వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని మంత్రి జూపల్లి సూచించారు. నాచారం, చర్లపల్లి లాంటి ఇన్‌లీగల్ పరిశ్రమలను తనిఖీలు చేపట్టడానికి అవసరమైన కార్యచరణ తయారు చేసుకోవాలని సూచించారు. ఒకే లైసెన్స్‌పై ఒకటి కంటే ఎక్కువ బార్లు నడుపుతున్నారని పలువురుపై ఆరోపణలను వస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫామ్ హౌస్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, బ్రాండీ షాపుల సిట్టింగ్ రైమ్‌లపై నిబంధనలు పాటించాలా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న రైస్ మిల్లులను, ఇతర ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు.హైదరాబాద్‌లోని అబ్కారీ భవన్లో రాష్ట్ర అబ్కారీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్ హడల్స్‌ట్రేషన్ వంటి సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని, ఎక్కడైనా కల్తీ మద్యం లేదా డ్రగ్స్ లాంటి అక్రమ కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులకు స్పష్టంగా హెచ్చరించారు. గతంలో చోటు–చేసుకున్న ఘటనలపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. చర్లపల్లి ఘటనపై వస్తున్న వార్తలకు మంత్రి సమాధానం ఇచ్చారు.

## నేపాల్ ప్రధాని సుశీల కర్కికి మోడీ అధినందనలు

ఇంఫాల్, :నేపాల్ తొలి మహిళా ప్రధానమంత్రిగా నియమితులైన సుశీల కర్కి కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఆమె నియామకం మహిళా సాధికారతకు ఒక ఉజ్వల ఉదాహరణ అని అన్నారు. నేపాల్ భారత్‌కు సన్నిహిత దేశమని, 140 కోట్ల భారత ప్రజానీకం తరపున ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నానని మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో మాట్లాడుతూ ప్రధాని అన్నారు.

## యూరియా కోసం రైతుల పోరాటం

**బీబీపేటలో పోలీస్ స్టేషన్‌లో టోకెన్ల పంపిణీ**

కామారెడ్డి :
కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎదుట శనివారం యూరియా కోసం రైతుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వందల మంది రైతులు ఒకేసారి పంపిణీ కేంద్రానికి వచ్చారు. వారిని పోలీసులు అదుపు చేయలేకపోయారు. ఒక దశలో పోలీసులపైనా అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రైతులను స్థానిక పోలీస్ స్టేషన్‌కు పిలిపించి.. పోలీసుల సమక్షంలో టోకెన్లు అందజేశారు. అనంతరం పీఏసీఎస్ వద్ద 930 యూరియా బస్తాలను రైతులకు అందించారు. పోలీస్ స్టేషన్ వద్ద టోకెన్లు తీసుకునే సమయంలో మల్కాపూర్‌కు చెందిన రైతు అంబల్ల చిన్నరేకయ్య ఫిట్స్ వచ్చి పడిపోవడంతో ఆందోళన నెలకొంది. ఆయన్ను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ఆయన కోలుకున్నట్లు– స్థానికులు తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు రప్పించి టోకెన్లు ఇవ్వడం ఏంటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని అదుపులోకి తేవడానికి తాము పోలీస్ స్టేషన్‌కు రప్పించామని పోలీసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చాలా చోట్ల రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. మెదక్ జిల్లా చేగుంటలోని రైతు వేదిక వద్ద వర్షంలో సైతం అన్నదాతలు బారులు తీరారు. చేగుంట రైతు వేదికకు 1500 వందల యూరియా బస్తాలు వచ్చాయన్న సమాచారంతో రైతులు భారీగా తరలివచ్చారు. తిండీతిప్పలు మాని యూరియా కోసం వస్తే.. ఒకే బస్తా ఇస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఆకాంక్షను చాటిన సకలజనుల సమ్మె

సబ్బండ వర్గాలు ఏకమై 42 రోజులపాటు– శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢల్లీకి తాకేలా చేశారన్నారు. ఔర్ ఏక్ ధక్కా..తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లేలా తెలంగాణ ప్రజలు నినదించారని గుర్తుచేశారు. సకల జనుల సమ్మెకు శనివారంతో 14 ఏండ్లు పూర్తయిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె. సబ్బండ వర్గాల ప్రజలు ఏకమై, 42 రోజుల పాటు– శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢల్లీకి తాకేలా చేసిన మహోన్నత ఘట్టం సకల జనుల సమ్మె. సెప్టెంబర్ 12, 2011 రోజున కరీంనగర్ జనగర్జనలో ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపు మేరకు యావత్ తెలంగాణ సమాజం ఒక్కటయ్యింది. సమ్మెలో స్వచ్ఛంధంగా భాగస్వాములయ్యి, ఔర్ ఏక్ ధక్కా.. తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లేలా తెలంగాణ ప్రజలు నినదించారు. నిర్బంధాలను ఛేదించి, ఆంక్షలకు ఎదురొడ్డి, బెదిరింపులను లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ బిడ్డలు పోరాడారు. సకల జనుల సమ్మెకు నేటితో 14 ఏళ్ళు నిండిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్

ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. గ్రూపు 1, గ్రూపు 2 పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వేలాది మంది నిరుద్యోగులు హైదరాబాద్, అశోక్ నగర్ లైబ్రరీ వద్ద,అఫ్జల్‌గంజ్ లైబ్రరీ వద్ద ఇంకా వివిధ ఇనిస్టిట్యూట్స్ వద్ద రాత్రింభవళ్ళు చదువుతూ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు అన్యాయం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం, 70 వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ మాటలు చెప్పడమే తప్ప నియామకాలకు సంబంధించి లెక్కలు చూపించడం లేదని ఆయన విమర్శించారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఆ ప్రకారం నియామకాలు చేపట్టాలని రాంచందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గ్రూప్-1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్ వన్ లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. తప్పును సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్‌కి వెళ్లాలని ప్రభుత్వం భావించడం సిగుచేటని.. అన్నారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చుని హరీశ్ పేర్కొన్నారు.. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుండు మంచి ఉద్యోగం వస్తేనే బాగుండు అని అనుకుంటారు. తప్పులేదు అలా అనుకోవడంలో.. కానీ జీవితంలో మొదటి అడుగు పడడం అనేది చాలా ముఖ్యమని పేర్కొన్నారు.సిద్దిపేట దాటి హైదరాబాదులో ఉద్యోగం చేస్తేనే మీకు అనుభవం వస్తుంది. ఉద్యోగం కోసం మీరు ఊరుదాటి వెళితే మీకు ప్రపంచం అర్ధమవుతుంది. పోటీ– ప్రపంచంలో నువ్వెక్కడున్నావు, ఎక్కడ నిలబడ్డావు, ముందుకు సాగాలంటే ఏం చేయాలనే విషయాలతో మీ ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. కష్టం యొక్క విలువ తెలుస్తుంది డబ్బు విలువ తెలుస్తుందని హరీశ్ తెలిపారు. ఉన్నత ఉద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోండని యువతకు తెలిపారు. రాష్ట్రంలో ఈరోజు ఏం జరుగుతుందో మీకు తెలవనిది కాదు.. గ్రూప్ వన్ ఎగ్జామ్ పెడితే నిరుద్యోగులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. లక్షల రూపాయలు ఫలాన మంత్రులు, ఫలాన అధికారులు లంచం అడిగారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా పరీక్ష నిర్వహిస్తారా అని స్వయంగా హైకోర్టు ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది. నిజంగా తప్పు చేయకపోతే ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. అవినీతికి పాల్పడ్డ వారిని శిక్షించాలి. తప్పును సరిదిద్దకుండా మరో అప్పీల్‌కి పోదామని చెప్పడం మూర్ఖత్వం. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. రెండేళ్లు పూర్తకావస్తున్నాయి. 2 లక్షలు ఉద్యోగాలు ఏమయ్యాయి రేవంత్ రెడ్డి? రాహుల్ గాంధీని అశోక్ నగర్ చౌరస్తాలో కూర్చోబెట్టి మాటిచ్చారు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని.. ఏమైంది?' అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగ నోటిఫికేషన్ వేసింది కేసీఆర్.. పరీక్ష నిర్వహించింది కేసీఆర్.. ఇంటర్వ్యూ నిర్వహించింది కేసీఆర్.. కేవలం ఉద్యోగ పత్రాలు ఇచ్చింది మాత్రం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గట్టిగా నిలదీస్తే చర్చ పెట్టకుండా ఒక అంశాన్ని బట్టి జాబ్ క్యాలెండర్ అని పారిపోయారు. జాబ్ క్యాలెండర్ కాదు అది జాబ్ లెస్ క్యాలెండర్.. ప్రియాంక గాంధీతో హుస్నాబాద్ సభలో చెప్పించారు.. నిరుద్యోగ యువతకు నాలుగువేల నిరుద్యోగ భృతి ఇస్తామని. ఏమైంది.? ప్రభుత్వం నిరుద్యోగ యువతని పూర్తిగా మోసం చేసింది. మీ పక్షాన మేము పోరాటం చేసి అసెంబ్లీలో ప్రశ్నిస్తాము. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హరీశ్ అన్నారు. వెటర్నరీ కాలేజ్ ని సిద్దిపేటలో పెడితే రేవంత్ రెడ్డి కొడంగల్ కి తరలించారు. సిద్దిపేటకు అన్యాయం చేశారు. వెయ్యి పడకల ప్రభుత్వ ఆసుపత్రి కట్టించాము. 90శాతం పని పూర్తయింది. ఆ చిన్న పనిని కూడా చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఈ ప్రభుత్వం పాజిటివ్ డైరెక్షన్ కంటే నెగటివ్ డైరెక్షన్ లో ఎక్కువ వెళ్తుందని హరీశ్ పేర్కొన్నారు. మరిన్ని జాబ్ మేళాలు మీకోసం ఏర్పాటు– చేస్తామని యువతకు భరోసా కల్పించారు. మొన్న నేను లండన్ కి వెళ్ళినప్పుడు కూడా మన ఐటీ– టవర్లో కంపెనీలు ఏర్పాటు– చేయాలని అక్కడ ఉన్న తెలంగాణ బిడ్డలను కోరడం జరిగింది. ఈసారి ఎంతమందికి అవకాశం వస్తే అంతమంది ఉద్యోగాల్లో చేరాలని కోరుతున్నాను. దాదాపు 30 కంపెనీలు మీకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఇక్కడికి వచ్చాయి. మీ ఆలోచన సిద్దిపేట నుండి హైదరాబాద్‌కి పరిమితం కావద్దు. ముంబై కో, ఢల్లీ అక్కడి నుండి ప్రపంచవైపుకు సాగాలి. ఇతర దేశాల్లో మన దగ్గర నుంచి వెళ్లిన పిల్లలు చదువుతూ చిన్న ఉద్యోగం అయినా చేస్తూ వారి కలలను సహకారం చేసుకుంటారు. ఇక్కడ మనమూ ఈ జాబ్ చేయాలా అంటే చిన్న ఉద్యోగం చేయాలనే అనుకుంటాం కానీ అక్కడ ఉద్యోగం చేయడమే గౌరవంగా భావించి చిన్నదైనా, పెద్దదైన చేస్తూ వారి లక్ష్యాన్ని సాధిస్తారు. మీరు కూడా మొదటి అడుగు వేయండి. పోటీ– ప్రపంచంతో పోటీ–పడి జీవితంలో మిమ్మల్ని మీరు సాధించండని హరీశ్ యువతకు హరీశ్ మార్గదర్శనం చేశారు.

**గ్రూప్–1పై అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం దుర్మార్గం: హరీష్ రావు**

గ్రూప్–1 పరీక్షలపై హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేయాలనుకోవడం దుర్మార్గమని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పోస్టులకు మంత్రులు, అధికారులు రూ. లక్షలు లంచం అడిగారని చెబుతున్నారని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. గ్రూప్–1 పోస్టులకు రూ. లక్షల లంచం తీసుకున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పుపై అప్పీల్ కు వెళ్లాలనుకోవడం సిగ్గు చేటు– అని తప్పుదిద్దుకోకుండా అప్పీల్ కి వెళ్లాలనుకోవడం సరికాదని విమర్శించారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగుల పక్షాన బిఆర్‌ఎస్ పోరాటం చేస్తుందని, అసెంబ్లీలో నిలదీసి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హరీష్ రావు హామీ ఇచ్చారు.

IN THE COURT OF THE HON'BLE 1ST ADDITIONAL SENIOR CIVIL JUDGE: CUM : ADDL CHIEF JUDICIAL MAGISTRATE AT MALKAJGIRI: MEDCHAL MALKAJGIRI DISTRICT.
O.S.No. 286 OF 2025
Between:-
1.Tadigadapa Lalitha, W/o.Late Sri. Tadigadapa Pothana Sastry aged about 78 years, Occ: Housewife, R/o. 37-116/1, Sri Colony, Neredmet X Road, R.K.Puram, Neredmet X Road, Malkajgiri, Medchal Malkajgiri District.
2.T.Rajeswari, W/o. Late Tadigadapa Phanindra, aged 40 years, Occ: Pvt Service, R/o.37-116/1, Sri Colony, Neredmet XRoad, R.K.Puram, Neredmet XRoad,Malkajgiri, Medchal Malkajgiri District.
3.Tadigadapa Naga Sree Sahasthra, D/o. Late Tadigadapa Phanindra, aged 13 years, Occ: Student, R/o. 37-116/1, Sri Colony, Neredmet X Road, R.K.Puram, Neredmet X Road, Malkajgiri, Medchal Malkajgiri District.
4.Tadigadapa Naga Sahithi, D/o. late Late Tadigadapa Phanindra, aged 08years,Occ:Student, R/o.37-116/1, Sri Colony, Neredmet X Road,R.K.Puram, Neredmet X Road, Malkajgiri, Medchal Malkajgiri District.
(Plaintiffs 3 and 4 being Minors are represented by their Natural Guardian and Mother Smt. T. Rajeswari the Plaintiff No 2 herein)
5.Tadigadapa Venkata Naga Praveen S/o. Late Tadigadapa Pothana Sastry, aged 42 years, Occ: Pvt Service, R/o. 37-116/1, Sri Colony, Neredmet X Road, R.K.Puram, Neredmet X Road, Malkajgiri, Medchal Malkajgiri District.
...Plaintiffs
AND
1. All Concerned
2. Mandal Revenue Officer, Malkajgiri, Medchal Malkajgiri District. ...Defendants
To,
All Concerned
Please take notice that the above case is filed by the Plaintiffs to declare the Plaintiffs as the legal heirs of late T. Pothana Sastry and successors of the suit schedule properties "A" & "B" schedules and if any person/s have any objection they may approach before the Hon'ble Court on 08-10-2025 at 10.30 am along with their advocate or personally and file their objections if any, failing which the matter will be decided as per law.
"A" SCHEDULE OF PROPERTY
All that Plot No. 86 admeasuring 270.00 Sq. yards equivalent to 225.72 Sq. yards with Hut No. 25-59-53 raised in 1971 in Sy.No. 277 situated at Ramakrishnapuram in Malkajgiri Gram Panchayat limits out of the sanctioned layout plan of " SHREE COLONY" under permit No. 685 of 7-12-1967 and bounded by : NORTH: 25 feet Wide Road,SOUTH : Plot No. 85, EAST : Plot No. 87, WEST : Plot No. 112.
"B" SCHEDULE OF PROPERTY
All that HUT NO. 25-59-90 in part of Plot No. 87 in Sy. No. 277 , admeasuring 120.00 Sq. yards equivalent to 100.32 Sq. Meters constructed in the 1971 situated at Ramakrishnapuram in Malkajgiri Gram Panchayat limits out of the sanctioned layout plan of " SHREE COLONY" under permit No. 685 of 7-12-1967 and bounded by :- NORTH :25 feet Wide Road SOUTH : H.No. 25-59-53,EAST H.No. 25-59-64, WEST: Plot No. 111
BY ORDER OF THE COURT
Sd/
A.MURALIDHAR REDDY
ADVOCATE
No. 204, M.S Arcade, Malakpet, Hyderabad, cell: 9948349969

# కుక్కలకు వాక్సినేషన్, స్టెరిలైజేషన్ వంటి కార్యక్రమాలు అవసరం

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 13 (నినాదం) :** దేశంలో ఇటీవల కుక్క కాట్లు పెరిగిపోతు న్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలలో అప్రమత్తతతో పాటు కుక్కలకు వాక్సినేషన్, స్టెరిలైజేషన్ వంటి కార్యక్రమాలు అవసరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని రాంనగర్ పార్కులో కుక్కల దత్తత, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాట్లాడుతూహైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద కుక్కల దత్తత కార్యక్రమాన్నినల్గొండ జిల్లాలో నిర్వహించడం పట్ల ఆయన అభినందించారు. కాట్ల పై ఇటీవలి సుప్రీం కోర్టు స్పందనను ఆయా ప్రస్తావించారు. నల్గొండ జిల్లాలో సుమారు 40 వేల కుక్కలు ఉన్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తున్నదని,అయితే అమెరికా లాంటి దేశాల్లో కుక్కలను సైతం మనుషుల్లాగా చూస్తున్నారని, కుక్కలకు కూడా ఎంతో విలువ ఇస్తారని ,ప్రత్యేకించి కుక్కలకు ఫైవ్ స్టార్ హోటళ్లు ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన జిల్లా యంత్రాంగానికి సూచించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇటీవల కాలంలో వీధి కుక్కలు కోతులు, పిల్లుల సంఖ్య పెరిగిపోయి . నల్గొండ జిల్లాలో 92000 గృహాలు ఉండగా, సుమారు 5000 కుక్కలు ఉన్నాయని ఒక్కొక్కరుఒక్కో కుక్కను దత్తత తీసుకుంటే కుక్కల బెడద ఉండదని తెలిపారు. శనివారం నిర్వహించిన కుక్కల దత్తత కార్యక్రమంలో 49 కుక్కలను దత్తత ఇచ్చినట్లు ఆమె తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, దేవరకొండ ఏసీపీ మౌనిక, అడిషనల్ రమేష్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి , పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ రమేష్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# పెద్ద కుడి చెరువును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం : పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రజలు ఉదయం, సాయంకాలం సేద తీరేందుకు, పిల్లలు ఆహ్లాదం కోసం సందర్శించే విధంగా పెద్ద కుడి చెరువును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పేట్ విలేజ్ లోని పెద్ద కుడి చెరువు సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులలో భాగంగా రూ. 1 కోటి 93 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చెరువులో మురుగు నీరు కలవకుండా చేపడుతున్న మురుగు నీటి మళ్లింపు కాలువ నిర్మాణం పనులకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్త మహబూబ్ పేట్ విలేజ్ లోని పెద్దకుడి చెరువులో కలుషిత నీరు కలవకుండా చేపడుతున్న డ్రైనేజ్ వ్యవస్థ మళ్లింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. చెరువు సంరక్షణలో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం, చెరువు యొక్క అలుగు నిర్మాణం పనులు చేపడుతున్నామని అన్నారు. చెరువుల యాజీడీ మళ్లింపు కాల్వ నిర్మాణం పనుల గుర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. చెరువు అపరిశుభ్రం వలన పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించి, దోమల నివారణకు ప్రతిక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. చెరువులో తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిండు**
**నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తాం..**
**అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట ప్రతినిధి(నినాదం) :** గ్రూప్ -1 లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారు.. గ్రూప్-1 పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ మాజీ మంత్రి టి.హరీష్ రావు డిమాండ్ చేశారు. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ తప్పులను సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్ కి వెళ్లాలని ప్రభుత్వం భావించడం సిగ్గుచేటు అని విమర్శించారు. సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభించి మాట్లాడారు. గ్రూప్ 1 పరీక్షల్లో నిజాలు తప్పు చేయకపోతే సీఎం రేవంత్ రెడ్డి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలన్నారు. అవినీతికి పాల్పడ్డ వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీతో అశోక్‌నగర్‌లో, ప్రియాంక గాంధీతో హుస్నాబాద్ సభలో చెప్పించి మోసం నిరుద్యోగులను మోసం చేశారన్నారు. నిరుద్యోగ యువతకు నాలుగువేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని రెండేళ్లు పూర్తి కావస్తున్న 2లక్షలు ఉద్యోగాలు ఏమయ్యాయని సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటిదాక ఇచ్చిన ఉద్యోగాలకు కూడా ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి..పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించి చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని..కేవలం ఉద్యోగ పత్రాలు ఇచ్చింది మాత్రం రేవంత్ రెడ్డి అని గుర్తు చేశారు. ఉద్యోగ హామీలపై తాము అసెంబ్లీ లో గట్టిగా నిలదీస్తే చర్చ పెట్టకుండా... జాబ్ క్యాలెండర్ అని పారిపోయారని..అది కూడా జాబ్ లెస్ క్యాలెండర్ గా మిగిలిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను చేసిన మోసాన్ని నిలదీస్తూ నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తాం అని భరోసా ఇచ్చారు.

**సిద్దిపేటకు కాంగ్రెస్ అన్యాయం..**

సిద్దిపేటలో ఐటీ టవర్ ఏర్పాటు చేసి వెయ్యి మందికి ఉద్యోగం కల్పించాలని ఆశయాన్ని ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వెటర్నరీ కాలేజీ సిద్దిపేటలో పెడితే రేవంత్ రెడ్డి కొడంగల్ కి తరలించింది. సిద్దిపేటకు అన్యాయం చేసింది.వెయ్యి పడకల ప్రభుత్వ ఆసుపత్రి కట్టించాం. 90శాతం పని పూర్తయింది. ఆ చిన్న పనిని కూడా చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఈ ప్రభుత్వం పాజిటివ్ డైరెక్షన్ కంటే నెగటివ్ డైరెక్షన్ లో ఎక్కువ వెళ్తుంది. రాజకీయాలు ఎప్పుడు ఉంటూనే ఉంటాయి. మీ భవిష్యత్తు మాకు ముఖ్యం. మీరు బాగుండాలి. మరిన్ని జాబ్ మేళాలు మీకోసం ఏర్పాటు చేస్తాం.'అని మాజీమంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం , బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు .

# జాతీయ లోక్ అదాలత్ లో 924 కేసులకు పరిష్కారం

**జమ్మికుంట, సెప్టెంబర్ 13 ( నినాదం) :** హుజురాబాద్ కోర్ట్ లో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 924 కేసులకు పరిష్కారం లభించిందని హుజురాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పి.బి కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం కోర్టు ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హుజురాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పి .బి కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్షణికావేశంలో మనం పద్ధతులు మర్చిపోతామని తొందరపాటు వల్ల నేరం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. అన్ని సమస్యలకు మూలం తొందరపాటు అని, రాజీ మార్గమే రాజా మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పద్మ సాయిశ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వీణా ప్రణతి, స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ టి ఈశ్వరయ్య, హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, ఏసీపి మాధవి, అదనపు పబ్లిక్ పాసిక్యూటర్ ఎన్ రామ్ ఉపేందర్, ఏజిపి జీ శ్రీనివాస్, ఏ వెంకటేశ్వర్ రావు, సిఐ కరుణాకర్, పలువురు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లు తొలగించాలి

### విద్యుత్ శాఖ ఏడిఈ సుధాకర్ రెడ్డి

**సిద్దిపేట(నినాదం):** పట్టణంలో విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని విద్యుత్ శాఖ ఏడిఈ సుధాకర్ రెడ్డి కేబుల్ ఆపరేటర్లకు సూచించారు. స్తంభాల వద్ద ప్రమాదాలు జరగకుండా విద్యుత్ సిబ్బందికి సహకరించాలన్నారు . సిద్దిపేట జిల్లా కేంద్రం లోని ఏడీఈ కార్యాలయంలో శనివారం పట్నంలోని వివిధ కంపెనీలకు చెందిన కేబుల్, ఇంటర్నెట్ ఆపరేటర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. స్తంభాలకు విచ్చలవిడిగా ఉన్న కేబుల్ బండిళ్లను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వారం రోజుల్లో పట్టణంలోని అన్ని విద్యుత్ స్తంభాలకున్న కేబుల్ స్ట్రీమ్ లైన్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈలు హుస్సేన్, కృష్ణచైతన్య పాల్గొన్నారు.

# వచ్చే యాసంగి పంటకు శాశ్వత కాలువల నిర్మాణం చేపట్టాలి

### సిద్దిపేట నియోజకవర్గంలో సాగు నీటి పై ఇరిగేషన్ అధికారులతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమీక్ష

**సిద్దిపేట ప్రతినిధి (నినాదం):** సిద్దిపేట నియోజకవర్గం లో ఈ సారి యాసంగి కి తలెత్తిన సమస్యలు వచ్చే వానకాలం, యాసంగి పంటకు ఉండకుండా చూడాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. సిద్దిపేట క్యాంపు కార్యాలయం లో శనివారం ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు ఈ సారి యాసంగి పంటకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తాయని, అధికారుల సమన్వయం తో తాత్కాలిక కాలువ ఏర్పాటు కావడం వలన కొంత ఇబ్బందులు తొలిగాయని వచ్చే యాసంగి పంట వరకు శాశ్వతంగా కాలువ ఏర్పాటు కావాలని అందుకు ప్రణాళికలు చెపట్టాలన్నారు. ఈ సారి 50వెల ఎకరాలకు సాగు నీరు ఇచ్చామని పెరిగిన ఆయకట్ట దృష్ట్యా %=ఎ -7,=ఎ-8,=ఎ%- 9 కాలువలు త్వరితగతిన పూర్తి చేయాలని రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ అనుసంధానం చేయాలని కోరారు.. నియోజకవర్గం లోని పెండింగ్ పనులు, పెండింగ్ కాలువ లు వెంటనే పూర్తి చేయాలాన్నరు.. ఇర్కోడ్ లిఫ్ట్ పనులు వేగవంతం చేయాలని కోరారు, చందలా పూర్ లిఫ్ట్ పనులు వేంటనే ప్రారంభించాలని కోరారు, ఇర్కోడ్ లిఫ్ట్ పనులు వేగవంతం చేసి ప్రారంబానికి సిద్ధం చేయాలి.. నంగునూర్ మండలం లోని ఘన్ పూర్ గ్రామం వద్ద నిర్మించిన ఘన్ పూర్ పంప్ హౌస్ పనులు చివరి దశలో ఉన్నాయని త్వరితగతి పూర్తి చేసి పంప్ హౌస్ ని అందుబాటులో కి తేవాలని. ఈ పంప్ హౌస్ పూర్తి అవుతే వాగు అవుతలి గ్రామాలకు 3వేల ఎకరాలకు సాగు నిరందుతుందని చెప్పారు.. కస్తూరి పల్లి, గోపులా పూర్ చెక్ డ్యామ్ పనులు ప్రారంభం చేయాలని చెప్పారు, రైతులకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఈ సుధకిరణ్, డిఎస్ఈ నాగరాజు, ఈఈ (రంగనాయక సాగర్) గోపాల కృష్ణ, ఈఈ రమేష్ (అనంతగిరి రిజర్వాయర్), ఈఈ శంకర్ (మల్లన్న సాగర్ ), డిఈ చంద్రశేఖర్, ఏఈఈ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాల్లో దోమలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### మాణిక్యపూర్ లో వైద్య శిబిరం
### వైద్య అధికారి డాక్టర్ రుబీనా

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 13 (నినాదం) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోనీ మాణిక్యపూర్ గ్రామంలో శనివారం రోజు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. జ్వరాలతో బాధపడుతున్న వారికి మలేరియా, డెంగీ పరీక్షలు చేసి తగిన మందులు అందించారు. శిబిరంలో వైద్యులు ప్రజలకు పలు సూచనలు చేశారు. పరిసరాలను శు భ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలని, ఎల్లప్పుడూ శుభ్రమైన నీరు తాగాలని, ఇంట్లో వండిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. డెంగీ దోమ కాటుతో వచ్చే వ్యాధులు ప్రమాదకరమని, కాబట్టి దోమ కాటు లేకుండా జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యులు వివరించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ రహమాన్, డాక్టర్ రుబీనా, సూపర్వైజర్ మోహన్, ఏ ఎన్ ఎం రఫత్, ఆశా కార్మికులు లక్ష్మి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(ఇంతకుముందు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా పిలువబడేది)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, బ్రాంచ్ ఆఫీస్: ఇం.నెం. 2-8-233, అశోక లాడ్జ్ లోపల, ముకారంపుర, కరీంనగర్

**రూల్ 8(3) స్వాధీనతా ప్రకటన**

**గమనిక:** చెన్నైలోని NCLT యొక్క ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"తో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్చబడినది, ఇది 31.11.2022 నుండి అమలులోకి వచ్చింది, 31.11.2022 నాటి అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ప్రకారం మార్పు చేయబడినది. ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సదరు డిమాండ్ నోటీసులోని తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించమని దిగువ పట్టికలో తెలిపిన రుణగ్రహీతకు డిమాండ్ నోటీసులు జారీ చేసినారు.
కానీ సదరు రుణగ్రహీత రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, SFL యొక్క అధీకృత అధికారి దిగువ సంతకముదారుచే ఆమోదించబడిన ప్రకారం ఈ చట్టం మరియు నిబంధనలలోని సెక్షన్ 14 ప్రకారం గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి-కమ్-చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు, కరీంనగర్ వారి ఉత్తర్వుల ద్వారా దిగువ వివరించిన తనఖా పెట్టిన ఆస్తులను **12 సెప్టెంబర్, 2025న** భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) దుంపల శ్రీనివాస్ తండ్రి దుంపల ఎల్లయ్య,** వయస్సు: 51 సంవత్సరాలు, వృత్తి: ప్రొప్రైటర్ (మెస్సర్స్ మహాలక్ష్మి వాటర్ సర్వీసింగ్ సెంటర్ (కార్ వాష్)), ఇంటి నెం. 3-6-472, సుభాష్ నగర్, కరీంనగర్, సెల్: 7660830901, పిన్‌కోడ్: 505001 **మరియు ఇంకా ఇక్కడ కూడా దుంపల శ్రీనివాస్ తండ్రి దుంపల ఎల్లయ్య,** వయస్సు: 51 సంవత్సరాలు, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, కరీంనగర్ టౌన్ & జిల్లా, సుభాష్‌నగర్ లొకాలిటీ వద్ద సర్వే నెం. 1372 & 1373 లలో 891.86 చ॥గ॥లు లేదా 749.16 చ॥మీ॥ల విస్తీర్ణము మరియు ఖాళీ స్థలం. **2) దుంపల ప్రణయ్ కుమార్ తండ్రి దుంపల శ్రీనివాస్,** వయస్సు: 27 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (మెస్సర్స్ మహాలక్ష్మి కార్ వాష్ మరియు ముక్తీశ్వరి బిల్డింగ్ మెటీరియల్ సప్లయర్స్), ఇంటి నెం. 3-6-472, సుభాష్ నగర్, కరీంనగర్, సెల్: 7285900425, పిన్‌కోడ్: 503501. **3) జగన్నాథ నర్సయ్య తండ్రి జగన్నాథ పెద్ద పోచాలు,** వయస్సు: 47 సంవత్సరాలు, వృత్తి: అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల), ఇంటి నెం. 1-3-27, వాసవి నగర్, కరీంనగర్, పిన్ కోడ్: 505001. 2వ చిరునామా: ఇంటి నెం. 4-120, జూలపల్లి, ఎలిగైడ్, కరీంనగర్, సెల్: 9948760308, పిన్‌కోడ్: 505525. | **రూ. 22,81,112/-** (రూపాయలు ఇరవై రెండు లక్షల ఎనభై ఒక్క వేల నూట పన్నెండు మాత్రమే) |

**KMNGRTF2111300011 - స్థిరాస్తి యొక్క వివరణ: స్థిరాస్తి షెడ్యూల్:** సబ్ జిల్లా కరీంనగర్ & రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, కరీంనగర్ టౌన్ & జిల్లా, సుభాష్‌నగర్ లొకాలిటీ వద్ద సర్వే నెంలు. 1372 & 1373 లలో 891.86 చ॥గ॥లు లేదా 749.16 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఖాళీ స్థలం యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** గంట ప్రభాకర్ ఇంటి నెం. 3-6-479, **పడమర:** షెడ్యూల్ "బి" ఆస్తిని దుంపల రామస్వామికి కేటాయించిన ఇంటి నెం. 3-6-473, **ఉత్తరం:** దుంపల ఈశ్వర్ ఇల్లు మరియు షెడ్యూల్ "డి" ఆస్తిని దుంపల శ్రీధర్ బాబుకి కేటాయించబడినది, **దక్షిణం:** 20 అడుగుల వెడల్పు రోడ్డు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: కరీంనగర్
తేది: 12.09.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

Chola
Enter a better life
**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సి54 & సి55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, తమిళనాడు.
ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకము)

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన**
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా **కాలమ్-(ఎ)**లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన **కాలమ్-(సి)**లో వివరించిన స్థిరాస్తి(లు) సెక్యూర్డ్ క్రెడిటార్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** హౌసింగ్ యొక్క **అధీకృత అధికారిచే కాలమ్-(డి)** లో వివరించిన విధముగా నిర్మాణాత్మకముగా **స్వాధీనములోకి** తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నవో అవే"** ప్రాతిపదికపై విక్రయించబడతాయి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద **కాలమ్-(ఎ)లో** సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/తనఖాదారు(లు)/సంబంధిత రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) (మరణించినందున) వారి యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియనివారు),** ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైనీ(లు)కు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **https://www.cholamandalam.com & www.auctionfocus.in** లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| | [A] | [B] | [C] | [D] | [E & F] | [G] |
|---|---|---|---|---|---|---|
| క్ర. సం. | రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(ల) పేర్లు | రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | స్వాధీనతా రకము | రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ. లలో) | వేలం తేది & సమయం |
| 1. | రుణ ఖాతా నెం(లు): **HL21HBD000093754** 1. శ్రీ/శ్రీమతి బీసు శ్రీకాంత్ 2. శ్రీ/శ్రీమతి బీసు భావన చిరునామా: ఇంటి నెం. 2-6-88/6/1సి, రాంనగర్, భువనగిరి, నల్గొండ, బస్టాప్ దగ్గర, నల్గొండ, తెలంగాణ-508116 **ఇక్కడ కూడా:** ఫ్లాట్ నెం. 206, రెండవ అంతస్తు, భువనగిరి గ్రా॥, భువనగిరి మం॥, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508116. | **11.03.2025** నాటికి **రూ. 31,18,780/-** (రూపాయలు ముప్పై ఒక్క లక్ష పద్దెనిమిది వేల ఏడు వందల ఎనభై మాత్రమే) | తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి గ్రా॥ మరియు మం॥ వద్ద సర్వే నెం. 201/భాగములో ఎ. 0.31 గుంటలు, సర్వే నెం. 202/భాగము మరియు ఏరియా ఎ. 1.00 గుంటలు మరియు సర్వే నెం. 203/భాగము మరియు ఏరియా ఎ. 0.07 గుంటలు, మొత్తం భూమి విస్తీర్ణము ఎ. 1.38 గుంటలు గల భూమి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** సర్వే నెం. 201 & 202 లలోని భూమి, **ఉత్తరం:** సర్వే నెం. 201 లోని భూమి, **దక్షిణం:** సర్వే నెం. 202 & 203 లలోని భూమి. | [illegible] | **రూ. 36,00,000/-** (రూపాయలు ముప్పై ఆరు లక్షలు మాత్రమే) / **రూ. 3,60,000/-** (రూపాయలు మూడు లక్షల అరవై వేలు మాత్రమే) | **20.10.2025న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు** (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 2. | రుణ ఖాతా నెం(లు): **HL05KRM000000215** 1. శ్రీనివాస్ దుంపాల 2. ప్రణయ్‌కుమార్ దుంపాల 3. తిరుపతమ్మ దుంపాల **చిరునామా:** ఇంటి నెం. 3-6-472, సుభాష్ విగ్రహం దగ్గర, కరీంనగర్, తెలంగాణ-505001 **ఇక్కడ కూడా:** సర్వే నెం. 285, తీగలగుట్టపల్లి, కరీంనగర్ రూరల్, కరీంనగర్ జిల్లా (టి.ఎస్.), మాత మాణికేశ్వరి దేవాలయం రోడ్డు ఎదురుగా, కరీంనగర్-505001. | **30.09.2024** నాటికి **రూ. 29,50,027/-** (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల యాభై వేల ఇరవై ఏడు మాత్రమే) | కరీంనగర్ జిల్లా, కరీంనగర్ రూరల్ మం॥, ఆరేపల్లి రెవెన్యూ గ్రా॥, తీగలగుట్టపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 285లో మొత్తం ఏరియా 710 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ స్థలంతో కూడిన టిన్ షెడ్ (నంబరు ఇంకా కేటాయించ బడలేదు) యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 100 అడుగుల వెడల్పు రోడ్డు, శ్రీనివాస్ దుంపాల భూమి, **పడమర:** దుంపాల అంజయ్య భూమి, **ఉత్తరం:** 16 అడుగుల వెడల్పు సొంత రోడ్డు, **దక్షిణం:** పేరోజి శంకర్ మరియు దుంపాల అంజయ్య ల భూమి. | [illegible] | **రూ. 1,82,49,632/-** (రూపాయలు ఒక కోటి ఎనభై రెండు లక్షల నలభై తొమ్మిది వేల ఆరు వందల ముప్పై రెండు మాత్రమే) / **రూ. 18,24,963/-** (రూపాయలు పద్దెనిమిది లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల అరవై మూడు మాత్రమే) | **20.10.2025న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు** (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |

తనిఖీ తేది మరియు సమయం: 17.10.2025న ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల మధ్య | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-
బిడ్/ధరావత్తు/పాల్గొనుటకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 18.10.2025న సా. 05.00 గం॥ల వరకు

* చెల్లింపు తేది మరియు/లేదా రుణ బకాయి వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధికారులు క్ర.సం. 2 కొరకు శ్రీ మారం శ్రీనివాస్, సంప్రదించు నెం. 9618237560 మరియు ఇ-మెయిల్: maramsrinivas@chola.murugappa.com, క్ర.సం. 1 కొరకు శ్రీ అల్తాఫ్, సంప్రదించు నెం. 9966867687 మరియు ఇ-మెయిల్: maramsrinivas@chola.murugappa.com/శ్రీమతి కోమల్ శర్మ - 8870464652 వారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఎటువంటి ఆక్రమణలు లేవు.
తేది: 12.09.2025
ప్రదేశం: భువనగిరి/కరీంనగర్, తెలంగాణ
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

Chola
Enter a better life
**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సి54 & సి55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, తమిళనాడు.
ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకము)

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన**
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా **కాలమ్-(ఎ)**లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన **కాలమ్-(సి)**లో వివరించిన స్థిరాస్తి(లు) సెక్యూర్డ్ క్రెడిటార్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** హౌసింగ్ యొక్క **అధీకృత అధికారిచే కాలమ్-(డి)** లో వివరించిన విధముగా నిర్మాణాత్మకముగా **స్వాధీనములోకి** తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నవో అవే"** ప్రాతిపదికపై విక్రయించబడతాయి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద **కాలమ్-(ఎ)లో** సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/తనఖాదారు(లు)/సంబంధిత రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) (మరణించినందున) వారి యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియనివారు),** ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైనీ(లు)కు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **https://www.cholamandalam.com & www.auctionfocus.in** లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| | [A] | [B] | [C] | [D] | [E & F] | [G] |
|---|---|---|---|---|---|---|
| క్ర. సం. | రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(ల) పేర్లు | రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | స్వాధీనతా రకము | రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ. లలో) | వేలం తేది & సమయం |
| 1. | రుణ ఖాతా నెం(లు): **HL04EIL000025651** 1. శ్రీ/శ్రీమతి అమృతం నారిమల్ల 2. శ్రీ/శ్రీమతి యాదమ్మ నారిమల్ల చిరునామా: ఇంటి నెం. 1-73, కొండభీమనపల్లి, దేవరకొండ, నల్గొండ, చర్చి దగ్గర, దేవరకొండ, తెలంగాణ-508248. **ఇక్కడ కూడా:** ఇంటి నెం. 18-424, సర్వే నెం. 661, దేవరకొండ గ్రా॥ మరియు మం॥, నల్గొండ హెచ్ పి పెట్రోల్ పంప్, దేవరకొండ-508248. | **23.07.2025** నాటికి **రూ. 21,93,495/-** (రూపాయలు ఇరవై ఒక్క లక్ష తొంభై మూడు వేల నాలుగు వందల తొంభై ఐదు మాత్రమే) | జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ, సబ్ రిజిస్ట్రార్ దేవరకొండ అధికార పరిధిలో దేవరకొండ మున్సిపాలిటీ క్రింద, నల్గొండ జిల్లా, దేవరకొండ మం॥, దేవరకొండ గ్రా॥ వద్ద బ్లాక్ నెం. (18), సర్వే నెం. (661) భాగము గల నివాస జోన్ లోపల మొత్తం ఏరియా 168.66 చ॥గ॥లు = 141.0 చ॥మీ॥ల విస్తీర్ణములో 550.0 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా మరియు 360.0 చ॥అ॥ల రూఫ్ ఎ.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ గల (34) సంవత్సరాల వయస్సు గల భవనము ఇంటి నెం. (18-424) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఎన్. అమృతం కు చెందిన ఖాళీ ప్రదేశములోని ఇంటి నెం. (18-424) భాగము, **దక్షిణం:** చింతలపల్లి విజయమ్మ భర్త మురళీధర్ రావ్ కు చెంది ఇల్లు, **తూర్పు:** (18-0) అడుగుల వెడల్పు ఇంటర్నల్ రోడ్డు, **పడమర:** (18-0) అడుగుల వెడల్పు ఇంటర్నల్ రోడ్డు. | [illegible] | **రూ. 25,40,700/-** (రూపాయలు ఇరవై ఐదు లక్షల నలభై వేల ఏడు వందలు మాత్రమే) / **రూ. 2,54,070/-** (రూపాయలు రెండు లక్షల యాభై నాలుగు వేల డెబ్బై మాత్రమే) | **03.10.2025న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు** (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 2. | రుణ ఖాతా నెం(లు): **HL24SDD000080984** 1. శ్రీ/శ్రీమతి గుండుగారి శివకుమార్ 2. శ్రీ/శ్రీమతి గుండుగారి పావని చిరునామా: 3-39, బొమ్రాస్‌పేట్ మం॥, తుంకిమెట్ల, మహబూబ్‌నగర్, ఆంధ్రప్రదేశ్ -509338, వాటర్ ట్యాంక్ దగ్గర, మహబూబ్‌నగర్, తెలంగాణ-509338. **ఇక్కడ కూడా:** ఇంటి నెం. 44/ఎంఐజి-2 (పాతది), ఇంటి నెం. 2-285/13 (కొత్తది), ఏపి హౌసింగ్ బోర్డ్ కాలనీ, పర్గి పిహెచ్-4, పర్గి గ్రా॥, పర్గి మం॥, వికారాబాద్ జిల్లా, తెలంగాణ- 501501. | **10.06.2025** నాటికి **రూ. 40,45,387/-** (రూపాయలు నలభై లక్షల నలభై ఐదు వేల మూడు వందల ఎనభై ఏడు మాత్రమే) | తెలంగాణ, వికారాబాద్ జిల్లా, పర్గి మం॥, పర్గి గ్రా॥ మరియు మున్సిపాలిటీ, ఎ.పి. హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద సర్వే నెంలు. 19 & 20/1(పి) లలో ఆర్.సి.సి.తో కవరుచేయబడిన 133.33 చ॥గ॥లు లేదా 111.46 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా విస్తీర్ణము: 800 చ॥అ॥లు, మొదటి అంతస్తు ఫ్లింత్ ఏరియా విస్తీర్ణము: 800 చ॥అ॥లు, మొత్తం ఫ్లింత్ ఏరియా విస్తీర్ణము 1600 చ॥అ॥లు గల ఇంటి నెం. 44/ఎంఐజి-2, కొత్త ఇంటి నెం. 2-285/13 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఇంటి నెం. 43/ఎంఐజి-2, **దక్షిణం:** ఇంటి నెం. 45/ఎంఐజి-2, **తూర్పు:** రోడ్డు, **పడమర:** ఇంటి నెం. 35/ఎంఐజి-2. | [illegible] | **రూ. 54,04,320/-** (రూపాయలు యాభై నాలుగు లక్షల నాలుగు వేల మూడు వందల ఇరవై మాత్రమే) / **రూ. 5,40,432/-** (రూపాయలు ఐదు లక్షల నలభై వేల నాలుగు వందల ముప్పై రెండు మాత్రమే) | **03.10.2025న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు** (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |

తనిఖీ తేది మరియు సమయం: 29.09.2025న ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల మధ్య | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-
బిడ్/ధరావత్తు/పాల్గొనుటకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 30.09.2025న సా. 05.00 గం॥ల వరకు

* చెల్లింపు తేది మరియు/లేదా రుణ బకాయి వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధికారులు క్ర.సం. 1 కొరకు శ్రీ షేక్ అల్తాఫ్, సంప్రదించు నెం. 966867687, ఇ-మెయిల్: shaikau@chola.murugappa.com/అంబాల నరేష్, ఇ-మెయిల్: ambalanaresh@chola.murugappa.com, సంప్రదించు నెం. 9701034031, క్ర.సం. 2 కొరకు శ్రీ వడ్డే శ్రీనివాస్ రెడ్డి అతని మొబైల్ నెం. 9502143193, ఇ-మెయిల్: vaddesr@chola.murugappa.com/శ్రీమతి కోమల్ శర్మ - 8870464652 వారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఎటువంటి ఆక్రమణలు లేవు.
తేది: 12.09.2025
ప్రదేశం: నల్గొండ/వికారాబాద్, తెలంగాణ
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

# రాజీ మార్గమే రాజమార్గం

## రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్

**ఖమ్మం, సెప్టెంబర్13(నినాదం):** రాజీమార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీతో ఇరువర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు, సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో సమానమని అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్‌లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కుటుంబ వివాదాల కేసులలో ముఖ్యమైనవి భార్యాభర్తల కేసుల వివాదాలలో ఇద్దరు కలిసి ఉంటే, వారి సంతానంతో పాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు.

జిల్లాలో 4746 కేసులను గుర్తించి, ఇప్పటికే 502 కేసులు పరిష్కరించగా, గత లోక్ అదాలత్ లో 19849 కేసులను పరిష్కరించినట్లు ప్రధాన నాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో 597 కేసుల పరిష్కారం అవనున్నట్లు అన్నారు. భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.

లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, భవిష్యత్తులో న్యాయ సేవాధికార సంస్థ సేవలు జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో తీసుకెళ్లడానికి బార్ అసోసియేషన్ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మోటార్ వాహన కేసుకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ప్రమాద మరణానికి 19.50 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, పెద్దబోయిన మాధవి, పెద్దబోయిన లక్ష్మణ్ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి పరిష్కారం చేసి, అవార్డు తోపాటు పూల మొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుకరించారు. కోర్టుకు హాజరైన కక్షిదారుల సౌకర్యార్థం భోజన, మంచినీటి సౌకర్యాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో దేవినేని రాంప్రసాదరావు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, ఎం. కల్పన, టి. మురళీమోహన్, కాసరగడ్డ దీప, బెక్కం రజని, ఏపూరి బిందు ప్రియ, వినుకొండ మాధవి, బి. నాగలక్ష్మి, అఖిల, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, మీడియేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలు బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలి

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్

**వికారాబాద్, సెప్టెంబర్ 13(నినాదం):** మైనారిటీలు బిఆర్ఎస్‌కు అండగా ఉండాలని పార్టీ వారికి అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వికారాబాద్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.డి గాయాజ్ ఆధ్వర్యంలో మండల మైనార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెతుకు ఆనంద్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి మైనార్టీల సత్తా చాటాలని పిలుపునిచ్చారు. బి ఆర్ఎస్ పార్టీ మైనార్టీలకు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని అన్నారు. పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.డి గాయాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చకుండా పబ్బం గడుపుతోందని అన్నారు. మైనార్టీలు ఐక్యంగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికలో పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయిందని అన్నారు. కాంగ్రెస్ చేసిన హామీలు ప్రజలకు వివరించి ప్రజలను చైతన్య వంతులను చేయాలని కాంగ్రెస్ నాయకులను ప్రజలే ప్రశ్నిస్తారని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అశోక్ ,అనిల్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన కార్పొరేటర్ ప్రభుదాస్

**నాచారం, సెప్టెంబర్ 13 (నినాదం) :** వాసవి క్లబ్స్ కాప్రా సర్కిల్ వారు చేపట్టిన 100రోజుల్లో 100 మొక్కలు వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోనీ హెచ్ బీ కాలనీ ఫేజ్-1 గ్రౌండ్లో వాసవి క్లబ్స్ ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటిన కార్పొరేటర్ ప్రభుదాస్. అనంతరం వాసవి క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ కాపుల సర్కిల్ అంతర్జాతీయ అధ్యక్షులు వివిన్ డైమండ్ కేజీ సిఎఫ్ ఎరుకుల్లా రామకృష్ణ అప్పగించిన పుణ్యకార్యం ఈ యొక్క 100 రోజుల్లో 100 మొక్కలు వృక్షార్చన కార్యక్రమం అని, ఈ సందర్భంగా 100వ మొక్క నాటి ఉమా శ్రీనివాస్ హరిత యాత్రకు సార్ధకత చేకూర్చాలని అన్నారు. ఈ సందర్భంగా 100 మొక్కలను పాఠశాల విద్యార్థులకు ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్ మరియు డిస్టిక్ గవర్నర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. చిన్నారులకు పర్యావరణ పరిరక్షణ పట్ల చైతన్యం పెంపొందించడమే దీని లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ఎగ్జిక్యూటివ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ వి ఎన్ గోల్డెన్ కేజీసిఎఫ్ మశెట్టి ఉపేందర్, డిస్టిక్ గవర్నర్ వివిన్ ఎరుకుల్ల ప్రదీప్ కుమార్, దిష్టికి ఇంచార్జు ఖడ్గం వెంకటేష్, చమర్తి శ్రీనివాస్, రీజన్ చైర్పర్సన్ వివిన్ కేజిసిఎఫ్ గాదె రాజేష్, జోన్ చైర్పర్సన్ గౌరిశెట్టి రామచంద్రం, క్లబ్ కార్యదర్శులు, ఖజాంచీలు, పూర్వాధ్యక్షులు, ఈసీ సభ్యులు మరియు సెయింట్ పాల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యకు కేంద్రంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

### విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ వెంకటేశ్వర్లు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 12 ( నినాదం) :** ఉన్నత విద్యకు కేరాఫ్ అడ్రస్ గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కేంద్రంగా మారిందని విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ డా. వై. వెంకటేశ్వర్లు అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2025-26 విద్యాసంవత్సరానికి బీఏ, బీకాం, బీఎస్సీ, అలాగే ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ మరియు డిప్లొమా కోర్సులలో ప్రవేశాల గడువును ఈ నెల 26 వరకు పొడిగించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు www.braouonline.in లేదా www. braou.ac.inలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, ప్రింట్ కాపీతో పాటు అవసరమైన సర్టిఫికెట్లను జతచేసి సమీపంలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. అదేవిధంగా, ఎంబీఏ (జనరల్) కోర్సులో ప్రవేశానికి టీఎస్ ఐసెట్ లేదా BRAOU, MBA CETలో ఉత్తీర్ణతతో పాటు డిగ్రీలో కనీసం 50% మార్కులు తప్పనిసరి అని స్పష్టం చేశారు. డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ కోసం ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్ లేదా రెండు సంవత్సరాల ఐటీఐ కోర్సు ఉత్తీర్ణత కలిగిన విద్యార్థులు అర్హులని తెలిపారు. వివరాలకు www.braou.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని, లేదా 040-23680333 / 555 నంబర్లకు సంప్రదించాలని BRAOU అధికారులు సూచించారు.

## మీడియాపై దాడులను నిరసిస్తూ ర్యాలీ

**మణుగూరు సెప్టెంబర్ 13 (నినాదం):** ఇటీవల మీడియా ప్రతినిధులపై దాడులు పెరిగిపోవటం నిరసిస్తూ, మణుగూరు పట్టణంలో జర్నలిస్టులు శనివారం భారీ ర్యాలీ నిర్వహిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా వైరా మండలంలో ఓ జర్నలిస్టులపై దాడులు చేయటం వారి పైనే కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పిలుపునివ్వడంతో మణుగూరులో కూడా జర్నలిస్టులు పెద్ద ఎత్తులో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీ సందర్భంగా మణుగూరులో సురక్ష బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి దాడులను ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మణుగూరు జర్నలిస్టు సంఘం నేతలు పూజారి చందు, వెంకట్ మాట్లాడుతూ...... ఇటీవల దేశంలో రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు పెరిగిపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు. సమాజంలో ఫోర్త్ పిల్లర్‌గా కొనసాగుతున్న మీడియాన్‌పై దాడులు చేయటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు స్పష్టం చేశారు. సమాజంలో దేశంలో జరుగుతున్న అవినీతిని బహిర్గతం చేసే మీడియా మిత్రులు పాత్రికేయులుపై దాడులు చేయడం రాజ్యాంగ విరుద్ధమని వాళ్ళు స్పష్టం చేశారు. రాష్ట్రంలో, సమాజంలో గాని దేశంలో గానీ సమర్ధ వంతమైన పాలన కొనసాగాలి అంటే మీడియా పోషించే పాత్ర కీలకమైందని వారు స్పష్టం చేశారు. ప్రాణాలు తెగించి అవినీతిని బయటకు తీసుకొచ్చి అక్రమార్కులకు చుక్కలు చూపించే మీడియా పై దాడి చేసే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహించే జర్నలిస్టులపై విచక్షణా రహితంగా దాడులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని వారు స్పష్టం చేశారు. సమాజంలో జరుగుతున్న అవినీతిపై అక్రమాలపై పత్రికల్లో ప్రచురించే జర్నలిస్టులను రాజకీయ నాయకులు అక్రమ దారులు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులు జర్నలిస్టులను టార్గెట్గా చేస్తూ దాడులు దిగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికలో ప్రచురించే జర్నలిస్టులపై పోలీస్ స్టేషన్లో కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేయడం రాజ్యాంగ విరుద్ధమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జర్నలిస్టులపై కేసులు ఎత్తివేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ రంజిత్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనుల పెండింగ్‌పై కార్పొరేటర్ సమీక్ష

**నాచారం, సెప్టెంబర్ 13 (నినాదం) :** ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మీర్పెట్ - హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోనీ పలు కాలనీలకు సంబంధించిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరాకు సంబందించి పెండింగ్ పనులకు ప్రపోజల్స్ తయారు చేయాలని కోరుతూ, మంచినీటి సరఫరాకు సంబంధించిన పలు అంశాలు జలమండలి మేనేజర్ వేణుగోపాల్ తో సమావేశమైన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ కార్యక్రమంలో కాలనీల పెద్దలు దేవీరాజ్, చారి, బాలయ్య గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## టీబీ ముక్త్‌భారత్ అభియాన్

**పాలేరు.సెప్టెంబర్.13.(నినాదం):** నాచేపల్లి గ్రామ పంచాయతి నందు టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వ హించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డా.సన మాట్లాడుతూ టిబి వ్యాధి లక్షణాల గురించి విమరించడం,జరిగింది. వల్నరబుల్ పాపులేషన్ 60,సం11లు పైబడిన వారు షుగరు వ్యాధిగ్రస్తులు. బిపి మందులు వాడేవారు. సంఎల తరబడి మందులు వాడినవారు.3 సం:తరబడి మందులు వాడిన కుటుంబ సభ్యులు.పోగా త్రాగేవారు. ఆల్కహాల్ అలవాటు ఉన్నావారు.ఆయాసం నీరసం,అలసట ఉన్న వారు క్రమం తప్పకుండ ప్రతి 3 నెలలకు ఒక్క సారి కళ్ళ (తెమడ పరీక్ష చెయించు కోవాలి.వీరేకాకుండా టిబి వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు ఉచినవారు,జ్వరం, వచ్చినవారు.ఆకలి సరిగా,లేనివారు, బరువు,తక్కువగా, ఉన్నవారు.కళ్ళె నమూన పరీక్ష చేయించుకోవాలి ఆమె సూచించారు.ఈ సమావేశం లో,52.మందికి,కళ్ళెనమూన శాంపిల్స్ సేకరించారు.గ్రామస్తులకు కళ్ళేనమున పరీక్షలు ఉచితం మరియు వ్యాధి నిర్ధార జరిగినవారు 6 నెలకు మందులు ఉచితం, వాడుతున్నారు.ఆర్థిక పోషకాహార భత్యం క్రింద నెలకు 1000/- 16030 కాలాలో జను చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిబి.నోడల్ అధికారి.బి విరగ్నేగాలు.టిబి.చికిత్స సూపర్ వైజిన.దేవర్యా, టిచి,తాబ్ సూపర్ వైజర్. జి.వంహేష్,కార్యకర్తలు పాల్గోన్నారు.

## మణుగూరులో కుండపోత వర్షం

### ప్రధాన రహదారులు ఆర్టీసీ బస్టాండ్ జలమయం

**మణుగూరు సెప్టెంబర్ 13 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో శనివారం మధ్యాహ్నం కురిసిన కుండ పోత వర్షానికి నికి మణుగూరు పట్టణంమొత్తంజలదిగ్బంధంలో మునిగిపోయింది. ఉదయం నుంచి ఒక మోస్తరుగా కురుస్తున్న భారీ వర్షం మధ్యాహ్నం కల్లా కుండపోత వర్షం పడటంతో అన్ని ప్రధాన రహదారులు లింక్ రోడ్లు వర్షం నీటిలో మునిగిపోయాయి.మణుగూరు పట్టణాన్ని అనుసంధానం చేస్తూ ప్రవహించే కట్టువాగు మట్టి వాగుకోడిపుంజులు వాగు పొంగిపొర్లుతుంది. దీంతో మణుగూరు పట్టణం మొత్తం జలదిగ్బంధంలో చిక్కుకొని ఉండటం ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మణుగూరు నుంచి భద్రాద్రి పవర్ ప్లాంట్ కు బొగ్గు సరఫరా చేసే రైల్వే బ్రిడ్జి కింద ఐదు అడుగుల నీళ్లు పొంగిపొర్లుతుంది. సురక్ష బస్టాండ్ సుందరయ్య నాయుడు శ్రీ శ్రీనగర్లో వరద నీళ్లు ప్రవహిస్తుంది. దీనికి తోడు సింగరేణి ఉపరితల గనుల మట్టి గుట్ట నుంచి భారీగా వరద నీరు మట్టువాగు కట్టువాగు కోడిపుంజులు వాగుకు భారీగా వరద నీరు చేరడంతో గొర్రెలు వాగులు పొంగిపొర్లుతున్నాయి. మణుగూరు నుంచి ఎదుల బయ్యారం వెళ్లే ప్రధాన రహదారిపై వరదనీరు భారీగా వచ్చి చేరింది. దీంతో పాదుచారులకు ద్విచక్ర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## మణుగూరు కోర్టులో జాతీయ లోక్ అదాలత్

**మణుగూరు సెప్టెంబర్ 13 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేక రకాల కేసులు విషయాల్లో రాజీ ఫార్ములా పెద్ద ఎత్తులో రాజీవ్ జరిగింది.ఈ సందర్భంగా జడ్జి కంభం సూరి రెడ్డి మాట్లాడుతూ రాజీమార్గం రాజమార్గంగా చేసుకోవాలని ప్రతి ఒక్కక్షదారుడు తెలుసుకోవాల్సిన విషయము ఉందని ఆయన అన్నారు. రాజీ పడవలసిన కేసుల్లోనే రాజీచేసుకుని వారి యొక్క కుటుంబ సమయాన్ని వారి అభివృద్ధి కోసం సద్వినియోగం చేసుకోవాలని జడ్జి సూచించారు. అలాగే చెక్ బోన్ కేసులో కూడా ప్రతివాదులు ఇరువురు కలిసి రాజీ చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. చిన్న చిన్న కేసులు కొట్లాట కేసులు బ్యాంకు లావాదేవీలు కేసులు భూ సమస్యల కేసులు భార్య భర్తల కేసులు లాంటివి రాజీవ్ చేసుకొని వారి విలువైన సమయాన్ని కుటుంబం కోసం కేటాయించాలని ఆయన సూచించారు. అనంతరం స్థానిక డిఎస్పి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ కోర్టు కేసు ల విషయంలో కక్షిదారులు న్యాయపరంగా లీగల్ గా రాజీ పడాలని ఆయన స్పష్టం చేశారు. తెలిసో తెలియకో క్షణికావేశంలో చేసిన చిన్న చిన్న తప్పులు కూడా కోర్టు చుట్టు తిరగకుండా ఇరువర్గాల వారు రాజీపడటం రాజమార్గమే అవుతుందని ఆయన అన్నారు. రాజీ ఫార్మల్ విషయంలో ఇరువర్గాలు పంతాలు పట్టింపులకు వెళ్ళకుండా కోర్టులో రాజీవ్ పడితే వారికి అనేక రకాల ఉపయోగాలు ఉంటాయని అని అన్నారు. పంతాలు పట్టింపులు వల్ల చిన్న చిన్న కేసుల్లో ఉన్నవాళ్లు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. రాజీ పడే కేసులలో ఇరువు వర్గాల వారికి న్యాయవాదులు కోర్టు సిబ్బంది అన్ని రకాలుగా సహకరిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం శ్రీనివాస్ రెడ్డి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లావణ్య లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు లోక్ అదాలత్ మెంబర్ కె వీర మధుసూదన రావు లీగల్ ఎయిడ్స్ మెంబర్ పోచం భాస్కరరావు మరియు న్యాయవాదులు మణుగూరు సిఐ నాగబాబు ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు బ్యాంకర్లు పోలీస్ సిబ్బంది కక్షిదారులు పాల్గొన్నారు.

## దివ్యాంగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా కందనూలు నిరంజన్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 13 (నినాదం):** ప్రభుత్వ దివ్యాంగ ఉద్యోగుల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వ్యాంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ దివ్యాంగ ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షుడు కందనూలు నిరంజన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆవరణలో దివ్యాంగ ఉద్యోగుల కార్యవర్గ సమావేశం నిర్వహించి జిల్లా కొత్త కమిటీ ఎన్నుకున్నారు జిల్లా నూతన అధ్యక్షుడిగా కందనూలు నిరంజన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగ ఉద్యోగులు అనేక సంవత్సరాలకొద్ది సమస్యలు పెండింగ్ ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారుమీకు ఎలాంటి సమస్య వచ్చిన నాకు తెలియజేస్తే దాన్ని పరిష్కరించే దిశగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని చెప్పారు మన సంఘాన్ని జిల్లా స్థాయి నుండి మండల సాయి వరకు విస్తరించేందుకు మీ అందరి సహాయ సహకారాలు అందించాలని అన్నారు త్వరలోనే జిల్లావ్యాప్తంగా పర్యటించి సభ్యత్వం తీసుకొని వారికి సభ్యత్వం చేయించాలని కోరారు జిల్లా అధ్యక్షుడు కందనూలు నిరంజన్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ గోపాల్ కోశాధికారిగా టి హరి ప్రసాద్, ఉపాధ్యక్షుడు కే పర్వతాలు, సంయుక్త కార్యదర్శిగా ఏ మురళి కృష్ణ , మహిళా అధ్యక్షురాలు వి. నిర్మల ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్

### ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### 110 మంది జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 13 (నినాదం) :** కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని ఆమనగల్, తలకొండపల్లి, మాడ్గుల్, కడ్తాల్ మండలాల జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆమనగల్ పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ విజయవంతమైంది. ఈ క్యాంప్ లో నాలుగు మండలాలకు చెందిన 110 మంది మీడియా మిత్రులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపరీక్ష, క్రియాటినిన్, బిలిరుబిన్, కొలెస్ట్రాల్, కాల్షియం, %ఎపొా1ఎ% వంటి డయాగ్నొస్టిక్ టెస్టులు ఉచితంగా చేశారు. అలాగే ఆరోగ్య సమస్యలపై నిపుణుల సలహాలు, సూచనలు, ఆర్గానిక్ హెల్త్ కిట్స్ జర్నలిస్టులకు అందచేశారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొల్పడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ, ప్రభుత్వ విధానాలను ప్రజలకు తెలియజేయడం పై ఉన్న శ్రద్ధ జర్నలిస్టులకు వారి ఆరోగ్యంపై లేదన్నారు. సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు ప్రతినిత్యం పనిచేస్తూ మానసిక ఒత్తిడికి గురవుతున్న జర్నలిస్టుల ఆరోగ్యం వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ క్యాంప్ ఏర్పాటు చేశాం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవ కార్యక్రమాలు కొనసాగిస్తామని సూచించారు. అలాగే ఈ నెల 14వ తేదిన కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండలాల మీడియా మిత్రుల కోసం కల్వకుర్తి ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఉచిత హెల్త్ క్యాంప్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సదావకాశాన్ని జర్నలిస్టులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా జర్నలిస్టులు మాట్లాడుతూ మా వృత్తి కారణంగా మేము తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోలేము. మా కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం ఉండదన్నారు. కానీ జర్నలిస్టులు వారి కుటుంబాల ఆరోగ్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఐక్యత పౌండేషన్ ఈ అవకాశం కల్పించాడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్యాంప్‌లో వివిధ మండలాల జర్నలిస్టులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, రచ్చ శ్రీరాములు, నరేంద్ర గౌడ్, మల్లేష్ నాయక్, గణేష్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, యాదయ్య, శ్రీపతి, శేఖర్, శ్రీను, మహేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన వేళ వైషమ్యాల కుట్రలు

## జనసైనికులు అప్రమత్తంగా ఉండాలి

## డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ పిలుపు

**అమరావతి, సెప్టెంబరు13 (నినాదం):** రాష్ట్రం అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్నామని అలాంటి వేళ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. వారు చేసే దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్య యుతంగా, చట్ట ప్రకారం తిప్పికొడదామని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు. శనివారం అమరావతిలోని పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని ఆయన వివరించారు. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోన్కై, ఘర్షణ వాతావరణానికి తావీయ వద్దంటూ పార్టీ శ్రేణులకు ఆయన హితవు పలికారు. అలాంటి ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన

ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ఆ క్రమంలో ఇటీ-వల మచిలీపట్నంలో చోటు- చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా వివరించారు. ఒక యూట్యూబ్ ఛానెల్‌లో వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడారని చెప్పారు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి.. ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను మనం పసిగట్టాల్సి ఉందని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ అంశంపై చట్ట ప్రకారం కేసులు పెట్టి ముందుకు వెళ్లాల్సి ఉందని సూచించారు. అంతేకానీ.. తొందరపడి మరో మార్గంలో వెళ్ళి ఘర్షణ పడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని అభిప్రాయ పడ్డారు. కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకు వచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాల్సి ఉందంటూ పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ముందుకు వెళ్ళాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు- కూమిటీ-లోని నేతలను సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. సోషల్ విరీడియా, యూట్యూబ్ చానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసుగులోనో రెచ్చగొట్టే వారినీ, అభ్యంతరకర రీతిలో మాట్లాడే వారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలని పేర్కొన్నారు. వీరి వెనక ఉండి.. వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. అయితే మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలంటూ ఇప్పటికే పార్టీలోని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని వెల్లడిరచారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న వారికి నోటీ-సులు ఇచ్చి వివరణ తీసుకోవాలని కూడా ఇచ్చానని వివరించారు. కుట్రలు చేసే వారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ రాజకీయ పార్టీలు సోషల్ విరీడియా ముసుగులో అనుసరిస్తున్న వైఖరిపై జనసేన పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అప్రమత్తం చేశారు.

# బి ఫార్మసి విద్యార్థి మైథిలిప్రియ దారుణ హత్య

## రూమ్‌కు పిలిచి కత్తితో పొడిచిన స్నేహితుడు నిఖిల్

**నెల్లూరు, సెప్టెంబరు13 (నినాదం):** నెల్లూరులో అమానుష ఘటన చోటుచేసుకుంది. కరెంట్ ఆఫీసు సెంటర్ వద్ద బీఫార్మసీ విద్యార్థిని మైధిలి ప్రియ దారుణ హత్యకు గురైంది. ఇటీవల బీఫార్మసీ ఫైనల్ ఇయర్ పూర్తిచేసింది మైధిలిప్రియ. ఆమెతో మాట్లాడాలని స్నేహితుడు నిఖిల్ రూమ్‌కి పిలిచి, కత్తితో

పొడిచి చంపేశాడు. అయితే, మైధిలిప్రియ ప్రేమకు నిరాకరించినందుకే నిందితుడు హతమార్చి ఉంటాడని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేశారు. యువతిని హత్యచేసిన అనంతరం పోలీసు స్టేషన్‌లో నిందితుడు నిఖిల్ లొంగిపోయాడు. మైధిలిప్రియ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు జీజీహెచ్‌కి తరలించారు. మైధిలిప్రియ మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నిందితుడు నిఖిల్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, మృతురాలి కుటుంబసభ్యులు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎపిలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

## పలు జిల్లాల ఎస్పీల బదిలీలు..నియామకాలు

## తిరుపతి ఎస్పీగా తిరిగి సుబ్బారాయుడు నియామకం

**అమరావతి, సెప్టెంబరు13 (నినాదం):** మొన్న ఐఎఎస్‌లను బదిలీచేసిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. కాగా, వీటిలో ఏడు జిల్లాలకు

ఎస్పీలుగా కొత్త అధికారులను నియమించారు. అలాగే మరో ఏడు జిల్లాలకు ఇతర జిల్లాల ఎస్పీలను బదిలీ చేశారు. అదే విధంగా 12 జిల్లాల్లో ఉన్న వారినే ఎస్పీలుగా కొనసాగిస్తున్నట్లు- జారీ చేసిన ఉత్తర్వుల్లో సీఎస్ స్పష్టం చేశారు. తిరుపతి ఎస్పీగా గతంలో తొలగించిన సుబ్బారయుడుని తిరిగి నియమించారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ: రాహుల్ విరీనా, బాపట్ల జిల్లా ఎస్పీ: ఉమామహేశ్వర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ: అజితా వేజెండ్ల,తిరుపతి జిల్లా ఎస్పీ: సుబ్బారాయుడు, అన్నమయ్య జిల్లా ఎస్పీ: ధీరజ్ కునుగిలి,వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ: నచికేత్, నంద్యాల జిల్లా ఎస్పీ: సునీల్ షెరాన్ కొత్త ఎస్పీలుగా నియమితులయ్యారు. విజయనగరం జిల్లా ఎస్పీ: ఎ.ఆర్.దామోదర్, కృష్ణా జిల్లా ఎస్పీ: విద్యాసాగర్ నాయుడు, గుంటూరు జిల్లా ఎస్పీ: వకుల్ జిందాల్, పల్నాడు జిల్లా ఎస్పీ: డి.కృష్ణారావు, ప్రకాశం జిల్లా ఎస్పీ: హర్షవర్ధన్ రాజు,చిత్తూరు జిల్లా ఎస్పీ: తుషార్ డూడి,శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ: సతీష్ కుమార్ వీరంతా ఈ జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ చేయబడ్డారు. మరోవైపు శ్రీకాకుళం, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, అనంతపురం, కర్నూలు జిల్లాల ఎస్పీలు యథాతథంగా కొనసాగుతారని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో ఉంది. ఇక, ఈ వారంలో రోజుల వ్యవధిలోనే రెండు దశల్లో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆ వెంటనే ఐపీఎస్ అధికారులను కూటమి ప్రభుత్వం బదిలీ చేసింది.

# వైసిపి సీనియర్ నేత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి హఠాన్మరణం

**అనంతపురం, సెప్టెంబరు13 (నినాదం):** వైసీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి(70) మృతి చెందారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తిలోని పొలంలో పనులు చేయిస్తుండగా ఈ సంఘటన చోటు- చేసుకుంది. ఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో కింద పడిపోయారు. వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి సీపీఆర్ చేసినా ఫలితం లేకపోయింది. భాస్కర్‌రెడ్డి సుదీర్ఘ కాలం కాంగ్రెస్ ఆత్మకూరు మండల ఎంపీపీగా పనిచేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి సతీమణి తోపుదుర్తి కవిత జడ్పీ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. వైపీసీ ఆవిర్భావం తర్వాత తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి దంపతులు ఆ పార్టీలో చేరారు. భాస్కర్‌రెడ్డి మృతదేహాన్ని నగరంలోని రామచంద్రనగర్‌లోని ఆయన స్వగృహానికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నివాళి అర్పించారు. భాస్కర్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎంపీ రంగయ్య, గంగుల భానుమతి, మధుసూదన్‌రెడ్డి తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. భాస్కర్‌రెడ్డికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# ప్రజలను ఎల్లకాలం మోసం చేయలేం

## జగన్‌కు దమ్ముంటే మెడికల్ టెండర్లలో పాల్గొనాలి

## కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సవాల్

**గుంటూరు, సెప్టెంబరు 13 (నినాదం):** ప్రజలను జగన్ ఎప్పుడో ఒకసారి మోసం చేయొచ్చు.. కానీ ప్రతిసారి మోసం చేయలేరని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. గుంటూరు, రాజధాని ప్రజలు బాగా తెలివిగల వారని పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశంసించారు. ఐదేళ్ల పాలనో ప్రజలనో మభ్య పెట్టారని, రాష్ట్రాన్ని దోచుకున్నారని అన్నారు.

ఇంవతకన్నా దారుణం ఉంటుందా అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సవాల్ విసిరారు. జగన్‌కు చేతనైతే మెడికల్ కళాశాలల్లో టెండర్లు పాడుకొని.. అభివృద్ధి చేయాలని ఛాలెంజ్ విసిరారు. శనివారం గుంటూరులోని ప్రభుత్వ మహిళా కళాశాలను పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే నజీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడారు. ఎవరికీ అధికారం ఇవ్వాలో ప్రజలకు బాగా తెలుసునని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో ఎయిమ్స్‌కు నీళ్లు, రోడ్లు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ మహిళా కళాశాలను కూడా కాపాడలేని అసమర్థత జగన్ ప్రభుత్వానిదని విమర్శించారు. జగన్ ఇష్టానుసారంగా మాట్లాడటం చూస్తే నవ్వు వస్తోందని ఎద్దేవా చేశారు. టీ-డీపీ హయాంలోనే మెడికల్ కళాశాలకు అనుమతి తీసుకున్నామని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు జగన్ ఏదో తానే కష్టపడి తెచ్చినట్లు- మాట్లాడటం చూస్తుంటే విడ్డూరంగా ఉందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సె-టైర్లు గుప్పించారు.

# విశాఖ స్టీల్‌పై లెఫ్ట్ పార్టీల దుష్ప్రచారం

## మూడు రాజధానుల పేరుతో జగన్ నాటకాలు

## కూటమి ద్వారా ఎపిలో అభివృద్ధి పరుగులు

## నేడు విశాకలో సారథ్య సమావేశానికి నడ్డా రాక

## బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ వెల్లడి

**విశాఖపట్నం, సెప్టెంబరు13 (నినాదం):** గత జగన్ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడిందని,దీనిని ప్రజలు అప్పుడే ఎలా మరచిపోతారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి వ్యవహారించారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీల నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. శనివారం విశాఖపట్నంలో పీవీఎన్ మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాధవ్ మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంతో పురోభివృద్ధి చెందుతోందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వామపక్ష పార్టీల దుష్ప్రచారాన్ని నమ్మొద్దని అన్నారు. విశ్వాఖ ప్లాంట్‌కు ఎలాంటి ధోకా లేదన్నారు. అమ్మడం అన్న పరిస్థితి లేకుండా ఆర్థిక సాయంతో కేంద్రం ఆదుకుందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ సారథ్యంలో పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది. అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ప్రైవేటీకరణను ఒక భూతంలా చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రైవేటీకరణ అనేది అన్ని దేశాల్లోనూ జరుగుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని మొదట కోరింది బీజేపీనే. విశాఖ ఉక్కు పరిశ్రమలో ఏదో జరిగిపోతోందని కొంతమంది అపోహలు సృష్టిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ విషయంలో జరుగుతున్న మంచిని ఎందుకు బయటకు చెప్పడం లేదని పీవీఎన్ మాధవ్ ప్రశ్నల వర్షం కురిపించారు. విశాఖలో సారథ్యం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని... ఈ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. విశాఖలోని రైల్వే మైదాన వేదికలో ఈ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. సారథ్యం యాత్ర బహిరంగ సభలో బీజేపీలోని ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం

చేస్తున్నామని వివరించారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించామని గుర్తుచేశారు. సారథ్యం యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చిందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని స్ఫూర్తిగా తీసుకుని బీజేపీలోని ప్రతి కార్యకర్త పని చేయాలనే విధంగా సారథ్యం యాత్ర చేపట్టామని వెల్లడించారు. సారథ్యం యాత్రలో వైతాలికులను గుర్తించి వారిని స్మరించుకున్నామని తెలిపారు. సారథ్యం యాత్రలో చాయ్ పై చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. కేంద్ర ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుతున్నాయి. అక్టోబర్ 2తేదీన ఏపీవ్యాప్తంగా ఖాదీ సంతలను నిర్వహిస్తాం. నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ సాహసోపేతమైన నిర్ణయం. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అనేక రకాల వస్తువుల ధరలు తగ్గనున్నాయి. సెప్టెంబర్ 17వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విశాఖపట్నంలో పర్యటిస్తారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ విజయవంతమైంది. విశాఖలో 'సారథ్యం' బహిరంగ సభను ఆదివారం నిర్వహించనున్నట్లు మాధవ్ తెలిపారు. ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో పాటు-.. రాష్ట్ర నేతలు హాజరవుతున్నారు. విశాఖలోని రైల్వే మైదానం వేదిక ఈ సభ జరగనుంది. 'సారథ్యం' బహిరంగ సభలో విశాఖలోని పార్టీ ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నట్లు- మాధవ్ తెలిపారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించాం. రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చింది. ఈ యాత్రలో చాయ్‌పే చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని మాధవ్ పేర్కొన్నారు.

# అమరావతిపై నాలుక మడత మాటలు

## ఆనాడు మూడుముక్కలాట ఆడింది వారే

## ఇప్పుడు మాట మార్చి మాట్లాడిందీ వారే

## వైకాపా తీరు మారకుంటే 11 సీట్లు కూడా రావు

## డయేరియా మరణాల వార్తలు అబద్ధం

## మీడియా సమావేశంలో మంత్రి నారాయణ

**విజయవాడ, సెప్టెంబరు13 (నినాదం):** వైకాపా అధ్యక్షుడు జగన్‌కు రాజధానిపై స్పష్టత లేదని మంత్రి నారాయణ విమర్శించారు. గతంలో మూడురాజధానులని ప్రార్రం చేసిన విషయం మరచిపోయి మాట్లాడుతున్నారని అన్నారు. ఆనాడు వైకాపా బాధ్యతతాయుతంగా పనిచేసివుంటే ఇవాళ రాజధాని పూర్తి అయివుండేదన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజధానిపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. రాజధానికి 30వేల ఎకరాలు

కావాలని అసెంబ్లీలో జగనే చెప్పారు. ఆ తర్వాత పొలిటికల్ గేమ్‌తో మూడు ముక్కలాట ఆడారు. ఏ పార్టీ అయినా.. ప్రజల అభిప్రాయం ప్రకారం రాజకీయం చేయాలి. అనంతపురం, శ్రీకాకుళానికి అమరావతి సెంటర్ పాయింట్‌లో ఉంది. అమరావతికి రైల్వే కనెక్టివిటీ-, పోర్టు, ఎయిర్ పోర్టు దగ్గరలోనే ఉన్నాయి. రాజధానిగా అమరావతిని అంగీకరించి అసెంబ్లీలో జగన్ కూడా చేతులెత్తారు. మళ్లీ ప్రభుత్వం రాగానే మాట మార్చారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అని.. మళ్లీ అధికారం కోసం అమరావతి అని మాట మార్చడం కరెక్ట్ కాదన్నారు. రాజధానిని అభాసుపాలు చేసిన ఘనత జగన్‌దని అన్నారు. ఇలా చేస్తే భవిష్యత్‌లో ప్రజలు ఆ 11 సీట్లు- కూడా ఇవ్వరు. గదిలో కూర్చొని నలుగురైదుగురు ఇచ్చే సలహాలు పాటించకూడదు. సజ్జల ఆ పార్టీలో సీనియర్‌నేత.. ఆయన చెబితే వైకాపా చెప్పినట్టే కదా. వారి పార్టీ అభిప్రాయమే ఆయన చెప్పారు. నేను మంత్రిగా మాట్లాడితే సీఎం చంద్రబాబు చెప్పినట్టే కదా. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అమరావతి, విజయవాడ, మంగళగిరి, తెనాలి, గుంటూరు కలిపి భవిష్యత్తులో మహా నగరంగా చేయాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని మంత్రి నారాయణ వివరించారు. విజయవాడలోని న్యూరాజరాజేశ్వరిపేటలో డయేరియా మూలాలు ఎక్కడున్నాయో కనుక్కొనేందుకు దృష్టి పెట్టామని మంత్రి నారాయణ తెలిపారు. ఆర్ఆర్ పేటలో శనివారం ఆయన పర్యటించారు. స్థానిక పాఠశాలలో ఏర్పాటు- చేసిన డయేరియా మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు. నూతన ప్రభుత్వాసుపత్రిలో బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఈ సాయంత్రం లేదా రేపు ఉదయానికి నీటి పరీక్షల నివేదికలు వస్తాయన్నారు. రిపోర్టులు వచ్చాక అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. డయేరియాకు కారణం తాగునీరా లేదా ఫుడ్ పాయిజన్ అన్నది స్పష్టత రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే 15 వేల వాటర్ క్యాన్ల ద్వారా తాగు నీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 150 మంది చికిత్స తీసుకుని ఇంటికెళ్లారని వివరించారు. డయేరియా వల్ల ఎలాంటి మరణాలు సంభవించలేదని పేర్కొన్నారు. ప్రజలెవరూ వదంతులు నమ్మవద్దని సూచించారు.

# పీపీపీ అంటే పే ఫర్ ప్రాజెక్టుగా అర్థం మార్చేశారు: సీదిరి

**తాడేపల్లి, సెప్టెంబరు 13 (నినాదం):** ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ఆరోగ్యశ్రీ సేవలు ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తుందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. పండగ సందర్భంగా మెగా సెల్ పెట్టినట్లు ఫ్రీ గా మంత్రులు ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌కి కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. "పీపీపీ మంచిదని మంత్రులు మాట్లాడుతున్నారు. ప్రైవేట్‌కి మెడికల్ కాలేజీలు ఇవ్వడం ట్రయిల్ రన్‌గా మొదలు పెట్టారా? అంటూ అప్పలరాజు ప్రశ్నించారు. "భవిష్యత్‌లో ఎన్ని చూడాలో.. టూరిజం కూడా ప్రైవేట్‌కి ఇచ్చేశారు.. అన్ని టూరిజం కార్యాలయాలను అమ్మకాలకు పెట్టారు. మంత్రులకు సిగ్గు ఉందా?. మంత్రులు రాజీనామా చేసి వల్ల పదవులు కన్సల్టెన్సీకి ఇవ్వండి.. వాళ్లు ప్రభుత్వం నడుపుతారు. మంత్రి పదవులు కాపాడుకోవడానికి పీపీపీని సమర్థిస్తారా?. పీపీపీ బాగుంటే, బ్రహ్మాండంగా ఉంటే ఎయిమ్స్‌ని కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదు?" అంటూ అప్పల రాజు నిలదీశారు. టెక్నాలజీ మెరుగుపరచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. హోంమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఫెయిల్యూర్ మంత్రులు. ఏది అడిగిన డబ్బులు లేవని అంటున్నారు.. మరి రెండు లక్షల కోట్లు అప్పు ఎక్కడ?. నచ్చిన పని చేయడానికి లక్షల కోట్లు అప్పులు చేస్తారు. పేద ప్రజలకు సీట్లు ఇవ్వడానికి ఇష్టం ఉండదు.

ఆరోగ్యశ్రీ ఇప్పుడు ఉన్నట్లు నడిపితే 2500 కోట్లు మిగులుతుంది. 11 వేల కోట్లు లాస్ట్ 5 ఏళ్లలో ఖర్చు చేశాం. కోటి 43లక్షల కుటుంబాలకు 3575 కోట్లు ఖర్చు అవుతుంది. ..2500 రూపాయల చొప్పున 4075 కోట్లు ప్రీమియం ఇస్తున్నారు.. ఏడాదికి 5 కాలేజీలు ప్రారంభించండి. 8400 కోట్లు 17 మెడికల్ కాలేజీలకు బడ్జెట్ అనుకున్నాం. ప్రతి సంవత్సరం ఏ విధంగా మెడికల్ కాలేజీలు నిర్మించాలో గత ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. సోషల్ మీడియాలో అసత్యాలు మాట్లాడే వాళ్లపై కేసులు పెట్టాలి అంటే అనిత మీద పెట్టాలి. 24-25 సంవత్సరంలో క్లాసులు తరగతులు నిర్వహించడానికి అవసరం అయినా పనులు పూర్తయినట్లు ఈనాడులో రాసారు. మెడికల్ కాలేజీలు తానే తీసుకొని వచ్చానని చంద్రబాబు అబద్ధాలు చెపుతున్నాడు.

..గతంలో ఎప్పుడో వచ్చిన మెడికల్ కాలేజీలు చంద్రబాబు తన అకౌంట్‌లో వేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాడు. నెల్లూరు, తిరుపతిలో మెడికల్ కాలేజీలు 2014 జూన్‌లో ప్రారంభం అయితే అదే నెలలో ప్రమాణ స్వీకారం చేసిన వ్యక్తి ఎలా పర్మిషన్ తీసుకొని వస్తారు. 10 మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌కి అమ్మడం అంటే అంత కంటే దౌర్భాగ్యం ఉండదు. 2015 లో వేసిన సీఆర్‌డీఏకి వేసిన పునాది ఫొటోస్ నేడు గూగుల్‌లో చూపిస్తుంది. మార్కాపురం, మదనపల్లి, బాపట్ల బిల్డింగ్స్ గూగుల్‌లో కనిపిస్తాయి. పేదల కోసం నిర్మించిన ప్రభుత్వ కాలేజీల గురించి మంత్రి అనిత తగ్గించి మాట్లాడతారా? ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టడంలో చంద్రబాబు సిద్ధహస్తుడు. ప్రైవేటైజేషన్ సక్సెస్ స్టోరీ అని చంద్రబాబు ఒక పుస్తకం రాశాడు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ కి అమ్మేయడాన్ని పొగుడుకొంటూ ఆయనకు ఆయన రాసుకున్నారు. పీపీపీ అంటే పే ఫర్ ప్రాజెక్టుగా అర్థం మార్చేశారు. టూరిజం డిపార్ట్‌మెంట్‌లు, హాస్పిటల్, ఆరోగ్యశ్రీ అన్ని ఇచ్చేసారు.. రాష్ట్రాన్ని పూర్తిగా అమ్మకానికి పెట్టేసారు. లులూ మాల్‌కి ప్రైమ్ లొకేషన్‌లో ఫ్రీగా స్థలం ఇచ్చేశారు. పీపీపీకి ప్రైవేట్ కాలేజీలు ఇవ్వడాన్ని వెనక్కి తీసుకోవాలి.. లేదంటే పోరాటం చేస్తాం" అని అప్పలరాజు హెచ్చరించారు.

# డయేరియా బాధితులకు.. సరైన వైద్య చికిత్స అందించడం లేదు

**విజయవాడ, సెప్టెంబరు13 (నినాదం):** విజయవాడ నగరంలోని న్యూ రాజరాజేశ్వరి పేటలో 300 మందికి పైగా డయేరియా బారిన పడ్డా ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేదని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేత మల్లాది విష్ణు విమర్శించారు. ఈరోజు(శనివారం, సెప్టెంబర్ 13వ తేదీ) న్యూ రాజరాజేశ్వరి పేటలో డయేరియా బాధితుల వైద్య శిబిరాన్ని మల్లాది విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి, కార్పోరేటర్ దేవిలు పరామర్శించారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ.. 'న్యూ రాజరాజేశ్వరి పేటలో 300 మందికి పైగా డయేరియా బారిన పడ్డారు. ఇంకా వందమందికి పైగా జీజీహెచ్ లో చికిత్స తీసుకుంటున్నారు. డయేరియా ప్రబలి నాలుగు రోజులు అయినా ప్రభుత్వంలో సరైన స్పందన లేదు. అధికార యంత్రాంగం తూతు మంత్రంగా వ్యవహరిస్తోంది. డయేరియా బాధితులకు సరైన వైద్య చికిత్స కూడా అందించడం లేదు. మంత్రులు మొక్కుబడిగా డయేరియా బాధితులను చూసేందుకు వస్తున్నారు. ఆరోగ్య శాఖ మంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి డయేరియా విషయంలో మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదం. డయేరియాతో కళ్ళు ఎదుటే ఒక వ్యక్తి చనిపోతే అది డయేరియా మృతి కాదని కప్పిపుచ్చే చర్యలను ప్రభుత్వం, అధికార యంత్రాంగం చేస్తోంది. డయేరియా కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి. డయేరియా పరబలి నాలుగు రోజులైనా నేటికీ రిపోర్టు ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. మంచినీటి కాలుష్యం కారణంగానే డయేరియా ప్రబలిందని ప్రజలంతా చెపుతుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరు విత్తనట్టు వ్యవహరిస్తున్నారు. ఇంటింటికి మంచి నీటిని ప్రభుత్వం సరఫరా చేయాలి. ట్యాపుల ద్వారా రక్షిత మంచినీరు శుభ్రంగా ఉందా లేదా పరిశీలన చేసిన తర్వాతే వదలాలి. జరిగిన ఘటనపై

క్షేత్రస్థాయి విచారణ చేసేందుకు వైఎస్ఆర్సిపి వైద్యుల బృందం ఆదివారం ఉదయం న్యూ రాజరాజేశ్వరి పేటలో పర్యటించనుంది. డయేరియాతో వ్యక్తి చనిపోతే ఆ కుటుంబాన్ని మునిసిపల్ మంత్రి కనీసం పరామర్శించకపోవడం, ఆ కుటుంబానికి భరోసా ఇవ్వకపోవడం దారుణం' అని ధ్వజమెత్తారు. మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. ' డయేరియా ఘటన జరిగి నాలుగు రోజులు అయినా దేని కారణంగా డయేరియా వచ్చిందో ప్రభుత్వం తేల్చలేక పోతోంది. లేదంటే రిపోర్టులు వచ్చినా ప్రభుత్వం కావాలనే దాచి పెడుతుందా? అర్థం కావడం లేదు. డయేరియా వ్యాప్తిని అరికట్టడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది' అని మండిపడ్డారు.

# కులాల మధ్య చిచ్చు పెడుతున్న కూటమి సర్కార్

## వైఎస్సార్‌సీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

**తూర్పుగోదావరి, సెప్టెంబరు 13 (నినాదం):** కూటమి ప్రభుత్వం కులాల మధ్య అంతరాలను సృష్టించి లబ్ధి పొందాలని కుటిల యత్నం చేస్తోందని వైఎస్సార్‌సీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న ఈ కుటిల యత్నాన్ని ప్రజలు, కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం కులధృవీకరణ పత్రాల జారీలో తూర్పుగోదావరి జిల్లాలో శెట్టిబలిజ సామాజిక వర్గం ఆందోళన చెందే విధంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టారు. శెట్టిబలిజ సామాజిక వర్గానికి కుల ధృవీకరణ పత్రం మంజారు చేసే సమయంలో ముందుగా గౌడ అని చూపించి ఆ తర్వాత బ్రాకెట్‌లో శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత, సిగిడి అని నమోదు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసారు. పైగా ఈ నిర్ణయం వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో తీసుకున్నదేనన్న మంత్రి వ్యాఖ్యలను తప్పుపట్టారు. గతంలో మెమో జారీ చేసిన

తర్వాత అభ్యంతరాలు వ్యక్తం అయితే దాన్ని రద్దు చేస్తూ జీవో నెంబరు 25 విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మెమోకు జీవోకు తేడా తెలియకుండా మంత్రి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**జీవో జారీ చేసిందే చంద్రబాబు ప్రభుత్వం**

ప్రభుత్వం శెట్టిబలిజ సామాజిక వర్గానికి కుల ధృవీకరణ పత్రం మంజారు చేసే సమయంలో ముందుగా గౌడ అని చూపించి ఆతర్వాత బ్రాకెట్ లో శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత, సిగిడి అని నమోదు చేస్తుంది. దీనిపై శెట్టిబలిజ సామాజికవర్గంలో ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. దీనిపై కొందరు మంత్రులు మాట్లాడుతూ... ఇది సాంకేతికపరమైన ఇబ్బంది, త్వరలోనే దీన్ని పరిష్కరిస్తామన్నారు. కొద్ది రోజుల తర్వాత సాంఘిక సంక్షేమశాఖ మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు కొత్తగా.. వైఎస్ జగన్ ఆధ్వర్యంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దీనికి సంబంధించిన జీవో జారీ చేసింది, దాన్ని ఆధారంగా చేసుకుని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ విధంగా కులధృవీకరణ పత్రాలు జారీ చేసిందని చెబుతున్నారు. ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయం. తమకు నష్టం జరుగుతుందని, తమ ఆత్మ గౌరవానికి ఇబ్బంది కలుగుతుందని ఆందోళన చెందుతున్న వారందరికీ... నేను చాలా స్పష్టంగా ఒక విషయం చెప్పదల్చుకున్నాను. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా 19-06-1997లో జీవో నెంబరు 16 విడుదల అయింది. వాస్తవానికి 15-05-1995లో సామాజిక స్పృహ కలిగిన నాయకుడు, అందరూ సర్దార్ అని పిలిచే గౌతు లచ్చన్న గారు ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదన ప్రకారం కల్లుగీత వృత్తి మీద ఆధారపడి ఉన్నకులాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని ఆలోచన చేసి ఈ జీవో నెంబరు 16ను ప్రతిపాదించారు. ఆ సమయంలో తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న ప్రభాకర్ రావు వంటి పెద్దలు కూడా సమ్మతి తెలిపారు. అనంతరం విడుదలైన జీవో ప్రకారం అంతా గౌడగా ఉండాలన్న ప్రతిపాదన చేశారు. దీనిపై కొంతమంది శెట్టిబలిజలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. ఇది తమ అస్తిత్వానికి భంగం కలిగించేదిగా ఉందని.. ఎప్పటిలానే శెట్టిబలిజలుగానే తమ నామకరణం ఉండాలని ప్రతిపాదించారు. ఇదే విషయంపై కోర్టులకు కూడా వెళ్లారు. దీంతో కులాల ఆత్మాభిమానానికి సంబంధించిన విషయం కాబట్టి.. ప్రభుత్వాలు దీనిపై పునరాలోచన చేశాయి. ఈ జీవోను జారీ చేసింది చంద్రబాబే.

# విమోచన అంటే ఉలికిపాటు ఎందుకో?

సంపాదకీయం

తెలంగాణ విమోచన అనగానే పాలకులు ఉలిక్కిపడుతున్నారు. ఏదో పేరు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా జరుపుకోవడానికి జడుస్తున్న నేతలు ఉన్నందుకు మనం సిగ్గుపడాలి. బాజాప్తా ఎందుకు విమోచన జరపలేక పోయారో తగ పాలకులు, నేటి పాలకులు సమాధానం ఇచ్చుకోవాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్యాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడిరచారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే.

ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశత్వం మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడిరచుకుని తింటున్న పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాం ను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరపున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచకాలకు అడ్డూ అదుపులేకుండ అపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మ లను ఆడిరచారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్ధం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది.

నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యా నికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలసి కదిలారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేం కాదు. 1948 సెప్టెంబర్ 13-17 మధ్య జరిగింది భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడం తో పాటు, ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడంతో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లి విరిసింది. బానిస సంకెళ్లు తెగినందుకు ఆనందించారు. కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ వేదికగా దీనిని ఆనాడు ప్రస్తావించిన విషయాన్ని మరచిపోయారు.

# జీఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

**క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట**
**కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు**
**22 తరవాత సిమెంట్,నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల**
**భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధిరిచిందన్న ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,సెప్టెంబరు13 (నినాదం):**

తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. 2014కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంద న్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిరదన్నారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపుర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బైరాబి-సైరాంగ్ రైల్వేలైన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మిజోరం నుంచి చురాచంద్‌పుర్ చేరుకుంటారు.

## దేశానికి మణిహారం మణిపూర్

మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపుర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్ లో మోడీ పర్యటించారు. మణిపుర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపుర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడిరచారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు.

'మణిపుర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపుర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.
మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపుర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పుర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపుర్‌లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.
జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపుర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది.

## దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకమని ప్రధాని మోడీ తెలిపారు. కొండమార్గంలో రైలు మార్గం కష్టతరంలో కూడుకున్నదని, సవాల్‌తో కూడిన నిర్మాణాలు అద్భుతమని కొనియాడారు. మిజోరంలో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. వర్చువల్‌గా అభివృద్ధి పనులను పిఎం మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ రైల్వే లైన్లు భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానమవుతాయని, పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఏ రాష్ట్రాభివృద్ధికైనా రోడ్డు, రైల్వే, పోరు కనెక్టివిటీ- ముఖ్యమని స్పష్టం చేశారు. మిజోరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేగవంతమైన దేశాభివృద్ధిలో మిజోరం యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మిజోరంలో రవాణా సౌకర్యాలు పెంచామని, నూతన రైళ్ల ప్రారంభోత్సవంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడుతాయని మోడీ వివరించారు. కష్టతరమైన కొండ ప్రాంతాల్లో రైల్వే సౌకర్యం సంతోషకరమైన విషయమన్నారు. ఇంజినీర్ల నైపుణ్యం, కార్మికుల స్ఫూర్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని ప్రశంసించారు. కఠినమైన భూభాగంతో అనేక సవాళ్లను అధిగమించి నిర్మాణం పూర్తి చేశారని మోడీ కొనియాడారు.

# యూరియా కొరత – రైతు చెమటను రాజకీయాలు కబళిస్తున్నాయా?

**తెలంగాణలో ఈ ఖరీఫ్ సీజన్ మరోసారి రైతులకు తలనొప్పిగా మారింది. పంటల పెరుగుదలకు అత్యవసరమైన యూరియా ఎరువు కొరత రైతులను గజగజ వణికిస్తోంది. కేంద్రం ఈ సీజన్‌లో రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు అందినది 5.32 లక్షల టన్నుల వరకే పరిమితమైంది. మిగిలిన మూడు లక్షల టన్నుల లోటు నేరుగా రైతు పొలంలో ప్రతికూల ప్రభావం చూపుతోంది.**

డిపోల వద్ద బారులు తీరుతూ, ఒక్క సంచీ యూరియా కోసం రోజంతా వేచి చూసే రైతుల పరిస్థితి విచారకరం. వానలు రాగానే భూమిని దున్ని విత్తనాలు వేసిన రైతులకు ఇప్పుడు యూరియా లేక పంటలు పసుపు రంగులోకి మారుతున్నాయి. ఒకవైపు విత్తనాలు, కూలీల ఖర్చులు భరించలేని స్థితి, మరోవైపు ఎరువు దొరకక పంటలు ఎండిపోతాయేమోనన్న ఆందోళన.

ఈ పరిస్థితికి కారణం ఎవరు అన్న ప్రశ్న ఇక్కడ ప్రధానంగా మారుతోంది. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది స్పష్టంగా ఉంది——కేంద్రం సరఫరా ఆలస్యం చేస్తోందని, కేటాయించిన మోతాదు సమయానికి అందించకపోవడమే సమస్య అని. రాష్ట్రం తరచూ కేంద్రానికి లేఖలు రాసినా, విజ్ఞప్తులు చేసినా పెద్దగా ఫలితం కనిపించలేదని ఆరోపిస్తోంది. ఇక కేంద్రానికి మద్దతుగా ఉన్న నేతలు మాత్రం దీనిని పూర్తిగా రాష్ట్ర వైఫల్యంగా మలుస్తున్నారు. "కేటాయింపులు జరిగితే సరిపోతుందా? డిపోల వద్ద పర్యవేక్షణ లేకపోవడం, డీలర్లపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే కొరత ఎక్కువైంది" అని వారు వాదిస్తున్నారు.

సత్యం ఏ వైపు ఉందనేది రాజకీయ వాదనల్లో మునిగిపోయింది. కానీ వాస్తవం మాత్రం ఒక్కటే——రైతు పొలంలో నష్టమే మిగిలింది. పంటకు అవసరమైన సమయంలో యూరియా అందకపోతే దాని దుష్పరిణామాలు సీజన్ అంతా భరించాల్సిందే. దిగుబడులు తగ్గిపోతే రైతు అప్పుల బారిన పడతాడు. అప్పులవల్ల కౌలు రైతులు, చిన్న రైతుల జీవితమే సవాల్ అవుతుంది.

ఈ సమస్యను రాజకీయ పంతాలకే పరిమితం చేస్తే రైతు భవిష్యత్తు మరింత దెబ్బతింటుంది. ఒకవైపు కేంద్రం బాధ్యత వదులుకుంటే, మరోవైపు రాష్ట్రం తన వైఫల్యాలను దాచిపెట్టుకోవడానికి ఆరోపణలే ఆయుధంగా ఉపయోగిస్తే అసలు సమస్య పరిష్కారానికి దూరమవుతుంది. వ్యవసాయం ఈ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని చెప్పుకునే రాజకీయ నాయకులే, యూరియా వంటి ప్రాథమిక అవసరాన్ని కూడా నిర్లక్ష్యం చేస్తే రైతు శ్రమను ఎవరు కాపాడతారు?

మంచి జరిగితే "మేమే చేశాం" అని చెప్పుకునే రాజకీయాలు, చెడు జరిగితే ఒకరిపై మరొకరు నెట్టేసే పద్ధతి ఎప్పటి వరకు కొనసాగాలి? రైతు సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే, యూరియా సరఫరా ఒక "ఎన్నికల అజెండా"గా కాకుండా "జాతీయ బాధ్యత"గా చూడాలి. ఎరువులు పంపిణీ కావడం కేవలం ప్రభుత్వాల మధ్య లేఖల మార్పిడి కాదు——అది నేరుగా రైతు పొలంలో పంట ప్రాణాధారాన్ని కాపాడే చర్య.

కేంద్రం—రాష్ట్రం అనే తేడా లేకుండా, రైతు కష్టం అందరి బాధ్యత. ఈ సమస్యను వెంటనే సీరియస్‌గా పరిగణించి, అవసరమైన యూరియా సరఫరా చేస్తేనే రైతు నమ్మకం నిలుస్తుంది. లేదంటే ప్రతి సీజన్‌లో ఇదే సమస్య తిరిగి వస్తూనే ఉంటుంది. చివరికి రైతు చెమట వృథా కాకుండా చూడటం, అతని పంట రక్షణ కావటం——అదే నిజమైన పాలన. రాజకీయ లబ్ధి కోసం రైతు బలయ్యే కాలం ముగియాలి.

**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

## సదువుల పాలైనోళ్ళం

బస్సుల కిటికీ పక్కన కూసోని
పట్నం నుంచి పల్లెకు పోతుంటే
సంచిలున్న డిగ్రీ కాగితాలన్నీ
కుదబెట్టిన మా పొలం కాగితాలై కనబడుతున్నాయి.
టికెట్ టికెట్ అనే మాటలు కూడా
ఇంగ కిస్తీ కట్టవ అన్నట్టే ఇనిపిస్తున్నాయి.
ఎందుకంటే మేము అప్పు తెచ్చుకొని
సదువుల పాలైనోళ్ళం కదా!

ఈ కిటికీ సందుల్లోని చల్లగాలి
రెక్కలు తెగిన తూనీగలా వాలిపోయి
ఇంటి చూరులా కారే కంటి ధారను
అవ్వ కొంగులా మారి చెంప తుడుస్తుంది.
అవలింతలు తెచ్చి నిద్ర పుచ్చుతుంది.
రెండేండ్ల కాలమంతా
రెండు గంటల తోవకే కరిగిపోతుందో లేదో
కలల జోరు తగ్గి ఊరు ముఖం కనబడుతుంది.

నేను సంచులన్నీ సిలువభారంలా మోసుకొని
ఆలోచనల ముళ్ళ కిరీటాన్ని పెట్టుకొని
మా వీధుల్లో వెళుతూ
అమ్మా! నేనేమి చేసానో అది తెలియక చేసాను.
నన్ను క్షమించకండని బాధ యేసులా చెప్పుకుంటాను.

అలా రాత్రవుతుందో లేదో
బువ్వ కుండలను చేతిలో పట్టుకొని
అందరికీ చేపలు రొట్టెలను పంచుతుంది మా అమ్మ.
ఆనందంతో నా ఆశల చెట్టుకి నీళ్ళు ఊరుతాయో లేదో
అలా అప్పుల వేర్లు తగులుతాయి.

కాసేపటికి, అంతా అలా నిద్రిస్తున్నప్పుడు
నాయిన వీపు మీద గాయాలన్నీ
నాకు నేల మీద ఇప్పపూలలై కనిపించాయి.
ఏమైందని అడగడమే ఆలస్యం
కళ్ళు రెండు టెంకాయల్లా పగలకొట్టుకొని
ఎన్ని కన్నీళ్ళొలికించుకున్నాడో నాయిన
అలానే ఆ తడి కన్నులపై అరి సేతులేసుకొని
కొడుకా...
నల్లి రక్తం జుర్రినట్టు
దొర నా సెమట జుర్రుతున్నడని గవా ఇస్తుంటే
నా కళ్ళు కావడి కుండలై
ఆ రాత్రి అలా గడిచిపోయింది
నా ఊపిరి అలాగే నిలిచిపోయింది.

**సందీప్ వొటారికారి**
**పరిశోధక విద్యార్థి,**
**హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం**
**#9390280093**

(ఆధ్యాత్మిక చింతన)

# పితృపక్షాల్లో తర్పణాలు వదలాలి

పితృ దోషం ఉంటే ఏ పని చేసినా కలసి రాదు.. ఆరోగ్య సమస్యలు.. ఆర్థిక సమస్యలు.. అన్ని రకాలుగా ఇబ్బందులు వేధిస్తూ ఉంటాయి. పితృదోషం నివారణకు మహాలయ పక్షాల్లోకొన్ని పద్ధతులను పాటించాలని పండితులు చెబుతున్నారు. తించిన మనపూర్వీకులకు ఏటా తర్పణాలు వదలాల్సి ఉంటుంది. వారుచనిపోయినతిథి ఆధారంగా ఏటా తద్దినం లాంటిది పెట్టాలి. అలా చేయనిపక్షంలో పితృపక్షాల్లో అయినా తర్పణాలు వదలాలి. ప్రస్తుతం పితృ పక్షం.. మహాలయ పక్షాలు కొనసాగుతున్నాయి. పితృ దేవతలను అర్చించేందుకు.. వారి ఆశీస్సులు లను పొందేందుకు .. పితృ దేవతలు ఈ నెల 21 వ తేది వరకు అంటే బాధ్రపద మాసం అమావాస్య వరకు భూమిపై సంచరిస్తారని ఓ నమ్మిక. బాధ్రపదమాసం చివరి 15 రోజులు అంటే కృష్ణ పక్షంలో పితృదేవతలను సంతృప్తి పరచాలని పండితులు చెబుతున్నారు. పూర్వీకులు అసంతృప్తితో ఉంటే వారి వారసులు అనేక ఇబ్బందులు పడతారని, ఆర్థిక సంక్షోభం.. ఆరోగ్య సమస్యలు కలుగుతాయని చెబుతున్నారు పండితులు. పూర్వీకులను సంతృప్తి చెందితే.. ఈతి భాధలు.. ఆర్థిక బాధల నుంచి.. ఆర్థిక బాధల నుంచి విముక్తి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఒక్కోసారి .. పూర్వీకులకు ఆబ్దికాలు నిర్వహించడం సాధ్యపడకపోవచ్చు. అలాంటి సమయంలో వారి ఆకలి తీరక వారసులకు శాపం పెడతారు. అలాంటి వారు పితృ పక్షాల్లో అంటే బాధ్రపద మాసం కృష్ణ పక్షంలో పూర్వీకులకు శ్రాద్ధం.. పిండ ప్రదానం.. తర్పణాలు వదలాలని పండితులు చెబుతున్నారు. అలాకాని పక్షంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటారు. ఎంత సంపాదించినా చేతిలో చిల్లిగవ్వ ఉండదు. ఎప్పుడూ ఏదో అనవసరమైన తప్పని ఖర్చులు వెంటాడుతుంటాయి. అప్పులు పెరగుతాయి. అంతే కాదు వివాహం విషయంలో చాలా సమస్యలు వెంటాడుతాయి. సంబంధాలు నిశ్చయమైనట్లే అయి ఆగిపోతాయి. ప్రతి విషయంలో ఉద్రిక్త పరిస్థితులు ఉంటాయి. కొంతమంది ఎప్పుడూ అనారోగ్యానికి గురవుతుంటారు. దీర్ఘకాలిక రోగాలు వేధిస్తుంటాయి. ఏ విషయంపై శ్రద్ధ పెట్టలేకపోతారు. ప్రతి పని విషయంలో కూడా ఆటంకాలు ఏర్పడుతాయి. ఇలాంటి సంకేతాలు జీవితంలో తరచూ సంభవిస్తుంటే.. అలాంటి వారికి పూర్వీకుల శాపం ఉందని పండితులు చెబుతున్నారు.
పూర్వీకులు మరణించిన తిథి రోజు కచ్చితంగా శ్రాద్ధ కర్మలు నిర్వహించాలి. పితృపక్షాలసమయంలో పెద్దలకు..ఆహారం.. నీరు..నువ్వులతో .. తర్పణాలు వదలాలి. పూర్వీకులను అర్చించాలి. బ్రాహ్మణులకు స్వయం పాకం .. దక్షిణ.. వస్త్రదానం చేయాలి. పేదలకు, పేదలకు ఆహారం, బట్టలు, ధాన్యాలు, డబ్బు.. దానం చేయాలి. ఇలా చేయడం వలన పూర్వీకుల ఆత్మ శాంతించి సౌఖ్యం లభిస్తుందని పురాణోక్తి.

# సరైన నిద్రలేకుంటే ఏమౌతుంది!

## లండన్ పరిశోధనలో షాకింగ్ నిజాలు

**ఈ రోజుల్లో చాలా మందిలో నిద్ర కరువైపోయింది. రకరకాల సమస్యల కారణంగా నిద్రలేమి సమస్యతో కొట్టుమిట్టాడుతున్నారు. శరవేగంగా దూసుకెళుతున్న నేటి తరంలో నిద్రపై శ్రద్ధ తగ్గుతోంది.రాత్రిపూట తక్కువ నిద్ర పోవడంతో దాని ప్రభావం ఉద్యోగంపై, చదువులపై తీవ్రంగా ఉంటోంది. జీవగడియారం సరిగా నడవడానికి నిద్ర ఎంత ముఖ్యమో తెలుసా? శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ఆరోగ్యాన్ని కాపాడటంలో నిద్ర ముఖ్య పాత్ర పోషిస్తుంది.**

**8 ఎనిమిది గంటల నిద్ర**

ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే కనీసం 8 గంటలు నిద్ర అవసరమని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచస్థాయి ఆరోగ్య సంస్థలు కూడా 8 గంటలు నిద్రపోవాలని సూచిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అన్ని వయస్సుల వారికి వివిధ రకాల వ్యాధులు ఎలా వస్తాయో చూస్తే.. ఎక్కువ నిద్ర, తక్కువ నిద్ర రెండూ ఆరోగ్యానికి మంచివి కావని పలు అధ్యయనాల్లో తేలింది.

**ఎక్కువ నిద్ర, తక్కువ నిద్ర అంటే ఏమిటి ?**

6 గంటల కంటే తక్కువగా నిద్రపోవడాన్ని తక్కువ నిద్ర అంటారు. పది గంటల కన్నా ఎక్కువ నిద్రపోవడాన్ని ఎక్కువ నిద్ర అంటారు. ఈ రెండూ ఆరోగ్యానికి మంచివి కావని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అప్పుడే పుట్టిన పిల్లలు 18 గంటలు నిద్ర పోవాలని, చిన్న పిల్లలు 11 గంటలు నిద్రపోవాలని, టీనేజిలో ఉండే వారు 10 గంటలు నిద్రపోవాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్రలేమికి కారణం అనారోగ్యమని చెప్పడం కష్టమని, కానీ నిద్రలేమి, అనారోగ్యం ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయని లండన్‌లో ట్రినిటీ కాలేజ్ ప్రొఫెసర్ షేన్ ఓమారా తెలిపారు. లండన్‌లో నిర్వహించిన పరిశోధనలలో పలు షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి.

**నిద్రలేమి శరీరంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది?**

నిద్రలేమి సమస్య శరీరంపై అనేక రకాలుగా ప్రభావం చూపుతుంది. నిద్రలేమిపై అనేక పరిశోధనలు చేశారు పరిశోధకులు. ఇటీవల నిద్రలేమికి సంబంధించి ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన 153 అధ్యయనాల్లో 50 లక్షల మందికి పైగా పాల్గొన్నారు. ఇందులో చాలా మంది నిద్రలేమితో మధుమేహం, రక్తపోటు, గుండెజబ్బు, గుండె సంబంధిత వ్యాధులు, ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చాయని గుర్తించారు పరిశోధకులు. యుక్తవయసులో వరుసగా కొన్ని రాత్రులు నిద్రలేకుండా ఉంటే కూడా అది మధుమేహానికి దారి తీస్తుందని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. నిద్రలేమితో రక్తంలో గ్లూకోస్ స్థాయిని నియంత్రించే సామర్థ్యం కూడా దెబ్బతింటుందని, నిద్రలేమి రోగనిరోధక వ్యవస్థను దెబ్బతీస్తుందని, అంతేకాకుండా తొందరగా ఇన్ఫెక్షన్లు సోకే అవకాశముటుందని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ఏడు గంటల కన్నా ఎక్కువ నిద్ర పోయేవారికన్నా, తక్కువ నిద్రపోయేవారికి జలుబు త్వరగా వస్తుందని ఓ అధ్యయనంలో తేలింది.నిద్రలేమి ప్రభావం మెదడు పనితీరుపై కూడా ఉంటుందని పరిశోధకులంటున్నారు. ప్రతిరోజూ మెదడులో కొన్ని వ్యర్ధ కణాలు పెరుగుతాయని, నిద్రపోయినప్పుడు అవి తొలగిపోతాయని ప్రొఫెసర్ షేన్ ఓమారా పేర్కొన్నారు. అందుకే సరిపడ నిద్రలేకపోతే ఆ వ్యర్ధ కణాలు మెదడులో పేరుకుపోతాయని, ఆ పరిస్థితి అలానే కొనసాగితే మెదడు పనితీరుపై ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు.

## గణేశుడికి ఇష్టమైన ఈ పువ్వు

### గుండె ఆరోగ్యానికి శ్రీరామ రక్ష..!

### 11కంటే ఎక్కువ వ్యాధులకు దివ్యౌషధం..!!

మందార పూలు.. ఇవి మనందరికీ తెలుసు.. వీటిని చాలా మంది దేవుడి పూజ కోసం ఉపయోగిస్తారు. ఇటీవలి కాలంలో మందారతో హెయిర్‌ప్యాక్, ఫేస్‌ప్యాక్‌లు కూడా తయారు చేస్తున్నారు అయితే ఆయుర్వేద పరంగా మందార పువ్వులతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు.మందార పువ్వును ఔషధ గుణాల నిధిగా పిలుస్తున్నారు. ఈ పువ్వుల్లో ఉండే పోషకాలు అనేక వ్యాధులను నయం చేస్తాయని అంటున్నారు. మందార పువ్వుల్లోని సమ్మేళనాలు రోగాలను తగ్గిస్తాయని చెబుతున్నారు. ముఖ్యంగా గుండెకు ఎంతో మేలు చేస్తుందని చెబుతున్నారు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం...మందారం మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మందారంలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. యాంటీ ఫంగల్, ఆంటీ పారాసైటిక్ లక్షణాలు ఉన్నాయి. మందార పువ్వుల టీ మధుమేహంతో బాధపడుతున్న వారికి కూడా ఎంతో మేలు చేస్తుంది. మందార టీ తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటాయి.గుండె జబ్బులకు మందార పువ్వు దివ్యౌషధం లాంటిదని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్ఆనరు. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. ఇవి గుండె కండరాలను బలోపేతం చేస్తాయి. రక్తపోటును నియంత్రిస్తాయి. ఇది శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిని సమతుల్యం చేస్తుంది. గుండెపోటు, స్ట్రోక్ అవకాశాలను తగ్గిస్తుంది.మందార పువ్వు బరువు తగ్గడానికి దివ్యౌషధం. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఆకలిని నియంత్రిస్తుంది. దీని వినియోగం జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది శరీరంలోని అదనపు కొవ్వును తగ్గిస్తుంది. దీనిని క్రమం తప్పకుండా, సరిగ్గా తీసుకోవడం ద్వారా బరువు తగ్గించుకోవచ్చు. మందార పువ్వులో విటమిన్ సి ఉంటుంది. ఇది శరీరం రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. మారుతున్న రుతువులలో జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను నివారించడానికి దీని వినియోగం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది శరీరానికి బాహ్య ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని ఇస్తుంది.నాగర్ బల్లియాలోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన వైద్య అధికారిణి డాక్టర్ వందన ఉపాధ్యాయ్ మాట్లాడుతూ, "మందార పువ్వు ఇనుముకు మంచి మూలం. ఇది రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు ఒక వరం. ఇది శరీరంలో అలసట, తలతిరగడం వంటి సమస్యలను తొలగించగలదు అని అన్నారు.మందార పువ్వు కాలేయాన్ని నిర్విషీకరణ చేయగలదు. ఇది శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగిస్తుంది. కాలేయ పనితీరును ప్రోత్సహిస్తుంది. మందార కషాయం అంటే టీ తాగడం వల్ల అనేక కాలేయ సంబంధిత వ్యాధులు నయమవుతాయి.మందార పువ్వు చర్మానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. ఇవి చర్మం నుండి ముడతలను తొలగించి మెరిసేలా చేస్తాయి. దీని పేస్ట్‌ను ముఖానికి అప్లై చేయడం వల్ల మచ్చలు, మొటిమల సమస్య కూడా తొలగిపోతుంది.మందార జుట్టు సంరక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీని ఆకులు, పువ్వుల పేస్ట్‌ను పూయడం వల్ల చుండ్రు, జుట్టు రాలడం సమస్య తగ్గుతుంది. ఇది జుట్టు మూలాలకు పోషణనిస్తుంది. జుట్టును మందంగా, బలంగా చేస్తుంది.మందార పువ్వులను ఎండబెట్టడం ద్వారా టీ లేదా కషాయంగా ఉపయోగించవచ్చు.

# ప్రతిరోజు రాత్రి నాభికి ఒక చుక్క ఆముదం

నాభికి ఆముదం నూనెను పూస్తే అది ఒకేసారి అనేక ప్రయోజనాలను కలిగిస్తుంది. ఇది జుట్టు పెరుగుదలకు, చర్మంలో యవ్వ నానికి దారితీస్తుంది. అదే సమయంలో కడు పును శుభ్రపరచడంలో కూడా చాలా ప్రయోజ నకరంగా ఉంటుంది.నాభికి ఆముదం నూనె పూయడం వల్ల మలబద్ధకం అదుపులో ఉం టుంది. ప్రతిరోజూ నాభికి ఒక చుక్క ఆముదం నూనె రాయడం వల్ల చర్మ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ లభిస్తుంది. స్త్రీల ఋతు చక్రంలో వచ్చే ఋతు నొప్పుల నుండి ఉపశమనం పొందడా నికి ఆముదం ఒక అద్భుతమైన గృహ నివారణ.ప్రతిరోజూ నాభిపై ఒక చుక్క ఆముదం నూనె వేయడం

వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఆర్థరైటిస్‌తో బాధపడేవారికి ఆముదం కూడా ఒక అద్భుతమైన నివారణ. నాభికి ఆముదం రాయటం వల్ల మూత్రపిం డాల్లో రాళ్ల

సమస్యను కూడా నివారించవ చ్చునని నిపుణులు చెబు తున్నారు. సంతానం విషయంలో కూడ ఆముదం ఎంతో మేలు చేస్తుంది. నాభికి ఆముదాన్ని రాయడం వల్ల అందులోని ఔషధ గుణాల కారణంగా ఫెర్టిలిటీ అవకాశాలు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని గుణాలు సర్క్యు లేషన్‌ని పెంచుతుంది. రీ ప్రొడిక్టివ్ ఆర్గాన్స్ సరిగా పనిచేస్తాయని, ఫెర్టిలిటీ సమస్యలు దూరమవు తాయని అంటున్నారు.

## కేవలం రూ. 7,000 సిప్‌తో

# కోటి రూపాయలు

భవిష్యత్తులో మీకోసం రూ. 1 కోటి నిధిని సృష్టించుకోవాలనుకుంటే ఇప్పుడే దాని కోసం ప్రణాళిక వేయడం ప్రారంభించండి. సరైన సమయంలో ప్రారంభించి సాధారణ, చక్రవడ్డీని సరిగ్గా ఉపయోగించడం ద్వారా పెట్టుబడిదారులు తక్కువ సమయంలోనే 1 కోటి రూపాయల నిధిని త్వరగా సృష్టించవచ్చు.చాలా మంది నిపుణులు క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టడం ద్వారా, దీర్ఘకాలంలో పెద్ద నిధిని సులభంగా సృష్టించవచ్చని నమ్ముతారు. నెలవారీ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ రూ. 7000 మీకు ఇందులో సహాయపడుతుంది.ఒక పెట్టుబడిదారుడు ప్రతి నెలా రూ. 7,000 సిప్ చేస్తాడని అనుకుందాం. అతనికి సంవత్సరానికి సగటున 12% రాబడి లభిస్తుంది. ఈ వడ్డీ రేటు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ల పనితీరు ఆధారంగా ఉంచబడుతుంది. అందుకే దాదాపు 22 సంవత్సరాలలో అతని ఫండ్ రూ. 1 కోటికి చేరుకుంటుంది.

1 కోటి రూపాయల లక్ష్యాన్ని ఎలా సాధిస్తారు?

నెలవారీ సిప్: రూ. 7,000
పెట్టుబడి కాలం: 22 సంవత్సరాలు
మొత్తం పెట్టుబడి: రూ. 18.48 లక్షలు
అంచనా వేసిన రాబడి: రూ. 81.52 లక్షలు
మొత్తం నిధి: చక్రవడ్డీ రాబడిపై మాత్రమే రూ. 1 కోటి నిధి అందుబాటులో ఉంటుంది. కాలక్రమేణా మీ నిధి చక్రవడ్డీ కారణంగా వేగంగా పెరుగుతుంది. మీరు ఎంత త్వరగా ప్రారంభిస్తే, మీకు అంత ఎక్కువ ప్రయోజనం లభిస్తుంది.

ఉదాహరణకు, మీరు 25 సంవత్సరాల వయస్సులో ప్రారంభిస్తే, మీరు 47 సంవత్సరాలలో రూ. 1 కోటి నిధిని సృష్టించవచ్చు. కానీ మీరు 35 సంవత్సరాల వయస్సులో ప్రారంభిస్తే ఈ లక్ష్యం 57 సంవత్సరాల వయస్సులో సాధిస్తారు. రాబడి అనేది మీ వయస్సును బట్టి ఇన్వెస్ట్‌మెంట్ చేసేదాన్ని బట్టి ఆధారపడి ఉంటుందని గుర్తించుకోండి.

సిప్ మొత్తాన్ని పెంచడం వలన సమయం తగ్గుతుంది:
నెలకు రూ. 10,000 సిప్: 17 సంవత్సరాలలో రూ. 1 కోటి
నెలకు రూ. 15,000 సిప్: 12 సంవత్సరాలలో రూ. 1 కోటి

అయితే ఈ గణాంకాలు సుమారుగా ఉన్నాయి. మార్కెట్ హెచ్చుతగ్గుల కారణంగా రాబడి మారవచ్చు. అందువల్ల ఆర్థిక సలహాదారులు పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఈక్విటీ, రుణం, బంగారం వంటి వివిధ ఆస్తి తరగతులుగా విభజించి, ఎప్పటికప్పుడు పోర్ట్‌ఫోలియోను సమీక్షిస్తూ ఉండాలని సలహా ఇస్తారు. తద్వారా మార్కెట్, మీ లక్ష్యం ప్రకారం పెట్టుబడి సరైన దిశలో కొనసాగుతుంది.

గమనిక: మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ నష్టాలకు లోబడి ఉంటాయి. గత పనితీరు భవిష్యత్తులో రాబడికి హామీ ఇవ్వదు. పెట్టుబడి పెట్టే ముందు ఆర్థిక సలహాదారుని సలహాలు, సూచనల తీసుకోవడం చాలా ముఖ్యం.

# బంగారం, వెండి ధరల జోరు

గత కొంతకాలంగా బంగారం, వెండి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ద్రవ్యోల్బణం భయాలు, పెరుగుతున్న అప్పులు, అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగించడం వంటి కారణాల వల్ల బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి.ఇదే సమయంలో వెండి ధరలు కూడా పైపైకి పోతున్నాయి. ఈ పరిస్థితులను ఇన్వెస్టర్స్, యువత బాగా సద్వినియోగం చేసుకుంటుంది. చాలా మంది బంగారం, వెండి ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. భౌతిక బంగారానికి బదులుగా ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని యువత నమ్ముతున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు, బంగారం, వెండి ఈటీఎఫ్‌లు రెండూ మంచి రాబడిని అందించాయి. వెండి ఏకంగా 42శాతం వృద్ధిని నమోదు చేయగా, బంగారం 40శాతం వృద్ధిని సాధించాయి.

**బంగారం-వెండి ఈటీఎఫ్‌ల ప్రత్యేకతలు**

బంగారం, వెండి ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడం చాలా సులభం. దీనికి కేవలం డీమ్యాట్ ఖాతా ఉంటే సరిపోతుంది. అంతేకాకుండా మీరు వీటి యూనిట్లను స్టాక్ మార్కెట్లో సులభంగా కొనుగోలు చేయవచ్చు లేదా అమ్మవచ్చు. వెండి ఈటీఎఫ్‌లు బంగారు ఈటీఎఫ్‌ల కంటే కొంత తక్కువ లిక్విడిటీని కలిగి ఉన్నప్పటికీ.. దీర్ఘకాలిక పెట్టుబడికి ఇది పెద్ద సమస్య కాదు.

**దేనిలో పెట్టుబడి పెట్టాలి?**

సిల్వర్ ఈటీఎఫ్‌లు 2022లో మార్కెట్లోకి వచ్చాయి. అయితే గోల్డ్

ఈటీఎఫ్‌లు చాలా కాలంగా అందుబాటులో ఉన్నాయి. ఈ రెండింటిలోని అంతర్లీన ఆస్తులు బులియన్ కాబట్టి, మీరు మీ ప్రాధాన్యతలను బట్టి దేనిలోనైనా పెట్టుబడి పెట్టవచ్చు. వీటి రాబడి అంతర్జాతీయ మార్కెట్లో బంగారం, వెండి ధరల పనితీరుపై ఆధారపడి ఉంటుంది. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ నివేదిక ప్రకారం.. వచ్చే ఏడాది నాటికి వెండి ధర కిలోకు రూ.1.5 లక్షలకు చేరుకునే అవకాశం ఉంది. అదేవిధంగా బంగారం కూడా మంచి వృద్ధిని సాధిస్తుందని అంచనాలు ఉన్నాయి. మీరు మీ పెట్టుబడి లక్ష్యాలకు అనుగుణంగా ఈ రెండింటిలో దేనినైనా ఎంచుకోవచ్చు. బంగారం, వెండిపై పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి ఈటీఎఫ్‌లు ఒక మంచి అవకాశాన్ని అందిస్తున్నాయి.

# నెలకు రూ.6 వేలతో కోటి సంపాదన

## సింపుల్‌గా ఇలా చేయండి..

నెలకు రూ.25,000 సంపాదనతో కోటి రూపాయలు సంపాదించడం అసాధ్యం అని మీరు అనుకుంటున్నారా? కానీ అది నిజం కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన పొదుపు, తెలివైన పెట్టుబడులతో ఎవరైనా కోటీశ్వరులు కావచ్చు.దీనికి చేయాల్సిందల్లా చిన్న పొదుపుతో ప్రారంభించి, దానిని దీర్ఘకాలిక పెట్టుబడిగా మార్చడమే.

బడ్జెట్ వేసుకోవడం చాలా ముఖ్యం

మొదటి అడుగు మీ ఖర్చులను నియంత్రించడం. మీ ఆదాయంలో ఎంత ఖర్చు చేస్తున్నారు, ఎంత పొదుపు చేస్తున్నారు అనేది ఎప్పటికప్పుడు చూసుకోవడం అవసరం. నెలకు రూ. 25,000 జీతం వస్తే.. అందులో 20శాతం నుంచి 30శాతం అంటే రూ.5,000 నుంచి రూ.7,500 వరకు పొదుపు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకోండి. మీరు ఎంత త్వరగా పొదుపు చేయడం ప్రారంభిస్తే, మీ డబ్బు అంత వేగంగా పెరుగుతుంది.

కాంపౌండింగ్ మ్యాజిక్:

మీరు పొదుపు చేసిన డబ్బును తెలివిగా పెట్టుబడి పెడితే.. అది కాలక్రమేణా భారీగా పెరుగుతుంది. దీనినే కాంపౌండింగ్ అని

అంటారు. ఉదాహరణకు.. మీరు ప్రతి నెలా రూ. 6,000ను ఏదైనా మంచి మ్యూచువల్ ఫండ్‌లో 12శాతం సగటు వార్షిక రాబడితో పెట్టుబడి పెడితే, కేవలం 24 ఏళ్లలోనే మీ దగ్గర కోటి రూపాయలకు పైగా డబ్బు జమవుతుంది. మీరు చేసే చిన్న చిన్న పొదుపులే పెద్ద సంపదగా మారడానికి కాంపౌండింగ్ సహాయపడుతుంది.

సరైన పెట్టుబడులు ఎంచుకోండి:

క్రమబద్ధమైన పెట్టుబడి ప్రణాళికలు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ దీర్ఘకాలంలో సంపదను పెంచుకోవడానికి మంచి మార్గాలు. మీకు రిస్క్ తీసుకోవడం ఇష్టం లేకపోతే, ఈక్విటీ మరియు డెట్ ఫండ్స్ కలయికతో కూడిన పెట్టుబడులను ఎంచుకోవచ్చు. మీ పోర్ట్‌ఫోలియోను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవడం చాలా అవసరం.

అప్పులకు దూరంగా ఉండండి:

అధిక వడ్డీ ఉండే అప్పులు, పర్సనల్ లోన్స్, క్రెడిట్ కార్డులు మీ సంపాదనను హరిస్తాయి. వాటికి దూరంగా ఉండటం మంచిది. అలాగే కనీసం 6-12 నెలల ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవడం కూడా ముఖ్యం. ఇది ఆర్థిక కష్టాల సమయంలో మీ పెట్టుబడులను వెనక్కి తీసుకోకుండా కాపాడుతుంది. సంపదను నిర్మించడం అనేది ఒక సుదీర్ఘ ప్రక్రియ. మార్కెట్ ఒడిదుడుకులను పట్టించుకోకుండా, క్రమశిక్షణతో మీ పెట్టుబడులను కొనసాగిస్తే మీరు తప్పకుండా మీ లక్ష్యాన్ని చేరుకోగలరు. నెలకు రూ.25,000 జీతంతో కూడా మీరు కోటీశ్వరులు కాగలరని గుర్తుంచుకోండి.

# ఫ్యాన్సీ నంబర్ క్రేజే వేరప్ప

వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లలో ఫ్యాన్సీ నంబర్లకు ఉండే క్రేజ్ గురించి తెలిసి?ందే. కొంతమంది లక్కీ నంబర్ల కోసం, మరికొంతమంది సీరియల్ నంబర్ల కోసం ఎంతైన ఖర్చు పెడుతూ ఉంటారు.లక్షలు పెట్టి కొన్ని తమ వాహనానికి అంతే స్పెషల్ నంబర్ ఉండాలని అనుకుంటారు. వాహనదారుల్లో ఉండే ఈ క్రేజ్‌ను ప్రభుత్వం క్యాష్ చేసుకుంటుంది కూడా. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 12న ఖైరతాబాద్ రవాణా కార్యాలయంలో ఫ్యాన్సీ వాహన రిజిస్ట్రేషన్ నంబర్ వేలం నిర్వహించారు.ఈ వేలంలో చాలా మంది పోటాపోటీగా పాల్గొన్నారు. ప్రత్యేక రిజిస్ట్రేషన్ నంబర్ల అమ్మకం ద్వారా వేలం పాటలో ఒక్క రోజులోనే మొత్తం రూ.63,77,361 ఆదాయం వచ్చినట్లు జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్ ప్రకటించారు. జనాల్లో ఈ ఫ్యాన్సీ నంబర్ అంటే ఎంత పిచ్చి ఉందో ఈ ఆదాయం చూసి చెప్పొచ్చు.

**హెటిరో డ్రగ్స్.. రికార్డు బిడ్**

ఈ వేలంలో అగ్రస్థానంలో ఫార్మాస్యూటికల్ దిగ్గజం హెటెరో డ్రగ్స్ నిలిచింది, రూ.25,50,200 రికార్డు బిడ్ చెల్లించి %+09జీ% 9999 నంబర్‌ను కైవసం చేసుకుంది. ఈ సెషన్‌లో ఫ్యాన్సీ నంబర్‌కు చెల్లించిన అత్యధిక మొత్తం ఇదే. ప్రీమియం రిజిస్ట్రేషన్ ప్లేట్‌లకు ఉన్న బలమైన డిమాండ్‌ను ఈ బిడ్ తెలియజేస్తుంది. ఇతర నంబర్లు కూడా అద్భుతమైన మొత్తాలను పొందాయి.9990 నంబర్‌ను మీర్ అశ్వాక్ జహీర్ రూ.1.22 లక్షలకు కొనుగోలు చేయగా, టైర్స్ రూ.6,50,009 చెల్లించి +0009ను పొందింది. డాక్టర్ రాజేశ్వరి స్కిన్ అండ్ హెయిర్ కేర్ సెంటర్ రూ.6,25,999కు 09 0001ను కొనుగోలు చేసింది. ఇండియా రూ.5,11,666కు +09జీ0006ను కొనుగోలు చేసింది.అనేక ఇతర ముఖ్యమైన బిడ్‌లలో వెంకటేశ్వరరావు శృంగవర్ప్ ద్వారా రూ.2.22 లక్షలకు దక్కించుకున్న 0005, పోచా విజయ రూ.1,51,999కి 090007, తాహెర్ సినీ టెక్నిక్ ద్వారా 0099 రూ.1,30,999కి +00,999, 2099 . రూ.1,04,999కి మదాస్, రూ.1,01,234కి ముప్పాల రాజశేఖర్ రాజు +09 0234 నంబర్‌ను తీసుకున్నారు. ఈ అధిక విలువ గల రిజిస్ట్రేషన్లతో పాటు, అనేక ఇతర ఫ్యాన్సీ నంబర్లు కూడా రూ.లక్ష కేటగిరీ కింద కేటాయించారు అధికారులు.

## ఎం.పి ఈటలను కలిసిన ఆనందబాగ్ రైల్వే స్టేషన్ సాధన సమితి

**అల్వాల్, సెప్టెంబర్ 13 (నినాదం):** మల్కాజ్గిరి ఎం.పి శ్రీ ఈటల రాజేందర్ ను మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో ఆనందబాగ్ రైల్వే స్టేషన్ సాధన సమితి సభ్యులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లిమెంట్ పరిధిలో అనేక ఆర్. యూ.బి మరియు ఆర్.ఓ బి పనులను చొరువతో, 100% కేంద్ర ప్రభుత్వ నిధులతో ముందుకు తీసుకెళు న్నందుకు ధన్యవాదాలు తెలియచేసారు. ఆనందబాగ్ లో రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చెయ్యాలని కోరారు. ఆనందబాగ్ లో ఎం.ఎం.టీ.ఎస్ స్టేషన్ ప్లాట్ఫారం పనులకు 5 లక్షలు రూపాయలను సమితి కోరిక మేరకు కేటాయిస్తానని తెలిపారు. అదనంగా మరింత సహాయం భవిష్యత్తు లో చెస్తా అని ఎం. పి శ్రీ ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్, జెడ్ ఆర్ యు సి సి సభ్యులు నూర్, శాస్త్రీ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మహేశ్వరం సెప్టెంబర్ 13 (నినాదం):** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన ఆవుల మల్లయ్య 3 రోజుల క్రితం మృతి చెందారు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గారు తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి సహాయము అందజేశారు. ఇట్టి విషయాన్ని చంద్రదన గ్రామ స్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ గారు జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్న గారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి తక్షణమే 3000/- రూపాయలు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్,మాజీ సర్పంచ్ గంజి శ్రీనివాసులు, పార్టీ అధ్యక్షులు మొక్తాల జంగయ్య గౌడ్,యాదవ సంఘం అధ్యక్షులు నిదురం చెన్నయ్య,మాజీ అధ్యక్షులు నిదురం యాదయ్య,కటికల శేఖర్ యాదవ్,మల్లేష్ యాదవ్,వనం నరసింహ,నిదురం యాదయ్య,అజయ్,ఆవుల బాల కిష్టయ్య,నరేందర్,తిరుపతయ్య వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

## డా.తులసి రమణా చార్యులకు సన్మానం

**అల్వాల్, సెప్టెంబర్ 13 ( నినాదం):** మల్కాజ్గిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ నివాసి కవి రచయిత ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం అర్చకులు గా విధులు నిర్వహిస్తున్న తులసి వెంకట రమణా చార్యులు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పి హెచ్ డి పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పొందిన తులసి వెంకట రమణాచార్యులనుఆలయకార్యనిర్వాహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి, ప్రధానార్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు, ఆలయ క్లార్క్ సంద్ర సుధాకర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాధి శంకర్, భక్తులు వెంకటాచారి, కృష్ణారెడ్డి,శ్రీనివాసాచారి, నాగరాజ్, బాలు అభినందనలు తెలియజేశారు.

## ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

**అల్వాల్, సెప్టెంబర్ 13( నినాదం):** మారుతున్న ప్రభుత్వ విద్యా విధానాలకు అనుగుణంగా ప్రైవేటు పాఠశాలలలో సైతం విద్యా బోధనఅవసరం ఉందని అల్వాల్ మండలం విద్యాధికారి మురళీకృష్ణ అన్నారు. అల్వాల్లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో జరిగిన శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై 25 మంది రిసోర్స్ పర్సన్స్ ద్వారా దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారిన పరిస్థితులకు అనుగుణంగా పరీక్ష విధానం, బోధన సామర్థ్యం, జాతీయ విద్య నైపుణ్యం ,తదితర అభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణ శిబిరం నిర్వహించారు. రానున్న రోజులలో దేశ పరిస్థితు లు అత్యంత వేగంగా మారుతున్న తరుణంలో ఈ శిక్షణ శిబిరం ఉపాధ్యాయులకు మేలు జరుగుతుందని తెలియపరిచారు,తెలంగాణ రికగ్నైజ్డ్ ప్రైవేటు స్కూల్స్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ అల్వాల్ మండలం ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు 50 ,60 పాఠశాలల నుండి 450 ఉపాధ్యాయులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు అల్వాల్ ట్రైస్మా అధ్యక్షుడు హరినాధరావు, మాధవి రెడ్డి, చంద్రమోహన్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భావిభారత పౌరులను తీర్చిదిద్దేది గురువులు

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (నినాదం):** ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా కొంపల్లి మున్సిపాలిటీ సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాలలో కుత్బుల్లాపూర్ తమండల్ రికగ్నిస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్( క్యూఎం ఆర్ఎస్ ఎం ఎ)ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ కరెస్పాండెంట్స్2025 అవార్డ్ వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభోత్సవంగావించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా సమాజంలో బాలికల విద్యా ప్రాముఖ్యతతో పాటు పలు అంశాలపై చిన్నారులు చేసిన నాటికలు, నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, అభిరుచులకానుగుణంగా ఆయా రంగాలలో వారిని తీర్చిదిద్ది భావి భారత పౌరులుగా మలచడం గురువుల బాధ్యత అని పేర్కొన్నారు.

అజ్ఞానాన్ని తొలగించి సన్మార్గం చూపించే దైవం గురువు అని అన్నారు. గురువులను సత్కరించుకోవడం మనందరి బాధ్యతగా గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కరెస్పాండెంట్లను ఎమ్మెల్యే చేతులమీదుగా సత్కరించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ను కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంఈవో రమేష్, ( క్యూ ఎం ఆర్ ఎస్ ఎం ఎ) అధ్యక్షులు శివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.మల్లేశం, ప్రెసిడెంట్ మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్, మాజీ వైస్ ప్రెసిడెంట్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల మధ్య పండుగలు నిర్వహించుకోవాలి

### ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 13( నినాదం):** పటాన్చెరు డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగను సెప్టెంబర్ 29, సోమవారం రోజున, దసరా పండుగను అక్టోబర్ 2, గురువారం రోజున నిర్వహించు కోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. శనివారం ఉదయం పటాన్చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయంలో పండుగ తేదీలపై స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన.సమావేశం నిర్వహించగా..స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెప్టెంబర్ 29వ తేదీ, సోమవారం సాయంత్రం పట్టణంలోని సాకి చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దసరా పండుగను అక్టోబర్ 2వ తేదీ సాయంత్రం 05:00 గంటలకు జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ధ్వజారోహన నిర్వహించి, జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో శమీ చెట్టుకు పూజలు నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం సాయంత్రం ఏడు గంటలకు మైత్రి మైదానంలో మహిషాసుర దహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీలు జైపాల్, మాణిక్యం, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, నరసింహ చారి, నర్రా బిక్షపతి, ప్రకాష్ రావు, పట్టణ పుర ప్రముఖులు, పురోహితులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కేసులతో సమయం డబ్బు వృధా చేసుకోవద్దు

### న్యాయమూర్తి శ్రీనివాస్ రెడ్డి

**వికారాబాద్, సెప్టెంబర్ 13(నినాదం):** పరిష్కార సాధ్యమైన కేసులను రాజీ పడి ఉపసంహరించుకోవడం శుభపరిణామమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సున్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు కేసుల ద్వారా విలువైన సమయం, డబ్బు వృధా చేసుకోకుండా రాజీ యోగ్యమైన కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో రాజీ పడిన కేసులు పైకోర్టుకు వెళ్ళే అవకాశం ఉండదని అన్నారు. ఇది కోర్టు డిగ్రీ తో సమానమని అన్నారు. సివిల్ వాజ్యమైతే కోర్టు కు చెల్లించిన మొత్తం కూడా తిరిగి అందిస్తారాని అన్నారు. కేసుల ద్వారా జీవణ ప్రమాణాలు దెబ్బతింటాయాని రాజీ పడటంతో అన్ని విధాల మేలు జరుగుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న కేసుల విషయంలో రాజీ పడటమే సముచితమని అన్నారు. కేసులను రాజీ చేయించడంలో పోలీసు అధికారుల పని తీరు అభినందనీయమని అన్నారు. జాతీయ లోక్ ఆదాలత్ లో కేసుల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు రాజీ చేయించడం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. సంవత్సరంలో నాలుగు సార్లు లోక్ అదాలత్ కార్యక్రమం ఉంటుందని ఈ నేపథ్యంలో రాజీ యోగ్యమైన కేసుల్లో రాజీ పడి స్వేచ్ఛగా దైనంధిత జీవణాన్ని ఆస్వాదించాలని సూచించారు. కార్యక్రమం నిర్వహణకోసం పనిచేసిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయమూర్తి వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బస్వరాజ్, సంపూర్ణఆనంద్, న్యాయస్థానాల అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జుననగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్

**నాచారం, సెప్టెంబర్ 13 (నినాదం) :** చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు యావపురం రవి విజ్ఞప్తి మేరకు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కాలనీని సందర్శించారు. కమిటీ అభ్యర్థన మేరకు మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేసిన మినీ డంపింగ్ యార్డును వేరే చోటుకు మార్చాలని జిహెచ్ఎంసి జవాన్ రాజన్ కి సూచించారు. నాగార్జున నగర్ కాలనీ బస్ స్టాప్ ఏర్పాటుకు సహకరిస్తానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులలోంచి మంజూరైన నాగార్జున నగర్ కాలనీ అంతర్గత రోడ్డు పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. భూగర్భ డ్రైనేజీ పనులు మంజూరు అయ్యి ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. కాలనీ అంతర్గత రోడ్లలో ఏర్పడ్డ పాట్ హోల్స్ లొ ప్యాచ్ వర్క్ చేయించాలని ఏఈ అభిషేక్ కు సూచించారు. కాలనీలోని ఆరు ప్రధాన రోడ్ల ముఖద్వారాలలో స్ట్రీట్ లైట్లు అమర్చాలని జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ విభాగం అధికారులకు సూచించారు. కాలనీలోని పార్కు అభివృద్ధి విషయమై చట్టపరమైన సాధ్యా సాధ్యాలను అధికారుల నుంచి సమాచారం సేకరించి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు గోపాల్ యాదవ్, కార్యనిర్వహణ కార్యదర్శి వెంకటేష్ గౌడ్, నాయకులు ప్రకాష్ రెడ్డి, ఉదయ్ చారి, ఈరయ్య యాదవ్, మున్ని, అరుణ, నిర్మల, నవనీత, రమాదేవి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**నాచారం, సెప్టెంబర్ 13 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ అన్నపూర్ణ కాలనీ ఈస్ట్ లో సీనియర్ సిటిజన్స్ కి మరియు మహిళలకి కి ఉచిత మెడికల్ క్యాంపు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సోషల్ జస్టిస్ మరియు గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అండ్ డిసబిలిటీ ఆఫ్ పర్సన్స్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆఫ్ ఇండియా వాళ్ళ సౌజన్యంతో డా.షిఫా, నర్స్ శాంతి నేతృత్వంలో కార్యక్రమం జరిగినది. కార్యక్రమంలో సుమారు 100కు పైగా సభ్యులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమము గత మూడు సంవత్సరాల నుంచి అన్నపూర్ణ కాలనీలో నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథులుగా గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి మరియు స్టేట్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పిఎస్ఎన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల కోసం రోడ్డెక్కిన నాయకులు

**వికారాబాద్, సెప్టెంబర్ 13(నినాదం) :** రోడ్ల నిర్మాణం కోసం బిజెపి నాయకులు పాడనై రోడ్డుపై పాదయాత్ర చేస్తూ నిరసన తెలిపారు. శనివారం జిల్లా పరిధిలోని నవాబుపేటలో ఈ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకుడు కె ఎస్ రత్నం ఆధ్వర్యంలో నిర్వహించారు. బిజెపి కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రవాణ వ్యవస్థ మెరుగైన రోడ్ల పై ఆధారపడి ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో ధ్వంసమైన రోడ్లపై కాకపోకలు ఇబ్బందిగా మారిందని అన్నారు. ప్రభుత్వం రోడ్ల నిర్మాణం లో విఫలమైయిందని విమర్శలు గుప్పించారు. రోడ్లపై అత్యవసర పరిస్థితి ల్లో కాకపోకలు సాగించే స్థితి లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే పాడైన రోడ్లను పునరనిర్మాణం చేయించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజల హాగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు. అభివృద్ధికి సోపానమైన రోడ్ల విషయంలో జాప్యం తగదని ప్రభుత్వం సోయి తెచ్చుకుని రోడ్ల నిర్మాణం చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చంద్రకాంత్, జిల్లా ఇంచార్జీ ప్రతాప్ రెడ్డి, నియోజకవర్గం స్థానిక ఎన్నికల ఇంచార్జీ

రవీందర్ గౌడ్, నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్ఎ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గాలయ్య, నాయకులు రత్నం, రాంచంద్రయ్య, జైపాల్ రెడ్డి, గోపాల్ గౌడ్, మహేందర్ రెడ్డి, శ్రీధర్, హరిగౌడ్, తదితరులు పాల్గొన్నారు. నాయకులు మరియు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఆలోచనలకు సరికొత్త అవకాశాలకు వేదిక ఎగ్జిబిషన్

### ది క్లోజెట్ స్టోరీస్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ “హైందవ నిమం త్రణ్‌లో ఏర్పాటుచేసిన “ది క్లోజెట్ స్టోరీస్” ఎగ్జిబిషన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త ఆలోచనలకు, సరికొత్త అవకాశాలకు వేదిక ఎగ్జిబిషన్ అని, ఇలాంటి ఎగ్జిబిషన్ ల ఏర్పాటు ద్వారా నూతన ఉత్పత్తులను ప్రదర్శించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తెల్లా కృష్ణవేణి వినోద్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెను విజయవంతం చేయాలని వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**మహేశ్వరం, సెప్టెంబర్ 13 (నినాదం) :** ఈనెల 19వ తేదీన తలపెట్టిన గిరిజనుల రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మాజీ మంత్రి మాజీ ఎంపీ ధారావత్ రవీందర్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ పిలుపునిచ్చారు. లంబాడీలను జాతి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఈనెల 19వ తేదీ ఇందిరా పార్క్ వద్ద రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపు ఇస్తున్నట్లు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఈ ధర్నాలో పాల్గొనాలని అన్నారు. రిటైర్డ్ డిజిపి డిటి నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాజీ ఎంపీ కవిత, ఉస్మానియా యూనివర్సిటీ కరాటే రాజు, ఉస్మానియా యూనివర్సిటీ చైర్మన్, ఎల్ హెచ్ పి ఎస్, జాతీయ అధ్యక్షులు మూడవత్ శ్రీనివాస్ నాయక్ , సంపత్ నాయక్, జనసేన విద్యార్థి విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్, ట్రైబల్ చైర్మన్ గిరిజన శక్తి నాయకులు శరత్ నాయక్,కుల సంఘ నాయకులు అందరి చేతుల మీదుగా చలో హైదరాబాద్ లంబాడీల ఆత్మగౌరవ సభ ఇందిరా పార్క్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గిరిజన, గిరిజనేతర ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ సుబ్బు నాయక్, సురేష్ నాయక్, కృష్ణా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు



**వికారాబాద్, సెప్టెంబర్ 13(నినాదం):** జిల్లా పరిధిలోని నవాబుపేట మండలానికి చెందిన పలువురు నాయకులు శనివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. మాజీ వైస్ ఎంపిపి కౌకుంట్ల బందయ్యగౌడ్, మాజీ సర్పంచ్ లు వేమారెడ్డి, దుబ్బ గోపాల్, తదితరులు దాదాపు 100 మంది బిఆర్ఎస్ కండువా వేసుకున్నారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పడం తప్ప ప్రజలకు చేసింది సూన్యమని అన్నారు. అన్నదాతలు యూరియా కోసం హాహారాత్రులు రోడ్లపై ఉండాల్సిన దుస్థితి కల్పించిన చేతకాని ప్రభుత్వమని విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. నేపథ్యంలో ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు శ్రీరామ రక్షని కొనియాడారు. రాబోయేది బి ఆర్ఎస్ పాలననేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నాగేందర్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు భరత్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి మందుల విజయ్‌కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతికుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజు, నాయకులు నరేందర్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు జగన్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 13(నినాదం):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో..200 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం.. పటాన్చెరు శాసనసభ్యులు గౌరవనీయులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రైవేటు పాఠశాల గురుపూజోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ ఎంపీ శ్రీ రఘునందన్ రావు ,. ఎమ్మెల్సీ అంజి రెడ్డి . గత రెండు దశాబ్దాల

కాలంగా ప్రతి ఏటా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ గురువులను సన్మానించడం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కే దక్కిందని ఎంపీ రఘునందన్ రావు కితాబునిచ్చారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల కోసం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయమని ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రశంసించారు. నవ సమాజ నిర్దేశకులు గురువులను సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. హాజరైన వివిధ శాఖల అధికారులు, ప్రైవేట్ పాఠశాలల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వజ్రేష్, శ్రీకాంత్ రాజును కలిసిన జేఏసీ నాయకులు

**జవహర్‌నగర్ సెప్టెంబర్ 13 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ వాణి శ్రీకాంత్ రాజ్‌లను వారి నివాసంలో మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాల్ వద్ద సెప్టెంబర్ 17న జరగబోయే యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని యజ్ఞ కమిటీ ఆహ్వాన పత్రికను అందజేసింది. ఈ సందర్భంగా యజ్ఞ కమిటీ సభ్యులు మాట్లాడుతూ యజ్ఞ మహా ఉత్సవాన్ని కనీవిని ఎరగని రీతిలో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ప్రజలతోపాటు, ప్రముఖులందరూ హాజరుకావాలని, తద్వారా యజ్ఞ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీరాములు చారి, విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు బాషపల్లి రమేష్ చారి మనుమయ సంఘం జిల్లా అధ్యక్షులు దయాకర్ చారి జేఏసీ అధ్యక్షులు మారోజు సోమాచారి, జేఏసీ ప్రధాన కార్యదర్శి కేకే చారి, జేఏసీ , కార్యదర్శి మారోజు నరసింహ చారి, యజ్ఞ కమిటీ సలహాదారులు గాలయ్య చారికాసోజుయకచారి యజ్ఞ కమిటీ అధ్యక్షులు శ్రీరామదాసు వెంకటరమణాచారి, కోశాధికారి ఆకునూరి నగేష్ చారి, ఉపాధ్యక్షులు మారోజు రమేష్ బాబు, బి.తోజు రామాచారి,, యజ్ఞ కమిటీ కార్యదర్శి , సంయుక్త కార్యదర్శి, వగులోజు నవీన్ చారి, శ్రీరామోజు వెంకటాచారి,యజ్ఞ కమిటీ సలహాదారులు గాలయ్య చారి కాసోజు యకచారి ప్రచార కార్యదర్శి కాయతోజు సత్యం చారి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో అంతర్జాతీయ స్థాయి

# గుర్తింపు సాధించాలి

### విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (నినాదం):** గాజులరామారం డివిజన్ బ్లూమ్స్ అకాడమీలో మాస్టర్ కృష్ణ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న 16 మంది విద్యార్థులు బెంగళూరులో జరుగుతున్న నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ కు ఎంపికయ్యారు. కరాటే పోటీలకు ఎంపికై బెంగళూరు వెళుతున్న విద్యార్థులను టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నేత సొంటి రెడ్డి పున్నారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ లో రానించి, అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావాలని అందుకు తన సహాయ సహకారాలు ఉంటాయని ఆయన వివరించారు.

## చైర్మన్ ఆధ్వర్యంలో మార్కెట్ పాలకవర్గ సమావేశం

### పలు అభివృద్ధి పనులకు ఆమోదం

**జమ్మికుంట, సెప్టెంబర్ 14 (నినాదం) :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సమావేశం చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో శనివారం మార్కెట్ కార్యాలయంలో నిర్వహించారు. మార్కెట్ లో జరిగిన పాలకవర్గ సమావేశంలో జూన్ మాసం నుండి ఆగస్టు మాసం వరకు జరిగిన ఆదాయ వ్యయాల కు సంబంధించిన సమీక్ష నిర్వహించడం తోపాటు, కాటన్ మార్కెట్ యార్డ్ పాత మార్కెట్లో రైతులకు సరుకుల వివరాలు తెలిపేందుకు డిజిటల్ బోర్డ్ ఏర్పాటు గురించి చర్చించడం జరిగింది. కాటన్ మార్కెట్ యార్డ్ ప్రహరీ గోడకు మరమ్మత్తులు చేయడంతో పాటు కల్వర్ట్ వేయడం గురించి, పాత మార్కెట్, కాటన్ మార్కెట్ యార్డ్ లో ఉన్న టాయిలెట్ పరమత్తులతోపాటు ఫ్లోరింగ్ కు సంబంధించిన మరమ్మత్తులు చేయడం గురించి ప్రతిపాదనలు చేయగా చైర్పర్సన్ ఆధ్వర్యంలో ఆమోదం తెలపడం జరిగింది. ద్వితీయ శ్రేణి మార్కెట్ కార్యదర్శి ఏ రాజా తోపాటు వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు మర్రి అవినాష్‌కు ఘన సన్మానం

**జమ్మికుంట, సెప్టెంబర్ 14 (నినాదం) :** మట్టిలో మాణిక్యం. హలం పట్టిన చేతిలో, కలం పట్టి ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను అందిస్తూ కరీంనగర్ జిల్లా తెలుగు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందినశుభ సందర్భములో జమ్మికుంట మండల మున్నూరుకాపు సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. మొదటినుండి సామాజిక స్పృహ కలిగిన అవినాష్ నిరంతరం అనేక సామాజిక సేవలలో పాల్గొంటు, సాహిత్యముపై మక్కువతో రచనలు చేస్తూ 'తండ్లాట'అనే కవిత సంకలానాన్ని వేయడం జరిగిందని మున్నూరు కాపుముద్దుబిడ్డ మా అందరికి గర్వకారణమని జమ్మికుంట మండల మున్నూరు కాపు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాపు నాయకులు కడెం జనార్ధన్, ఆకుల రాజేందర్, పొనుగంటి సంపత్ కుమార్,( పి.ఎ.సి.ఎస్ చైర్మన్)ఆకుల పోచయ్య, పొనగంటి రవికుమార్ (పీజే ఆర్),ఊడుగుల మహేందర్, పొనగంటి సందీప్, సిరియాల విజయ్,పొనగంటి ప్రశాంత్,ఆకుల రాము, ఆకుల తిరుపతి, పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలను పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**మల్యాల ,సెప్టెంబర్ 13( నినాదం):** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని లంబాడి పెల్లి గ్రామానికి చెందిన ఇటిక్యాల రాజన్న, అలాగే తక్కల్లపల్లి గ్రామానికి చెందిన బండారి లక్ష్మయ్య గౌడు, భూసారపు పోచమల్లు, బండారి శంకరయ్య, కుటుంబ సభ్యులను శనివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటిసి రామ్మోహన్ రావు, మాజీ సర్పంచ్ గౌడుగు కుమారస్వామి, పాలకుర్తి లక్ష్మణ్, మంద మహేష్ గౌడ్, పులి సుధాకర్ ,ఉత్తం గంగాధర్, మిల్కూరి మల్లారెడ్డి, మామిడి గంగయ్య ,దొంతర వేణి శేఖర్, మిట్టపల్లి దశరథం, అరుణ్, పోచంపల్లి రాజమల్లు, అర్జున్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ నేత ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, సెప్టెంబర్ 14 (నినాదం) :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, అనునిత్యం బీసీల కోసం పోరాడే వ్యక్తి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా స్థానిక డీసీఎంఎస్ కాంప్లెక్స్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీసీల సంక్షేమ కోసం అహర్నిశలు పోరాడే వ్యక్తి ఆర్ కృష్ణయ్య అని భవిష్యత్తులో బీసీల సంక్షేమం కోసం మరిన్ని ఉద్యమాలు చేయాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకా మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సలీం ,రమేష్ ,సురేష్, వెంకటేష్ ,మహేందర్, రాజు, లింగయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు .

## అల్ఫోర్స్‌లో ఘనంగా హిందీ దివస్ వేడుకలు

### హిందీ ఉపాధ్యాయులకు ఘన సన్మానించిన
### అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వీ.నరేందర్ రెడ్డి

**కరీంనగర్, సెప్టెంబర్ 13(నినాదం) :** హిందీ భాష ప్రాచీనమైన దేవనగిరి లిపి నుండి ఆవిర్భవించినదని హిందీలో ఉన్నటువంటి మాధుర్యాన్ని పరిగణించి ఆ భాషను జాతీయ భాషగా ఏర్పాటు చేయడం జరిగిందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ముందస్తు జాతీయ హిందీ దివస్ ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హిందీ భాష ద్వారా ఎన్నో అవకాశాలు ఉంటాయని తెలుపుతూ, హిందీ భాష మాట్లాడడం వారికి ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయని హిందీ భాష ద్వారా మన దేశం లోనే కాకుండా ఇతర దేశాలలో సైతం ఈ భాష ద్వారా పలు అవకాశాలను పొందగలుగు తామని అభిప్రాయపడ్డారు. హిందీ భాషలో ఉన్న మాధుర్యం చాలా గొప్పనైనదని ప్రతి ఒక్కరూ హిందీ భాషను అలవాటు చేసుకోవాలని, భావ ప్రసార పద్ధతులను పెంపొందించుకోవచ్చని చెప్పారు. పర్షియన్, అరబిక్, సంస్కృతిలోని, అనేక పదాలు హిందీలో ఉన్నాయని అదే విధంగా భారత ఉపఖండంలో అత్యధికంగా మాట్లాడే భాషలలో హిందీ భాష ఒకటి అని గుర్తు చేశారు. మన భారతదేశంలో ఎక్కువ మంది మాట్లాడే ముఖ్యమైన భాషలలో హిందీ భాష ఒకటి. ఈ కాలంలో హిందీ భాష రావడం చాలా అవసరమని భాష ద్వారా పలు పోటీ పరీక్షలు సైతం విజ యాన్ని నమోదు చేయవచ్చని సూచించారు. హిందీలోని పలు కవితలు, రచనలు ఆలోచింపజేసే విధంగా ఉండడమే కాకుండా ఉల్లాసాన్ని కలిగిస్తాయని చెప్పారు. హిందీలోనే ప్రముఖ కవులు యాష్పాల్, కమలేశ్వర్, సహాయ్ బండారి,నిర్మల్ వర్మ, తులసీదాస్, కబీర్ తదితరులు. రాసిన పద్యాలు, కవితలు చాలా ఆసక్తిని పెంచుతాయని హిందీ భాషలో ప్రావీణ్యాన్ని పెంపొందించు కునేందుకు గొప్ప అవకాశం కల్పిస్తాయని గుర్తు చేశారు. హిందీ భాష అభివృద్ధికి కృషి చేస్తూ విద్యార్థుల్లో హిందీ భాష పట్ల మక్కువ పెంచుతున్న హిందీ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సంక్షేమ పథకాలను తీసుకెళ్దాం

### ప్రతి ఇంటికి వెళ్ళండి,సంక్షేమ పథకాలు వివరించండి
### కార్పొరేషన్ పై కాంగ్రెస్ జండా ఎగరేద్దాం
### నగర కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో
### నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్, సెప్టెంబర్ 13(నినాదం) :** ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రజాపాలనను పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ యొక్క చిత్తశుద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జండా ఎగురవేయాలని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన నగర కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో డివిజన్ల అధ్యక్షులకు,ఇంచార్జిలకు నగర కాంగ్రెస్ నాయకులకు పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వం లో ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని కరీంనగర్ లో ఉమ్మడి జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అదేవిధంగా డిసిసి అధ్యక్షుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్ ను ఆనుకొని ఉన్న చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యంతో పాటు అందరి పర్యవేక్షణలో కరీంనగర్ కార్పోరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని దీంట్లో ఎటువంటి సందేహం లేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక నాయకులు డివిజన్లలో కథానాయకులై పని చేయాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా చూడాలని ప్రతి ఇంటిని టచ్ చేయాలని నగరంలో భూమి ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే అవకాశం ఉందని డబుల్ బెడ్రూం ఇండ్లు అర్హులకు దక్కేలా చూడాలని బతుకమ్మ చీరలు పంపిణీ లో భాగస్వామ్యం కావాలని నరేందర్ రెడ్డి సూచించారు. పార్టీ కోసం కష్టకాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని అందుకు నేనే ఉదాహరణ అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కార్పోరేటర్ టికెట్లు ఎవ్వరికి ఇవ్వాలో అధిష్టానం చూసుకుంటుందని ఆది ఏ ఒక్కరి చేతిలో ఉండదని నరేందర్ రెడ్డి అన్నారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎవ్వరమైనా పార్టీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకోవలసిందే అని మేము ఎన్నికల్లో పోటీ చేసినప్పటికి పార్టీ పదవులలో ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేయాల్సిందే అని నాకు ఎటువంటి గ్రూపులు లేవని అందరితో కలిసి నా శక్తి మేరకు పని చేస్తానని అన్నారు. మాజీ శాసన సభ్యుడు ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ పార్టీలో పని చేసిన వారికి అక్కడక్కడ పోటీ చేసే అవకాశం రాకపోయినా వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి వేరే రకంగా పార్టీ అయినా అవకాశం కల్పిస్తుందని నేను నలభై ఏళ్లుగా గమనిస్తున్నానని అన్నారు. ఈ సమావేశంలో పలువురు డివిజన్ల భాధ్యులు మాట్లాడుతూ, కొంత మంది అధికారులు కనీస సమాచారం ఇవ్వడం లేదని మాజీ కార్పొరేటర్లు చెప్పినట్టే వింటున్నారని నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో సెల్స్ అధ్యక్షులు ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,సమద్ నవాబ్,లాయక్,జీడి రమేష్,చర్ల పద్మ,ఖమ్రోద్దీన్,ఎలగందుల మల్లేశం,కుర్ర పోచయ్య,అబ్దుల్ రహమాన్ అన్ని డివిజన్ల అధ్యక్షులు,ఇంచార్జులు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

### ఆస్తి కోసం పురుగుల మందు

## డబ్బాతో వ్యక్తి ఆందోళన

**జమ్మికుంట, సెప్టెంబర్ 14 (నినాదం) :** ఆస్తి వివాదం కారణంగా ఓ వ్యక్తి పురుగుల మందు డబ్బాతో ఆందోళనకు దిగిన ఘటన హుజురాబాద్ లోని సబ్ స్టేషన్ ఎదురుగా చోటుచేసుకుంది. ముగ్గురు అన్నదమ్ముల మధ్య ఉన్న ఉమ్మడి ఆస్తి విషయంలో తలెత్తిన గొడవ ఈ ఆందోళనకు దారితీసింది. సబ్ స్టేషన్ ఎదురుగా నివసించే వ్యక్తి తన అన్నదమ్ముల ఉమ్మడి ఆస్తి విక్రయించిన తర్వాత తనకు రావలసిన వాటా ఇవ్వట్లేదని ఆరోపించారు. తన బిడ్డ వివాహం కోసం డబ్బులు ఇవ్వాలని గత నాలుగు నెలల నుండి అడుగుతున్న తన అన్నదమ్ములు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయాడు. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురైన ఆ వ్యక్తి తన ఇంటి ముందు పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్యానికి యత్నించాడు. ఆందోళన చేసిన వ్యక్తిని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు .ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆ వ్యక్తి చేతి నుండి పురుగుల మందు డబ్బాను లాక్కొని అతనిని సముదాయించారు. న్యాయం చేస్తామని హామీ ఇచ్చి తనని పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనంతరం పోలీసులు అన్నదమ్ముల మధ్య ఉన్న ఆస్తి వివాదాన్ని పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించారు

## సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు వినతిపత్రం
### అందించిన కాంగ్రెస్ నేత వెంకన్న

హైదరాబాదులోని ఎమ్మెల్సీ క్వార్టర్స్ లో డాక్టర్ బల్మూరి వెంకట్ ను కలిసి జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో

**జమ్మికుంట, సెప్టెంబర్ 14 (నినాదం) :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఎంతోమంది వాకింగ్ కొరకు వస్తున్నారని కళాశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ లేకపోవడంతో వృద్దులు మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారని ఇక్కడ సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ బల్మూరి వెంకట్ ను కలిసి వినతి పత్రం అందించిన జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. సుమారు 800 మీటర్ల ట్రాక్ నిర్మాణానికి సహకరించి సింథటిక్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా ఎంతోమంది వ్యాయామం చేయడం కోసం ఈ మైదానానికి వస్తుంటారని అలాంటి మైదానంలో వాకర్స్ ట్రాక్ లేకపోవడం ఇబ్బందికరంగా ఉందని దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. తప్పకుండా వాకర్స్ ట్రాక్ నిర్మాణానికి సహకారం అందిస్తానని ఎమ్మెల్సీ తెలిపినట్లు వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు.

## పారమితలో ఉపాధ్యాయుల రంగేళి సాంజ్ వేడుకలు

**కరీంనగర్, సెప్టెంబర్ 13(నినాదం) :** కరీంనగర్ పట్టణ శివారులోని మహాలక్ష్మి కన్వెన్షన్లో సుమారు 700 మంది పారమిత ఉపాధ్యాయులు రంగేళి సాంజ్ అనే పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పారమిత పాఠశాలల ఉపాధ్యాయులందరూ వివిధ నృత్యాలతో, పాటలతో, ఉపన్యాసాలతో, నాటికలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాద రావు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు బోధనకే కాకుండా నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉల్లాసవంతమైన జీవితాన్ని గడపడానికి అప్పుడప్పుడు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. పారమిత గత 30 సంవత్సరములనుండి ఇలాంటి కార్యక్రమాన్ని చేపడుతూ, వారి మనసులలో ఆనందాన్ని నింపుతున్నామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులు తమను తాము మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకుంటారని తెలియ జేశారు. డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, ప్రాచీ, వియయం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానో పాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, గోపీకృష్ణ, శర్మిష్ఠ, కవితాప్రసాద్, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు నిలయం శ్రీ సరస్వతి శిశు మందిర్

### ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం
### శిశు మందిర్‌లో విద్యతోనే ఉన్నత స్థాయిలో స్థిరపడ్డాం
### పూర్వ విద్యార్థి గర్రెపల్లి అరుణ్ కుమార్

**జమ్మికుంట సెప్టెంబర్ 14 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో 2022 -23 వ సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాం అమ్మ చదువులమ్మ చెట్టు నీడలో అంటూ పాటలు పాడుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనంద ఉత్సవాల మధ్య ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి ప్రముఖ వ్యాపారవేత్త గర్రెపల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూ గత 22 సంవత్సరాల క్రితం శ్రీ సరస్వతి శిశు మందిర్ లో 10వ తరగతి పూర్తి చేసుకొని వ్యాపారంలో కావచ్చు, ఉద్యోగాలు కావచ్చు, విదేశాల్లో కావచ్చు స్థిరపడ్డామంటే మా గురులు చెప్పిన విద్య మాకు ఆదర్శమని అలాంటి విద్యాసంస్థని మేము ఎప్పటికీ మర్చిపోమని పూర్వ విద్యార్థి గర్రెపల్లి అరుణ్ కుమార్ అన్నారు. సరస్వతి శిశు మందిరాలు చదువుతోపాటు విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలను నేర్పిస్తాయని శిశు మందిర్ పాఠశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని వారు అన్నారు. 23 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకునేలా ప్రయత్నం చేసి అందరిని ఇక్కడకు తీసుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎన్ని పనులు ఉన్నా బాల్య మిత్రులను కలుసుకోవాలని ఒక సంకల్పంతో ఈ కార్యక్రమానికి విచ్చేయడం ఆనందంగా ఉందని విద్యార్థులు తెలిపారు. వీరికి చదువు చెప్పిన ఆచార్యులు అందరూ హాజరై విద్యార్థులను చూడగానే ఆనందభాష్పాలతో వారు మంచి అనుభూతిని చూపించారని శ్రీ విద్యారణవాస విద్యాలయ అధ్యక్షుడు డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతరం చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు , హుజూరాబాద్ మాజీ చైర్మన్ గందె శ్రీనివాస్ రాధిక ,విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తెల్లా రాజమౌళి, సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్ , ప్రబంధకారిని అధ్యక్షుడు కార్యదర్శులు శీలం శ్రీనివాస్ ,దాసరి రవీందర్, శ్రీ విద్యారణవాస ప్రబంధకారిణి అధ్యక్ష కార్యదర్శులు ముక్క జితేందర్ గుప్తా, ఆకుల రాజయ్య, బచ్చు శివకుమార్, డింగిరి రవికుమార్, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ మరియు ఆచార్యులు పూర విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెండింగ్‌లో బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయిలు

### కష్టతరంగా మారిన పాఠశాల నిర్వహణ
### ఈనెల 18 లోపు బకాయిలు చెల్లించాలి : ట్రస్మా

**జమ్మికుంట, సెప్టెంబర్ 14 (నినాదం) :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా తో పాటు వరంగల్ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిర్వహణకు గడిచిన కొద్ది సంవత్సరాలుగా రావలసిన బకాయిలు పెండింగ్ లో ఉండడం పట్ల పాఠశాల నిర్వహణ కష్టతరంగా మారిందని రాష్ట్ర ప్రైవేట్ స్కూలు యజమాన్యాల సంఘం పూర్వ అధ్యక్షులు యాదగిరి శేఖరావు, అధ్యక్షులు కోరం సంజీవరెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణం లోని న్యూ మిలీనియం పాఠశాలలో ఏర్పాటుచేసిన వరంగల్ కరీంనగర్ జిల్లాల బెస్ట్ అవైలబుల్ స్కూల్ యజమాన్యాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం ఇవ్వవలసిన బకాయిలు పెండింగ్ లో పెట్టడం వల్ల పాఠశాల నిర్వహణ ఇబ్బందికరంగా మారుతుందని, ఇంటర్మీడియట్ డిగ్రీ కళాశాల యజమానియాల వలె స్కూల్లో కూడా సహాయ నిరాకరణ బాటలో ప్రయాణించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేసుకున్నారు. పాఠశాల దసరా సెలవుల తర్వాత నిర్వహణ కష్టతరమవుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అధికారులపై మంత్రులపై ఒత్తిడి తెచ్చి బకాయిలు చెల్లించే విధంగా చేయాలని కోరారు. అదేవిధంగా ఈనెల 18న బకాయిలు చెల్లించని యెడల తదుపరి కార్యాచరణ విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిపట్ల తిరుపతిరెడ్డి, జమ్మికుంట ట్రస్మా అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వివిధ పాఠశాలల స్కూల్ యజమాన్యాలు పాల్గొన్నారు.

## సేవా పక్షా కార్యక్రమాలు విజయవంతం చేద్దాం

### రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి
### ఈనెల 17న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని
### పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు

**హుస్నాబాద్ సెప్టెంబర్ 13 నినాదం :** హుస్నాబాద్ పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణ సేవా పక్ష కార్యశాల హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ నెల 17 న రక్తదాన శిబిరం, 18 వ తేదిన స్వచ్ఛ భారత్ కార్యక్రమం, 19వ తేదీన విద్యార్థులకు చిత్రలేఖనం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బత్తుల శంకర్ బాబు తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినం సందర్భంగా 75 యూనిట్ల రక్తం సేకరించే విధంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నమని, ప్రతి ఒక్కరూ రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదానం చేసి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న కి పునర్జన్మను ప్రసాదించేందుకు తోడ్పడాలని కోరారు. హుస్నాబాద్ పట్టణ శక్తి కేంద్ర ప్రభారీలుగా తోట స్వరూప, గుత్తికొండ విద్యాసాగర్, బొనగిరి రవి, వరియోగుల అనంతస్వామి, శక్తి కేంద్ర ప్రముఖ్ లుగా వేల్పుల నాగార్జున్, గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారి, నారోజు నరేష్, నియమించినట్లు తెలిపారు. శక్తి కేంద్ర ప్రముఖ్ ఆధ్వర్యంలో నూతన బూత్ కమిటీలను వేస్తామని, ప్రతి బూత్ కమిటీలో 12 మంది సభ్యులతో కూడిన కమిటీ ఉంటుందని తెలిపారు. సేవా పక్షా కార్యక్రమాలకు బీజేపీ నాయకులను ఇంచార్జీలుగా నియమించారు. సేవా పక్ష కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, బోడిగె వెంకటేష్,కాదాసు దీపికా, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారి, కార్యదర్శులు వద్దెపల్లి లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయిరామ్, శక్తి కేంద్ర ఇంచార్జీ నారోజు నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు తోట సమ్మయ్య, బొనగిరి రవి, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, నాయకులు కాంసాని లక్ష్మణ్, బొనగిరి రాజేష్, దాసరి లక్ష్మీనారాయణ, మల్లెత్తుల మహేష్, దొంతరబోయిన సంతోష్, పూదరి హరీష్, పోతరవేని హరీష్, ఆదర్శ్, మహిళా నాయకురాలు రేణుకా, శివాణి, లక్ష్మి, అరుణా, కావ్య, సంధ్య, రమ్య నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా రాజ్యసభ సభ్యులు
## ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు

**కరీంనగర్, సెప్టెంబర్ 13(నినాదం) :** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదిన పురస్కరించుకొని తెలంగాణ చౌక్లో బిసి సంఘం నాయకులు కేక్ కట్ చేసి ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో ఆర్ కృష్ణయ్య జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చారి మాట్లాడుతూ, కృష్ణయ్య గత 50 సంవత్సరాలుగా బీసీల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడుతున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో అమలవుతున్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఉదాహరణ,గత ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఐదు రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఫీజు రియంబర్స్మెంట్ స్కీమ్ ని తీసుకువచ్చిన ఘనత ఆర్.కృష్ణయ్య దని కొనియాడారు. ఎన్నో ఉద్యమాల ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి రెండు వేలకు పైగా జీవోలు సాధించిన ఘనత ఆయనకే సొంతం అన్నారు. నిత్యం పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే వ్యక్తి ఆర్ కృష్ణయ్య అని, భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్లు ఆయుఆరోగ్యాలతో ఉండాలని ప్రజలకి మరింత సేవలు అందించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గున్నాల కన్నాంబ, యూత్ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బెల్లం నరేందర్,జిల్లా కార్యదర్శి నరాల శ్రీకాంత్, సూరజ్, రవి కుమార్, అశ్విత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో కేంద్రం వాటా ప్రజలకు చెప్పాలే

**నిధులు కేంద్రం ఇస్తే పేరు మాత్రం రాష్ట్రానికా**
**బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణ చందర్**

**మహాముత్తారం, సెప్టెంబర్ 13(నినాదం):** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిలో కేంద్రం అందించే వాటాను ప్రజలకు చెప్పాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవిని సందర్శించిన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరీ చేస్తే రాష్ట్రం పేరు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల బాలికల విద్యను ప్రోత్సహించడానికి సర్వ శిక్షా అభియాన్ అమలు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమమని అన్నారు. దానికి సంబంధించిన మహాముత్తారం మండల కేంద్రంలో కేజీబీవీ స్కూల్ కొత్త భవనం నిర్మాణంలో బాగంగా 60శాతం కేంద్రం నిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని 40శాతం అనే విషయం అధికారులు తెలియదా అని ప్రశ్నించారు. ప్రోటోకాల్ కూడా పాటించకుడా కేంద్ర ప్రభుత్వాన్ని నరేంద్ర మోడీ పేరు కూడా శిలాపలకంపై పెట్టకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మోడల్ స్కూల్ బాలికల వసతి భవనం, బిసి హాస్టల్ నిర్మాణం, ప్రభుత్వం జూనియర్ కాలేజీ నిర్మాణాల గురించి మంత్రి నోట మాట ఎందుకు రాలేదన్నారు. సరైన ప్రోటోకాల్ లేకుండా ఎమ్మార్వోకు కుర్చీ వెయ్యకుండా నిలబెట్టారని, దీనికి సంబంధించిన అధికారులకు తెలియదా అని అన్నారు. ప్రభుత్వ భవనానికి కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీలు కట్టడం అధికారం దుర్వినియోగం కాదా అన్నారు. బీజేపీ నాయకులు విద్య వ్యవస్థ పై చేసిన ధర్నాలా వల్లనే మంత్రి పూర్తి స్థాయిలో నిర్మాణం కానీ భవనం ప్రారంభించడం హాస్యస్పదమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు డా రఫీ, జాడి రమేష్, మండల ఉపాధ్యక్షులు లింగమల్ల సదువులి రావు, కాల్వ పల్లి వెంకటేష్, యూత్ అధ్యక్షులు నవీన్ నాయక్, నాయకులు నరేష్, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**




**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 13 (నినాదం):** పురుషులతో పాటు, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ కాలనీ సమీపంలో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సమాఖ్య, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి పెట్రోల్ పంపు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుకొస్తున్నారని, తాను 2004 సంవత్సరంలో శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ఒక్కో గ్రామంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు 15 కోట్ల వరకు రుణాలు ఇప్పించడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం వంటివి ఉదాహరణగా చెప్పారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ ఆస్పత్రికి మంచి వైద్య సేవలు అందిస్తున్నదని, ఇటీవలే ఏ ఐ జి ఆసుపత్రి ప్రభుత్వ వైద్య కళాశాల తో పాటు, జిజిహెచ్ ను దత్తత తీసుకున్నదని అన్నారు. సెర్ప్ సి ఈ ఓ దివ్యా దేవరాజన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయ సంఘాలకు 20వేల కోట్ల రూపాయల రుణాలు ఇస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 30 కోట్ల ఆదాయం వస్తే నల్గొండ జిల్లాలో కోటి 40 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ధాన్యం కొనుగోలులో సైతం 80 కోట్ల రూపాయల ఆదాయాన్ని స్వయం సహాయక మహిళా సంఘాలు రాష్ట్రంలో ఆదాయం అర్జించారని, తెలిపారు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐ ఓ సి ఎల్ జనరల్ మేనేజర్ సుదీప్ .స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డీఆర్డీవీ పీడీ శేఖర్ రెడ్డి, రెవెన్యూ అదనపుకలెక్టర్. జె. శ్రీనివాస్, ఇన్చార్జి డీఆర్ఓ అశోక్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ,ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

# నీట్ పీజీలో రిత్విక్ రెడ్డికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన స్వప్న, భాస్కర్ రెడ్డి దంప తుల కుమారుడు డాక్టర్ రిత్విక్ రెడ్డికి నీట్ పీజీలో రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించారు. 2019 నీట్‌లో 430 ర్యాంకు సాధించి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ ఎయిమ్స్ లో ఎంబీబీఎస్ గ్రాడ్యు యేషన్ పూర్తి చేశారు. 2025 నీట్ పరీక్షకు సొంతంగా సన్నద్ధమై జాతీయ స్థాయిలో 684 మార్కులు సాధించి 16వ ర్యాంకు తెచ్చుకు న్నారు. కాగా నీట్ పీజీలో అర్హత సాధించిన 7179 మందితో కూడిన రాష్ట్ర పీజీ ర్యాంకర్ల జాబితాను కాళోజి యూని వర్సిటీ విడుదల చేసింది. ఇందులో సుర వరం రిత్విక్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించి వనపర్తి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తెచ్చారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకు సాధించిన రిత్విక్ రెడ్డిని పలువురు అభినందించారు

# రాజీమార్గంతో వివాదం లేని జీవితాలు గడుపాలే

**-ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్ రమేష్ బాబు**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాజీమార్గాన్ని ఎంచుకొని వివాదాలు లేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి. హెచ్. రమేష్ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న విషయాల్లో పంతాలకు పోయి గొడవలు పెట్టుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజి పడి కేసుల్లో నుండి బయటపడాలని తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ మాట్లాడుతూ క్షమా గుణాన్ని కలిగివుండడం గొప్ప విషయం అన్నారు. ప్రతిఒక్కరు సోదరభావంతో మెలగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్ , జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్ , లేబర్ కమీషనర్ వినోద , గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి , ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు , బెంచి మెంబర్లు ఎం.డి. లతీఫ్ , అబ్దుల్ కలాం , మంగళపల్లి రాజ్ కుమార్ , రావుల రమేష్ , కనపర్తి కవిత , మొయినుద్దీన్ , సంధ్య , నాగవత్ తిరుమల , పోలీసు అధికారులు పి.కుమార్, ఏ.నరేష్ కుమార్ , కర్నాకర్ రావు , వెంకటేశ్వర్లు , బ్యాంకు ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మందరగిరి ఆలయంలో గోకుల అష్టమి వేడుకలు

**మహాదేవపూర్ ఆగస్టు 13, (నినాదం):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మంధరగిరి వెంక టేశ్వర స్వామి ఆలయంలో సోమవారం గోకుల అష్టమి (శ్రీకృష్ణ) జన్మాష్టమి వేడు కలను నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి నవీన్ తెలిపా రు. ఆలయంలో సాయం కాలం నాలుగు గంటలకు శ్రీకృష్ణ జనన ము ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెల్లవారి మంగళవారం రాథోత్సవం బ్రాహ్మణపల్లి పురవీధుల గుండా మహాదేవపూర్ మండల కేంద్రంలో జరుగుతుందని ఉట్టి కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## బీఆర్ఎస్ నాయకుడికి నివాళులర్పించిన మాజీ మంత్రి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నినాదం)** వనపర్తి మండలం పెద్ద గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భోగం వెంకటస్వామి ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్డే బాలస్వామి భార్య వడ్డే లచ్చమ్మ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాజీ మంత్రి వెంట వనపర్తి మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, దేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, మాజీ సర్పంచ్ కొండన్న, లక్ష్మీకాంతరెడ్డి, తోక తిరుమలయ్య, అన్నమయ్య, శీను, చిరంజీవి, బి.రాములు, బాలస్వామి, వంశీ, బాలకృష్ణ, వెంకటయ్య, ఏం.రాములు, గ్రామ అధ్యక్షులు అశోక్, చోటు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఆలయంలో అడిషనల్ కలెక్టర్ దంపతుల పూజలు

**మహాదేవపూర్ సెప్టెంబర్ 13, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మర్యాదపూర్వక స్వాగతం పలికి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకం శుబానంద దేవి ఆలయంలో అర్చనలు చేశారు. అనంతరం ఆలయ కార్య నిర్వాహక అధికారి మహేష్ స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించగ, అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి మహాదాశీర్వాదాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహంలో సమావేశం



**మునుగోడు సెప్టెంబర్ 13 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలం కేంద్రంలోని, తెలంగాణ ప్రభుత్వ బాలికల వసతి గృహం లో హాస్టల్ వార్డెన్ లింగయ్య, బాలికల తల్లిదండ్రులు కలసి సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు విద్యార్థులకు తల్లిదండ్రులకు పలు సూచనలు వివరిం చారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇంటి వద్ద ఉండకుండా తెలంగాణ ప్రభుత్వం కల్పించినటువంటి వసతి గృహంలో ఉండి చక్కగా చదువుకోవాలని, విద్యార్థినిలు కరెంటు చదువుకుంటే వారి భవిష్యత్తు మారుతుందని తెలిపారు. విద్యార్థినుల తల్లిదండ్రులు, హాస్టల్ వార్డెన్ లింగయ్య పాల్గొన్నారు.

# సమస్యలు స్వయంగా తెలుసుకోవడానికే మార్నింగ్ వాక్

**మునుగోడు సెప్టెంబర్ 13 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గంలో నెలకొన్న సమ స్యలు స్వయంగా తెలుసుకోవడానికి, గ్రామాలలో మార్నింగ్ వాక్ కార్యక్రమం శ్రీకారం చుట్టారు మునుగోడు శాసన సభ్యులు, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. కార్యక్రమంలో గ్రామీణ సమస్యలే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పైన, విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి తెలుసుకునే వారు. నెలన్నర క్రితం మునుగోడు మండలం పలివెల గ్రామంలో మార్నింగ్ వాక్ చేస్తూ, ప్రభుత్వ పాఠశాలను సందర్శించినారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. బెంచీలు సరిగా లేవని విద్యార్థులు రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు... త్వరలోనే కొత్త బెంచీలు ఏర్పాటు చేస్తానని ఆ నిమిషమే హామీ ఇచ్చారు.. విద్యార్థులకు ఇచ్చిన హామీ ప్రకారం, తన సొంత ఖర్చు 7 లక్షల రూపాయల వ్యయంతో పలివెల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు సరిపడా 110 బెంచీలను ప్రత్యేకంగా తయారు చేయించి పాఠశాలలకు పంపించారు. కార్పొరేట్ పాఠశాలలో ఏ విధమైన డెస్క్ బెంచీలు ఉంటాయో వాటికి ఏ మాత్రం తీసిపోకుండా నాణ్యతలో రాజీ పడకుండా ప్రతి తరగతి గదికి డెస్క్ బెంచీలు అందచేశారు.. గతంలో తమ పాఠ్యపుస్తకాలను ఎక్కడపడితే అక్కడ వేయాల్సి వచ్చేదని, డెస్క్ బెంచీలు ఎమ్మెల్యే సార్ ఇచ్చిన తర్వాత కూర్చున్న ప్లేస్‌లోనే పాఠ్యపుస్తకాలను కూడా దాచుకునేలా బెంచిలు ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులు మురిసిపోతున్నారు.. విద్యార్థిని విద్యార్థులు కొత్తగా ఏర్పాటు చేసిన డెస్క్ బెంచ్ లపై క్రమశిక్షణతో కూర్చొని శ్రద్ధతో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను వింటూ సంతోషపడుతు న్నారు... రాజగోపాల్ రెడ్డి తన సొంత ఖర్చుతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పి స్తున్న తీరును చూసి కృతజ్ఞతలు చెబుతున్నారు.

## ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ సెప్టెంబర్ 13(నినాదం):** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ .కృష్ణయ్య జన్మదిన సందర్భంగా మిర్యాలగూడలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తిరుమలగిరి అశోక్, పగిడి జీడయ్య యాదవ్ లు మాట్లాడుతూ బీసీల కోసం 50 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలు ఒక పండుగ వాతావరణం లో జరుపుకుంటున్నాం అని అన్నారు బీసీల కోసం బీసీల విద్య ,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలందరూ ముందుండాలని అనేక పోరాటాలు చేసిన ఏకైక వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జక్క నాగేశ్వరరావు, వెంకటేష్ గౌడ్, గంగాధర్, నరేష్, శంకర్, ప్రసాద్, సతీష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నినాదం):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను అందించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శనివారం వనపర్తి మండలంలోని పెద్దగూడెం మహాత్మా జ్యోతిబాపూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ప్రిన్సిపాల్, సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వంట గది, నిల్వ గది పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. వంట గదిని, నిల్వ గదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. వంట చేసేవారు వంటకు ముందు చేతులను శుభ్రంగా కడుక్కొని వంటలు ప్రారంభించాలన్నారు. వంట సిబ్బందికి వైడల్ పరీక్షలు చేయించారా లేదా అని విచారించారు. కూరగాయలు, వంట నూనె నాణ్యత, బియ్యం సన్న రకమా కాదా అని స్వయంగా పరిశీలించారు. తాగునీటి సౌకర్యాలను తనిఖీ చేశారు. అనంతరం, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. డిసిఓ శ్రీవేణి, తహసీల్దార్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఫుడ్ సూపర్వైజర్ స్టెల్లా తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## రోడ్డుపై పారుతున్న వరద నీరు

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నినాదం) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట దగ్గర వరద నీరంతా బీటీ రోడ్డుపై పారుతుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మర్రికుంట చెరువు నుండి నీరంతా బీటీ రోడ్డుపై పారుతున్నది. దీంతో నిత్యం వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎంతోమంది వాహనదారులు కింద పడి గాయాల పాలయ్యారు. మర్రికుంట చెరువు నుండి కాలువ సక్రమంగా లేకపోవడంతో నీరంతా ప్రధాన బీటీ రహదారి పైకి వస్తున్నది. మూడు చోట్ల నీళ్లన్నీ రోడ్డుపై అడ్డంగా పారుతుండటంతో బీటీ రోడ్డు కోతకు గురయ్యే అవకాశం ఉంది. వనపర్తి జిల్లా కేంద్రం నుండి పెబ్బేరుకు వెళ్లే ప్రధాన రహదారి కావడం, కలెక్టర్, ఎస్పీ, ఇతర కార్యాలయాలకు ప్రజలు, వాహనదారులు వెళ్తుండడంతో సమస్య జటిలంగా మారింది. కలెక్టర్ స్పందించి మర్రికుంట దగ్గర రోడ్డుపై పారుతున్న నీటి సమస్య పై పరిష్కార మార్గం చూడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## స్వర్ణకారులను ఆర్థికంగా ఆదుకోవాలి

**-స్వర్ణకారుల పట్టణ అధ్యక్షుడు గన్నోజు మోహనాచారి**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నినాదం)** తెలంగాణ ప్రభుత్వం స్వర్ణకారుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని వనపర్తి స్వర్ణకారుల సంఘం పట్టణ అధ్యక్షుడు గన్నోజు మోహనాచారి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ బంగారు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, స్వర్ణకారుల చేతుల్లో పనిలేకుండా పోయిందని, కార్పొరేట్ కంపెనీల పోటీకి స్థానిక స్వర్ణకారుల జీవనం కష్టతరం అయిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి అభరణాల తయారీ, అమ్మకాల వల్ల స్థానిక స్వర్ణకారులకు పని లేకుండా పోయి చాలా మంది కూలీ పనులకు వెళు తున్నారని, కొందరు స్వర్ణకారులు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. స్వర్ణకారుల జీవనోపాధి కోసం ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, వనపర్తి పట్టణంలో వృత్తి నైపుణ్యం కలిగిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు.

## బాల్య వివాహలతో బాలికలు విద్యను కోల్పోతారు..!

**-రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (నినాదం) :** బాల్యవివాహాలతో బాలికలు విద్యను కోల్పోతారని, చదువు, హక్కులు తెలుసుకొనే సామర్థ్యం వారిలో తగ్గిపోతుందని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో యాక్సిస్ టు జస్టిస్ ప్రోగ్రాంలో భాగంగా బాల్య వివాహాలపై హిందూ మత పూజారుల దగ్గర, దేవాలయాల్లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ వరల్డ్ తరపున బాల్య వివాహాలను నిరోధించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. పెండ్లి అయిన అమ్మాయికి ఇంటి పనులతో పాటు భర్త, వారి కుటుంబ బాధ్యతలు పెరగడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుందని, చిన్న వయసులోనే సమస్యల వలయంలో చిక్కుకుంటుందని గుర్తు చేశారు. చిన్న వయసులో గర్భం ధరించినప్పుడు అమ్మాయి శరీరం పూర్తిగా అభివృద్ధి చెందకపోవడంతో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రాణాలకు ముప్పు ఏర్పడే పరిస్థితులు ఏర్పడతాయని చెప్పారు. బాల్య వివాహాలను ప్రతి ఒక్కరు అడ్డుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని, బాల్యవివాహాలు చేయకుండా వారిని చైతన్యం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. బాల్య వివాహం ఓ చిన్నారి భవిష్యత్తును నాశనం చేస్తుందే తప్ప ఎటువంటి లబ్ధి చేకూరదని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా బాల్య వివాహం అనే సమస్య అందరినీ పట్టిపీడిస్తుందని, ప్రతి నెల బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. చిన్న వయసులో బాల్య వివాహం చేస్తే అమ్మాయి సమస్యలు భరించే పరిస్థితిలో ఉండక అనేక రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. కులం, మతంతో సంబంధం లేకుండా యువకులు, చైతన్యవంతులు, ప్రభుత్వాలు, అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా బాల్య వివాహాలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏ టు జె ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎడ్విన్ థామస్, సోషల్ మొబిలైజర్స్ కన్నన్ కుమార్, రాజశేఖర్, ముబీన్, దివ్య తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ మండల కమిటీ ఎన్నిక

**మహాముత్తారం, సెప్టెంబర్ 13(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో బారతీయ జనతా పార్టీ మండల కమిటిని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మహాముత్తారం బీజేపీ మండల కార్యదర్శులను ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శులుగా బానోత్ సిల్వ రాజ్, దాసరి కిషోర్, కల్వచర్ల నరేష్, ఐత అనిల్ రెడ్డి లను, మండల కోశాధికారి అజ్మీరా నితిన్ నాయక్‌ను ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ ప్రకటనలో తెలిపారు.

# నకిలీ పురుగుమందులతో రైతులకు పంట నష్టం

**నల్లబెల్లి మండలంలో రాస్తారోకో**

**నల్లబెల్లి సెప్టెంబర్ 13 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో నకిలీ పురుగు మందుల విక్రయం రైతుకు తీవ్ర నష్టం కలిగించింది. ఈ సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు విద్యార్థి సంఘాలు రాస్తారోకో నిర్వహించారు. నందిగామ గ్రామానికి చెందిన రైతు ఇస్లావత్ రాజ్ కుమార్ తన మూడు ఎకరాల వరి పొలంలో కలుపు నివారణ కోసం స్థానిక ఖాజా మైనుద్దీన్ ఫర్టిలైజర్ షాపులో మందు కొనుగోలు చేశాడు. ఆయన కోరిన నామినీ గోల్డ్ బదులుగా షాప్ యజమాని విన్ సూపర్ మందు బాగా పనిచేస్తుందని నమ్మబలికి రూ.1700కు విక్రయించాడు. అయితే, ఆ మందు పిచికారీ చేసిన తరువాత వరి పంట ఎండిపోయింది. పంట నష్టం తెలిసిన తర్వాత షాప్ యజమాని, కంపెనీ ప్రతినిధులు రైతు ఇంటికి వెళ్లి పరిహారం ఇస్తామని హామీ ఇచ్చి, ఈ విషయాన్ని బయటకు చెప్పవద్దని కోరారు. కానీ 20 రోజులు గడిచినా ఎటువంటి పరిహారం అందకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నల్లబెల్లి మండల కేంద్రంలో రైతులు రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ వెంటనే స్పందించి ఫర్టిలైజర్ షాప్‌ను సీజ్ చేసి, యజమాని పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రైతు ఇస్లావత్ రాజ్ కుమార్ మాట్లాడుతూ, నా పంట నష్టం మరే ఏ రైతుకు జర కూడదు నకిలీ మందులు విక్రయించే షాప్ యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరాడు. ఈ నిరసనలో విద్యార్థి సంఘం నాయకుడు బోట్ల నరేష్, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. రాస్తారోకో కారణంగా వాహనాల రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది.

## బాధితుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**మల్హర్ సెప్టెంబర్ 13 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని కేసరపు సమ్మయ్య, ఆకుల పెద్ద పోచాలు, కోట మణి లు ఇటీవల మరణించగా కుటుంబాలను పరామర్శించినా పుట్ట మధుకర్, అధైర్య పడవద్దు పార్టీ అండగా ఉంటుందన్నారు. మల్లారం గ్రామంలో కోరుగంటి. ప్రశాంత్ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని అతని చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు అతని కుటుంబాన్ని పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, నాయకులు,కార్యకర్తలు, వార్డ్ మెంబర్, యూత్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవతోనే మంచి గుర్తింపు

### -అవార్డు గ్రహీతకు మాజీ ఎమ్మెల్యే సన్మానం

మంథని సెప్టెంబర్ 13 (నినాదం): విద్యార్థులకు మంచి విద్యా బోధన అందిస్తూ వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడంలో సేవలు అందించే వారికే మంచి గుర్తింపు లభిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై అవార్డు అందుకున్న మంథనికి చెందిన గిల్ల భరత్ రెడ్డిని శనివారం మంథనిలోని ఆయన నివాసంలో కలిసి శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం మంథనికే గర్వకారణమన్నారు. అంకితభావంతో పని చేస్తూ విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలు వేయాలని ఆయన ఆకాంక్షించారు.

## మండలంలో ఓపెన్ యూనివర్సిటీ మంజూరు

ధర్మారం సెప్టెంబర్ 13 ( నినాదం ): మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం సాధన డిగ్రీ కళాశాలకు కేటాయించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎంబటి తిరుపతి తెలిపారు ఇట్టి అవకాశాన్ని మండల లోని విద్యార్థిని విద్యార్థులు చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న యువతీ యువకులు వినియోగించు కోవాలని ఆయన కోరారు.

## 'సేవా పక్వాడ'ను జయప్రదం చేయాలి

### -కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్‌కుమార్

సుల్తానాబాద్, సెప్టెంబర్ 13(నినాదం): సేవా పక్వాడా కార్యక్రమాన్ని విజయవంతం చే యాలి అని సేవా పక్వాడ జిల్లా కో కన్వీనర్ మిట్ట పల్లి ప్రవీణ్ కుమార్ బిజెపి శ్రేణులకు పిలుపు ని చ్చారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరక మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన సేవా పక్వాడా జిల్లా కో కన్వీ నర్ మిట్టపల్లి ప్రవీణ్,మండల కన్వీనర్ అన్వేష్ ల ఆధ్వర్యంలో మండల సేవ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి హాజరై మాట్లాడుతూ, భారత ప్రధాని నరేంద్ర మోదీ జ న్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుం డి అక్టోబర్ 2 వరకు సేవ పక్వాడ అను నినాదం తో సేవే లక్ష్యంగా వివిధ సేవ కార్యక్రమాలను చే యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజే పీ సీనియర్ నాయకులు కడారి అశోక్ రావు, సౌద రి మహేందర్ యాదవ్,కొమ్ము తిరుపతి, రఘుప తి రావు,చాతరాజు రమేష్,ప్రధాన కార్యదర్శులు కొల్లూరి సంతోష్,కోట నాగేశ్వర్,సేవ పక్షం కో కన్వీ నర్లు సంతోష్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,నాయకులు మ ల్కా భాగ్యలక్ష్మి పెర్క రమేష్ ఎగురం రామస్వా మీ,వడ్లకొండ మహేష్ గౌడ్,పాసిడ్ల రాజు,శేఖర్ మాస్టర్,శశి వర్ధన్ గౌడ్,నల్లవేల్లి శంకర్,వేణు, లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### సాధన డిగ్రీ, వివేకానంద విద్యాసంస్థల అధినేతలు

### ఘనంగా ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్

సుల్తానాబాద్, సెప్టెంబర్ 13(నినాదం): విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చే రుకోవాలని సాధన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎర్రంశెట్టి మునిం దర్, వివేకానంద విద్యాసంస్థల డైరెక్టర్ ఉమారాణి, రవీందర్, ప్రిన్సిపల్ సుజాత, డిగ్రీ కళా శాల ప్రిన్సిపల్ వేముల కిరణ్ లు విద్యా ర్థులకు పిలుపునిచ్చారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సాధన డిగ్రీ కళాశాల, వివేకా నంద జూనియర్ కళాశాల మొదటి సంవత్సరపు విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలుకుతూ ప్రె షర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. వివేకానంద,సాధన డిగ్రీ,వివేకానంద విద్య సంస్థల డైరెక్టర్ ఉమారాణి, రవీందర్, పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత,సాధన కళాశాల ప్రిన్సిపా ల్ వేముల కిరణ్ పాల్గొన్నారు.

# తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు పనులు ప్రారంభించకుంటే పోటీచెయ్యను

### ఎమ్మెల్సీ దండే విఠల్

కాగజ్‌నగర్ (నినాదం) : సిర్పూర్ నియోజక వర్గంలోని తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు పనులను ప్రారంభించ కుంటే 2028 ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటు అడగనని ఎమ్మెల్సీ దండవిఠల్ అన్నారు దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చేతులమీదుగా ప్రారంభమైనా అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి గా నామకరణం చేయడం జరిగింది తుమ్మిడి హెట్టి ప్రాజెక్టును తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించుకోబోతున్నామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లక్ష ఎకరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందుతుందని దిగువకు వచ్చే నీటి ద్వారా ఖర్చు తగ్గుతుందని కేవలం కమిషన్ల కోసమే కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని ఎమ్మెల్సీదండే విఠల్ ధ్వజమెత్తారు ప్రాజెక్టు పనులు మొదలు కాకపోతే వచ్చే శాసనసభ ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేయనని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు కొనసాగుతుంది సిర్పూర్ నియోజకవర్గం లోని మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో కౌటల మండలంలోని గుండాయిపేట, బాలేపల్లి, పాలేపల్లి, వాయిగాం,తాటిపల్లి, మొగడ్ దఘాడ్, ముత్యంపేట్ గ్రామాలకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన మాజీ సర్పంచ్‌లు మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు మెంబర్లు,గ్రామాల యువకులు నేడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గుండాయిపేట మాజీ సర్పంచ్ యశ్వంత్, తాటిపల్లి మాజీ ఎంపీటీసీలు, గొడే హనుమంత్, వాడుకర్ దిలీప్, రామదాసు మ సుమారు 300 మంది యువకులు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరికయ్యారు. ఈ కార్యక్రమంలో కౌటల మండల నాయకులు బెజ్జూర్ చింతలమానేపల్లి మండల నాయకులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గణపతి మాజీ ఎంపీపీ డబ్బులు నానయ్య సంజయ్ రాకూర్ సింగ్ రాజా ప్రతాప్ పాలేపల్లి సోషం రాచకొండ శ్రీ వర్దన్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం

హుజూర్ నగర్,సెప్టెంబర్ 13( నినాదం ): డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని ప్రభుత్వ ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి ఎస్సీ బాలుర హాస్టల్లో విద్యార్థులకు గంజాయి డ్రగ్స్ పొగాకు మత్తు పదార్థాల పై విచిత్ర వేషధారణలో ప్రచారం నిర్వహించారు. గంజాయి,మత్తు పదార్థాల వినియోగానికి విద్యార్థులు దూరంగా ఉండాలని ఏట్టి పరిస్థితుల్లోనూ అలవాటు పడకూడద న్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. నో డ్రగ్స్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ ఫ్లెక్సీతో విచిత్ర వేషధారణలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వరప్రసాద్, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

### పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్‌కుమార్

సుల్తానాబాద్, సెప్టెంబర్ 13(నినాదం): తెలంగాణ ఫోటోవీడియోగ్రాఫర్స్సంక్షేమ సంఘం, ఫోటో టెక్, ఎడిట్ పాయింట్ వారు సంయుక్తంగా ఈనెల 19, 20, 21 తేదీలలో హైదరాబాదులోని ఓం కన్వెన్షన్ హాల్ ,నార్సింగ్ లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పోను విజయవంతం చేయాలని,ఫోటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం సుల్తానాబాద్ మం డల కేంద్రంలో సుల్తానాబాద్ మండల ఫోటో వీడి యోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో ట్రే డ్ ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్,జిల్లా కోశా ధికారి అల్లం సతీష్ లు మాట్లాడుతూ ఫోటో,వీడి యోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకు నేందుకు ఫోటో ట్రేడ్ ఎక్స్పోలు ఉపయోగ పడతా యని అన్నారు. ఈ ట్రేడ్ ఎక్స్పోలో ఫోటోగ్రఫీకి సం బంధించిన నూతన కెమెరాలు, ప్రింటింగ్, ఫోటో గ్రఫీ అనుబంధ రంగాలలో రాబోయే నూతన టె క్నాలజీ ని తెలుసుకోవడానికి ఉపయోగపడతా యని అన్నారు. జిల్లాలోని ఫోటో, వీడియోగ్రాఫర్లు ఫోటో ట్రేడ్ ఎక్స్ పో కు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి

చెన్నూర్ సెప్టెంబర్ 13(నినాదం): మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని 14వ వార్డులో అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి శంకుస్థాపన చేసిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సుమారు పది లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఈరోజు 14వ వార్డులో అభివృద్ధి పనులకు ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగింది. దసరా తరువాత కోటి రూపాయల నిధులతో ఈ వార్డులో అనేక అభివృద్ధి పనులను చేపడతాం. చెన్నూర్ నియోజకవర్గంలో 100కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం బలోపేతానికి కృషి

### ప్రధాన కార్యదర్శిగా బాదం వాణి

సుల్తానాబాద్, సెప్టెంబర్ 13(నినాదం): పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం బలోపే తానికి కృషి చేస్తానని నూతనంగాఎన్నికైన ప్రధా న కార్యదర్శి బాదం వాణి హామీ ఇచ్చారు. సుల్తా నాబాద్ మండల కేంద్రానికి చెందిన బాదం వాణి పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్య దర్శిగా నియామకం పట్ల పలువురు ఆర్యవైశ్య శ్రే ణులు, మహిళలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాదం వాణి మాట్లాడుతూ, తన నియమానికి సహకరించిన జిల్లా ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి తో పాటు జిల్లా ఆర్యవైశ్య సం ఘం శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### సుల్తాన్ అహ్మద్ జ్ఞాపకార్థం

## ఈద్గాలో సుల్తాన్ బజార్ కాంప్లెక్స్

చెన్నూరు సెప్టెంబర్ 13 (నినాదం) : చెన్నూరు పట్టణంలోని ఈద్గా లో గత 10. సంవత్సరాల నుండి ఎంతకు ఎండుతూ వానకు తడుస్తూ రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలకు అండగా నిలుస్తూ ఉన్న పరిస్థితుల్లో చూడలేక పేద ప్రజల కోసం, వారికి ఉపాధి కలిగించాలని మరియు ఈ కాంప్లెక్స్ నుండి వచ్చే నిధులు చెన్నూర్ పట్టణం లో ఉన్న అన్ని మస్జిద్ లా మెంటనెన్స్ కొరకు ఒక మంచి ఆలోచనతో బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ సుల్తాన్ అహ్మద్ తనయుడు జుల్ఫికర్ అహ్మద్ చెన్నూర్ పట్టణంలోని ఈద్గా వద్ద షట్టర్లు తయారుచేసి పదిమందికి ఉపాధి కల్పించాలని సంకల్పంతో వారి తండ్రి స్వర్గీయ సుల్తాన్ అహ్మద్ గారి పేరుతో సుల్తాన్ బజార్ పనులను శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో చెన్నూర్ మైనారిటీ మత పెద్దల మైనారిటీ యూత్ పట్టణ ప్రజలు కాంప్లెక్స్ భూమి పూజ లో పాల్గొన్నారు.

## చెన్నూరు లో నేషనల్ లోక్ ఆదాలత్

చెన్నూరు సెప్టెంబర్ 13 (నినాదం) : చెన్నూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో జడ్జి పర్వతపు రవి ఆధ్వర్యంలో నేషనల్ లోక్ ఆదాలత్ నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో మొత్తం కేసులు 1050 కాగా అందులో డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు -938 అమౌంట్ 5,23,650/- మరియు బ్యాంక్ కేసులు- 42 అమౌంట్ 20,88,783/- పరిస్కారమయ్యాయి. అలాగే 39 క్రిమినల్ కేసులు 2 సివిల్ కేసులు రాజి పడడం జరిగాయి ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్, పోలీసులు బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మునుగోడు సెప్టెంబర్ 13 (నినాదం): స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో తమ వంతు పేద కుటుంబాలకు, ఆర్థిక సాయం అందించిన్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టి కోటి శేఖర్. కోతులారం గ్రామ నివాసి ఏపూరి ఎల్లమ్మ తేది:11-09-2025 గురువారం రోజు స్వర్గస్తులయ్యారు అట్టి విషయం విషయం తెలుసుకున్న, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టికోటి శేఖర్ తమ వంతు వారి కుటుంబానికి రూ.5,000/- మరిము ఒక్క క్వింటాల్ బియ్యం అందచేసారు. వారితోపాటు గ్రామ ల్లో ఉన్న, కాంగ్రెస్ పార్టీ నాయకుడు. జాల జంగయ్య వారి కుటుంబానికి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో, గ్రామ శాఖ అధ్యక్షులు. ఏపూరి యాదయ్య, కొండూరి నరసింహ, జాజుల మల్లేష్, ఏపూరి గండయ్య, ఏపూరి లచ్చయ్య, నల్లవెల్లి కృష్ణయ్య, ఏర్పుల అంజయ్య, జాల యాదగిరి, జాల బచ్చి ప్రసాద్, కర్నాటి వెంకటేష్, జాజుల వెంకటేష్ దేవి (జెవి) ఏపూరి వీరేందర్, ఏపూరి రమేష్, ఏపూరి వీరయ్య, ఏపూరి కిరణ్ మరియు యూత్ కాంగ్రెస్ సైన్యం అలాగే గ్రామ పెద్దలు పాల్గొని వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించారు. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుని వేడుకున్నారు.

## కరెంటు షాక్‌తో ఎద్దు మృతి

మునుగోడు సెప్టెంబర్ 13 (నినాదం) మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడ మండలం. రాం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన, బేత లక్ష్మయ్య ఎద్దు పని నిమిత్తం అబ్బనగోని వెంకటయ్య తోటలో మేత మేస్తుండగా, ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మృతి చెందడం జరిగింది. సుమారు ఎద్దు విలువ 80.000 ఉంటుందని దీనికి విద్యుత్ అధికారులు నిర్లక్ష్యమే కారణమని, అందువలన ఆ ఎద్దు చనిపోవడం జరిగిందని ఆవేదం వ్యక్తం చేశారు. నాపై దయ ఉంచి ప్రభుత్వం నన్ను ఆదుకోవాలని, కోరారు.

## కలిసి ఉంటేనే కలదు సుఖం... రాజీ మార్గమే ఉత్తమం

### జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్

సుల్తానాబాద్, సెప్టెంబర్ 13 (నినాదం): రాజ్ మార్గాన్ని పెంచుకొని వివాదాలు లేని జీవి తాలను గడపాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. లోక్ అదాలత్లతో ఇరువర్గా లకు సత్వర న్యాయం అందుతుందని సూచించారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ను పురస్కరించుకుని మండల న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వ ర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు అవరణలో లోక్అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో ఇరు వర్గాల రాజీ కుదుర్చుకుని కేసులను పరిష్కరించుకోవచ్చని, తద్వారా ఇరు వర్గాలకు సమన్యాయం అందుతుం దని అన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల భవిష్యత్తు కోల్పోతారని,వ్యయ్య ప్రయాసలకు గురికాకుండా ఉండేందుకు లోక్ అదాలత్లలో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సివిల్ కేసులకు సంబంధించిన 450 కేసులు పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యద ర్శి బోయిని భూమయ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య,లోక్ అదాలత్ సభ్యులు మా దూరి ఆంజనే యులు, చీకటి సంతోష్ కుమార్, న్యాయవాదులు పడాల శ్రీరాములు, వోడ్నాల ర వీందర్, జోగుల రమేష్, అవునూరి సత్యనారా యణ, ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, మల్యాల కరుణాకర్, స్నేహ, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ కేంద్రాల ఆకస్మిక తనిఖీలు

### -జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు

కాగజ్ నగర్ నినాదం : కాగజ్ నగర్ మండలంలోని యూరియా పంపిణీ చేస్తున్న కేంద్రాన్ని కొమురం భీమ్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు, ఎ డి ఎ మనోహర్ తో కలసి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా యూరియా పంపిణీ ఎలా జరుగుతుంది అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు యూరియా కోసం ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈరోజు 60 టన్నుల యూరియా నీ పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు. సోమవారం రోజున 60 టన్నుల యూరియా నీ జంబుగా రైతు వేదిక లో 40 టన్నుల యూరియా నీ సొసైటీ ద్వారా పంపిణీ చేయడానికి సిద్ధంగా వ్యవసాయ శాఖ వారు ఉన్నారు అని రైతులకి తెలియజేశారు. రైతు సోదరులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుగా టోకెన్లు ఇచ్చి పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి రైతు నానో యూరియా పైన దృష్టి సారించాలి కోరారు. ఎలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ శాఖ వారినీ సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఈ ఓ లు సృజన, శైలేష్, శ్రీనివాస్, సీఈఓ సతీష్, రైతులు పాల్గొన్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 13 (నినాదం): ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలో గల ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరికిపండ్ల నరహరి ఐ.ఎ.ఎస్. నిర్మించిన ఆలయ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఆలయ ఫౌండేషన్, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే తపనతో ఆలయ ఫౌండేషన్ వారు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మానవ శరీరంలో అన్ని అవయవాలలో కంటే చూపు చాలా ముఖ్యమని, కంటి చూపు సరిగా ఉంటే మనిషి తన పని తాను చేసుకోగలడని తెలిపారు. ఈ ప్రాంతంలో కంటి శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, ఆలయ ఫౌండేషన్ స్థాపకులకు ధన్యవాదాలు తెలిపారు. 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని, త్వరలో తిర్యాణి మండలంలో కంటి పరీక్ష వైద్య శిబిరం నిర్వహించేందుకు ముందుకు రావడం సంతోషమని తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై జాగ్రత్త తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. నివాస ప్రాంతాలలో ఉన్న పాత వస్తువులను తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలను అరికట్టవచ్చని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు పరికిపండ్ల రాము, శోభన్ బాబు, మిట్టపల్లి రాజేందర్, ప్రజా ప్రతినిధులు అజ్మీర శ్యామ్ నాయక్, వైద్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామంలో విషాదం

### -క్షణాల్లోనే ఆగిపోయిన నలుగురి ఊపిరి

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 13 (నినాదం): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని దాబా గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చికి వాగు నీటి కుంటలో అదే గ్రామానికి చెందిన మొహరే నిర్మల (30), మొహరే గణేష్ (12), వాడై మహేశ్వరి (10), అదే శశికళ (10) దుర్మరణం చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామ శివారులోని చికి వాగు నీటికుంటలో యూరియా బస్తాలు కడుగుతుండగా కొట్టుకుపోయింది. ఓ ఖాళీ బస్తా నీటి లో కొట్టుకుపోయింది. ఆ బస్తాను తెచ్చేందుకు మొహరే గణేష్ నీటిగుంటలోకి దిగగా నీటి లోతు ప్రవాహం అధికంగా ఉండటంలో గల్లంతయ్యాడు. అది గమనించిన తల్లి మొహరే నిర్మల కాపాడేందుకు వెళ్లగా..ఆమె వెంట శశికళ, మహేశ్వరి నీటిలో గల్లంతయ్యారు. ఒడ్డున ఉన్న మరో అమ్మాయి గమనించి పరుగున వెళ్లి గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా వారిని వెలికితీశారు.

## పీహెచ్‌డీ పొందిన జావిద్‌ను సన్మానించిన ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజషన్



మిర్యాలగూడ సెప్టెంబర్ 13 (నినాదం) :వేములపల్లి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ షేక్ జావిద్ ఉస్మానియా యూనివర్సిటీ ఓరియంటల్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగులో ముస్లింవాద సాహిత్యం- సామాజిక వాస్తవికత అనే అంశంపై పీహెచ్ డి పూర్తి చేసి ఈ నెల 11న ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం నుంచి పీహెచ్ డి పట్టా అందుకున్న సందర్భంగా మిర్యాలగూడ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మస్జిద్ సరాయే మీరాలంలో పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. డ్రై ఫ్రూట్స్, స్వీట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజషన్ బాధ్యులు ఖాజా హామీదుద్దీన్, ఎండి. అస్లాం, ఎండి. అయూబ్, ఎండి.నాహిద్ లు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం, పట్టణంలోనే ముస్లిం యువకుడు ముస్లింవాద సాహిత్యం-సామాజిక వాస్తవికత అనే అంశంపై పరిశోధనాత్మక థీసిస్ సమర్పించి తొలి సారి డాక్టర్ ఆఫ్ ఫిలోసోఫీ (పి.హెచ్.డి) పట్టా పొందడం అభినందనీయమని అన్నారు. పరిశోధనాత్మక వ్యాసం రాసినందుకు ఆయనను పలువురు సన్మానించారు. రాబోయే రోజులలో డాక్టర్ షేక్ జావిద్ ఉన్నత శిఖరాలకు ఎదిగి, పేద పిల్లల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు జహంగిర్ అలీ, ఎం.ఎ.మన్నాన్, కైసర్, ఎండి.జానీ, పర్వేజ్, అజీముద్దీన్, నవాజ్, నజీర్, మౌజన్ మహిమూద్ అలీ, ఆరిఫ్ అలీ, ముజీబ్, మొయిద్, జుబేర్, అబ్బాస్, రజాఖాద్రి, సలాఖాద్రి, పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా రూ.232 కోట్ల పోలీసు క్వార్టర్స్ నిర్మాణం

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్ 13(నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా 232 కోట్ల రూపాయలతో పోలీసు అధికారులు, సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణం చేపట్టడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ లో నిర్మించిన ఏ ఆర్ డి ఎస్ పి రెసిడెన్సి క్వార్టర్స్ , సీఐ,ఎస్ఐ క్వార్టర్లను, శిశువిహార్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శిథిలావస్థలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది క్వార్టర్స్ ను తొలగించి వాటి స్థానంలో కొత్త క్వార్టర్లను నిర్మిస్తున్నామని, ఇంకా ఎక్కడైనా ఇలాంటి స్థితిలో క్వార్టర్స్ ఉన్నట్లయితే గుర్తించి వాటిని స్థానంలో కొత్త వాటిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి రమేష్ రెడ్డిని ఆదేశించారు. నల్గొండ జిల్లా డీఎస్పీ కార్యాలయం 50 సంవత్సరాల క్రితం నిర్మించినది అయినందున త్వరలోనే ఈ కార్యాలయాన్ని కూలగొట్టి దాని స్థానంలో కొత్తది మంజూరు చేయిస్తామని చేస్తామన్నారు. ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్లు మత్తుపదార్థాల నివారణకు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఐ జి ఇక్బాల్ , ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం, స్థానిక సం స్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఏ సి పి మౌనిక, ఇతర పోలీసు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# హిందీ దివస్ సంస్కృతి, ఐక్యతలకు ప్రతీక

**సర్వజ్ఞ స్కూల్ ఛైర్మన్ ఆర్.వీ.నాగేంద్ర కుమార్**

**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 13 (నినాదం):** ఖమ్మం నగరంలోని సర్వజ్ఞ పాఠశాలలో శనివారం హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో హిందీ భాషపై అవగాహన, ఆసక్తి పెంచేందుకు వక్తృత్వ పోటీలు, క్విజ్, వ్యాసరచన వంటి పలు పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, హిందీ కేవలం భాష మాత్రమే కాక, దేశ జాతీయ ఐక్యతకు, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ సభ 1949 సెప్టెంబర్ 14న హిందీని అధికార భాషగా గుర్తించిందని, ఈ నిర్ణయం సుదీర్ఘ చర్చల అనంతరం ఏకాభిప్రాయంతో తీసుకున్న చారిత్రక నిర్ణయం అని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ వంటి మహనీయులు హిందీని దేశ రాజభాషగా చేయాలని కోరిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. రాజ్యాంగంలోని అధికరణం 343(1) ప్రకారం దేవనాగరి లిపిలోని హిందీని అధికార భాషగా గుర్తించడం ద్వారా దాని ప్రాధాన్యం మరింత పెరిగిందని వివరించారు. ఇక 2025 హిందీ దివస్ జాతీయ థీమ్ హిందీ జాతీయ ఐక్యత అని, హిందీ భాష దేశాన్ని ఏకం చేయడంలో, భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. హిందీ నేర్చుకోవడం వల్ల ఉద్యోగ అవకాశాలు, సాంస్కృతిక అనుసంధానం, జ్ఞానాభివృద్ధి వంటి అనేక లాభాలు ఉంటాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# రాజీమార్గమే.. రాజమార్గం

**మంథనిలో పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి (డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి) సునిత కుంచాల**

**మంథని సెప్టెంబర్ 13( నినాదం) :** సుప్రీంకోర్టు ఆదేశానుసారం లోక్ అదాలత్ లో కక్షిదారులు రాజీమార్గమే, రాజమార్గమని ఇరువురు గెలుపుకు నాంది పలుకుతుందని పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునిత కుంచాల అన్నారు. శనివారం మంథని పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జీ కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. లోక్ అదాలతో కక్షిదారులు ఇరు వురు స్నేహపూర్వ వాతావరణముతో కలుసుకొని, కోపాలు, భావోద్వేగా లేకుండా, డబ్బులు, సమయం వృధా కాకుండా వారి సమస్యలను పరిష్కరించుకోవడం ఇరువురి కి సంతోషకరణమన్నారు. కక్షి దారులు రాజీమార్గంలో వచ్చినట్లయితే, ఒక ప్రక్క కోర్టుకు, సమయం కూడా వృధా కాదని, ఇతర అత్యవసర కేసులో పరిష్కరించుటకు, సమయం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కక్షి దారులు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియరు సివిల్ జడ్జి వి. భవాని, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ ఎ.సుదారాణి,ద్వితీయ శ్రేణి న్యాయాదికారిణి అనురాధ ,రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, అసోసియేషన్ అధ్యక్షుడు హరి బాబు,తహసీల్దార్ కుమార స్వామి న్యాయవాదులు,వివిధ బ్యాంకుల అధికారులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ ఆశయం : ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, సెప్టెంబర్ 13(నినాదం):** పేద ప్రజలకు అండగా ఉంటూ నిత్యం వారి సమస్యలను పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. మండల పరిధి గండుగులపల్లి అయన క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి ద్వారా మంజూరైనా 9 లక్షల 23 వేల రూపాయల విలువైన చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పథకం పేద ప్రజలకు ఆపద సమయంలో అండగా నిలుస్తుందని అన్నారు. నా నియోజకవర్గంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ప్రతి పేదవాడి కళ్లలో ఆనందం చూడడమే నా లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ వాసం రాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, చిన్నంశెట్టి యుగంధర్, కక్కిరాల రమేష్, కాసాని నాగప్రసాద్, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, దొడ్డా భాస్కరరావు, వాసం శ్రీను, అన్నవరపు నాగేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం మనిషి జీవితానికి ఆధారం

**పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** క్రమశిక్షణ అనేది లక్ష్యాలను సాధించడానికి ఒక మార్గం అయితే, ఆరోగ్యం అనేది మనిషి జీవితానికి ఆధారం, దానిని కాపాడుకోవడానికి ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తాలోనీ గుడ్ విల్ హోటల్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన బెల్ ఫిట్నెస్ స్టూడియోని పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిధిగా పాల్గొని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జగద్గిరిగుట్ట సీఐ నరసింహలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ ఫిట్నెస్ స్టూడియోను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని, అన్నారు. ఈ సందర్భంగా బెల్ ఫిట్నెస్ స్టూడియో యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో వ్యాయామం కేవలం శారీరక దారుఢ్యం కొరకే కాకుండా మనిషి ఆరోగ్యానికి ఎంతైనా అవసరమాని అన్నారు. ప్రతి మనిషి కూడా ప్రతిరోజు ఒక గంట వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటాడన్నారు. క్రమశిక్షణ ఆరోగ్యం ఉన్న మనిషి సూపర్ సక్సెస్ అవుతాడు అనడంలో ఏలాంటి సందేహం లేదని తెలియచేసారు. ఫిట్నెస్ స్టూడియో యజమాని ఆఫీజ్ పటేల్ మాట్లాడుతూ 3000 స్క్వేర్ ఫీట్లలో ఇంపోర్టెడ్ ఎక్విప్మెంట్తో ఫిట్నెస్ స్టూడియోను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు తమ స్టూడియోని సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, ఫిట్నెస్ స్టూడియో యాజమాన్య కుటుంబ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అపోలో రీచ్ హాస్పిటల్స్‌లో ప్రపంచ సెప్సిస్ దినోత్సవం అవగాహన కార్యక్రమం

**కరీంనగర్, సెప్టెంబర్:13(నినాదం) :** ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్సిస్ కారణంగా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రపంచ సెప్సిస్ దినోత్సవం సందర్భంగా సీనియర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ తిరునాధర్, డాక్టర్ సంతోష్ దంగేటి కార్డియో తురాసిక్, వాస్క్యూలర్ సర్జన్ సెప్సిస్‌పై అవగాహన పెంచడం అత్యంత అవసరమని తెలిపారు. శరీరంలో ఇన్ఫెక్షన్ ఎక్కువయ్యి రక్తంలో వ్యాపించడం వలన శరీరంలోని అవయవాలు సరిగా పనిచేయకపోవడం సెప్సిస్ అని, ఇది అత్యవసర వైద్య పరిస్థితి అని తెలియజేశారు.

**సెప్సిస్ ప్రధాన లక్షణాలు..**

అధిక జ్వరం లేదా చల్లర్లు,శ్వాసలో ఇబ్బంది, గుండె వేగం పెరగడం,గందరగోళం లేదా అయోమయం. ఎలాంటి ఇన్ఫెక్షన్ వచ్చిన వెంటనే సరైన వైద్య చికిత్స తీసుకోవాలి అని తెలియజేశారు,పరిశుభ్రత పాటించడం, వ్యాధినిరోధక టీకాలు వేయించుకోవడం అత్యంత ముఖ్యం అని వైద్యులు తెలిపినారు ఈ సందర్భంగా అపోలో రీచ్ ఆసుపత్రి పరిపాలనాధికారి డాక్టర్ నాగ సతీష్ కుమార్ ప్రజలకు సందేశమిస్తూ, "సెప్సిస్‌ను సమయానికి గుర్తించి, వెంటనే సరైన వైద్య సహాయం పొందడం ప్రాణాలను కాపాడుతుంది అని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య మైక్రోబయాలజిస్ట్, క్రిటికల్ కేర్ వైద్య బృందం డాక్టర్ సునీల్, డాక్టర్ రహీం పాల్గొన్నారు.

NINADAM CINEMA

# మహావతార్‌లో డీలిటెడ్ సీన్స్ విడుదల

చిన్న యానిమేటెడ్ సినిమాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది 'మహావతార్ నరసింహ'. ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చి 50 రోజులైన సందర్భంగా నిర్మాణ సంస్థ డిలీటెడ్ సీన్ వీడియోను పంచుకుంది. 50 రోజులైనా ఇంకా 200కు పైగా థియేటర్లలో ఈ సినిమా ఆడుతోందని తెలిపింది. ఇప్పటి వరకూ 'మహావతార్ నరసింహ' రూ.300కోట్లు- వసూళ్లు చేసిన విషయం తెలిసిందే.

# మిరాయ్ విజయంతో మనోజ్ ఆనందం

**తల్లి ఆశీర్వాదం తీసుకుని సెటబ్రేషన్స్**

తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో రూపొందిన చిత్రం 'మిరాయ్' సినిమా విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సక్సెస్‌ను కుటుంబం, స్నేహి తులతో కలిసి మనోజ్ పండగ చేసుకున్నారు. తన తల్లి పాదాలకు నమస్కా రం చేసి ఎమోషనల్ అయ్యారు. ఈ విజయం చూసి ఆమె భావోద్వేగానికి గురయ్యారని.. అందరికంటే గర్వంగా ఫీలయ్యారని మనోజ్ వీడియో షేర్ చేశారు. తనను ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు చెప్పారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో కనిపించిన ఈ చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించింది. అందులో మనోజ్ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. తనను నమ్మిన దర్శక నిర్మాతలకు రుణపడి ఉంటానన్నారు. ఈరోజు ఎంతో ఆనందంగా ఉంది. 12 ఏళ్ల తర్వాత సక్సెస్‌తో నా ఫోన్ మోగుతూనే ఉంది. అభినందనలు వస్తున్నప్పటికీ నాకు ఇదంతా కలలా ఉంది. ఈ కథలో నన్ను భాగం చేసినందుకు కార్తిక్‌కు జన్మంతా రుణపడి ఉంటాను. ఇంతకుముందు నేను ఎక్కడికి వెళ్లినా 'అన్నా సినిమా ఎప్పుడు తీస్తావు. కమ్‌బ్యాక్ ఎప్పుడు?' అని అందరూ అడిగేవారు. త్వరలోనే వస్తాను అని చెప్పేవాడిని. వాళ్లతో బయటకు ధైర్యంగా మాట్లాడినా.. లోపల తెలియని భయం ఉండేది. చాలా సినిమాలు చివరి నిమిషంలో క్యాన్సిల్ అయ్యాయి. అలాంటి టైమ్‌లో కార్తిక్ నన్ను నమ్మడం నా అదృష్టం. మీరు నన్ను మాత్రమే నిలబెట్టలేదు.. నాతో పాటు నా కుటుంబాన్ని కూడా నిలబెట్టారని దర్శకుడు కార్తిక్‌కు మంచు మనోజ్ థాంక్స్ చెప్పారు. నిర్మాత కూడా ఎంతో ధైర్యంగా దీన్ని పూర్తిచేశారు. 'మనోజ్‌తో సినిమా వద్దు' అని ఆయనకు ఎంతోమంది చెప్పి ఉంటారు. అవేవీ వినకుండా విశ్వప్రసాద్ దీన్ని నిర్మించారు. 'మిరాయ్' వీఎఫ్ఎక్స్ టీమ్ తెలుగు సినిమా గర్వపడేలా చేసింది. ముఖ్యంగా ఒక విషయం చెప్పాలి. ప్రతి ఇంట్లో నుంచి మనోజ్ గెలవాలి అని కోరుకున్న వారందరికీ పేరుపేరునా పాదాభివందనం. నామీద నమ్మకం పెట్టుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు. ఇకపై వరుస సినిమాలు చేస్తూ మీ అందరినీ అలరిస్తాను అని మనోజ్ తెలిపారు. ఇక మిరాయ్‌లో మహావీర్ లామా పాత్రలో మనోజ్ అందరినీ ఆకట్టుకుంటున్నారు.




# రెండో బేబీ కోసం ప్లాన్ చేస్తున్నాం

**రామ్‌చరణ్- ఉపాసన దంపతులు వెల్లడి**

టాలీవుడ్‌లో రామ్‌చరణ్–ఉపాసన దంపతులు ఎప్పుడూ అందరి దృష్టిని ఆకర్షిస్తూనే ఉంటారు. మొదట్లో ఉపాసన పై విమర్శలు వచ్చినప్పటికీ, ఇప్పుడు ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ ఏడాది వీరిద్దరూ మెగా అభిమానులకు శుభవార్త అందించారు. పెళ్ళైన 11 ఏళ్ల తర్వాత ఉపాసన తల్లిగా మారారు. వీరికి పాప పుట్టగా, ఆ చిన్నారికి క్లీంకారా అని పేరు పెట్టారు. పాప పుట్టిన తర్వాత మెగా కుటుంబంలో ఆనందం అంబరాన్ని తాకింది. అయితే ఇప్పటి వరకు ఆ చిన్నారిని ప్రపంచానికి చూపించలేదు. అందుకే అభిమానులు కూడా ఆమెను చూడడానికి ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఉపాసన మాట్లాడుతూ.. రెండో సంతానం పై స్పందించారు.. మొదటి బిడ్డ విషయంలో ఆలస్యం చేశాం. నేను పదేళ్ల తర్వాత తల్లిని అయ్యాను. ఆ సమయంలో విమర్శలు, ఒత్తిడి ఎదురైనా పట్టించుకోలేదు. కానీ రెండో బిడ్డ విషయంలో అలాంటి తప్పు చేయదలచుకోవడం లేదు. సెకండ్ చైల్డ్ కోసం నేను సిద్ధంగా ఉన్నాను అని చెప్పింది. అంతే కాదు రామ్‌చరణ్–ఉపాసన దంపతులు కుటుంబ విషయాలతో పాటు– వ్యాపార రంగంలో కూడా ముందుకు సాగుతున్నారు. నిర్మాతగా ఇప్పటికే విజయాలు అందుకున్న రామ్‌చరణ్, ఇప్పుడు థియేటర్ బిజినెస్లోకి అడుగు పెట్టాలని నిర్ణయించుకున్నారు. హైదరాబాద్‌లో లగ్జరీ మల్టీప్లెక్స్‌ను నిర్మించే ప్రాజెక్ట్‌కు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ నిర్వహణ బాధ్యతలను ఉపాసన తీసుకోబోతున్నట్లు– తెలుస్తోంది. అపోలో గ్రూప్స్‌తో కలిసి పలు విజయవంతమైన వ్యాపారాలు నడిపిన అనుభవం ఉన్నందున, ఈ ప్రాజెక్టు కూడా ఆమె చేతుల్లో విజయవంతమవుతుందని భావిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి కూడా ఈ నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు– సమాచారం. మొత్తానికి మెగా అభిమానులకు ఇది నిజంగా గుడ్ న్యూస్.

# రెండోపెళ్లికి సిద్ధంగా ఉన్న నటి ఎస్తేర్

ఇప్పటి వరకు ఒకే పెళ్లితో జీవితం గడిపేయాల్సిన సమాజపు ఆలోచన మారిపోయింది. విడాకులు తీసుకున్న, జీవిత భాగస్వామి లేకపోయినా, కొత్త జీవితం కోసం మరోసారి పెళ్లి చేసుకోవడమే ఇప్పుడు సాధారణంగా మారింది. సామాన్యులే కాదు, సినీ ప్రపంచంలోనూ ఈ ట్రెండ్ స్పష్టంగా కనిపిస్తోంది. సింగర్ సునీత నుంచి అక్కినేని నాగచైతన్య వరకు చాలామంది రెండో పెళ్లి చేసుకున్న ఉదాహరణలు ఉన్నాయి. అలాంటిది తాజాగా ఈ జాబితాలో చేరబోతున్నారంటూ వార్తల్లో నిలుస్తున్నారు హీరోయిన్ ఎస్తేర్ నొరోన్హా. కర్ణాటకలోని ఉడిపి కి చెందిన ఎస్తేర్, ముంబైలో చదువుకున్నారు. బాలనటిగా కొంకణి సినిమాల్లో నటించి, ఆ తర్వాత 2012లో బారోమాస్ అనే హిందీ సినిమా ద్వారా హీరోయిన్‌గా అడుగుపెట్టారు. తెలుగులో పూరి జగన్నాథ్ సోదరుడు సాయిరామ్ శంకర్ హీరోగా నటించిన వేయి అబద్ధాలు సినిమాతో ఎంట్రీ– ఇచ్చి, భీమవరం బుల్లోడు, గరం, జయ జానకి నాయక, ఐరావతం, 69 సంస్కార్ కాలనీ, చెంగురే బంగారు రాజా, డెవిల్, –టెనెంట్, థలా వంటి సినిమాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది. సినిమాల విషయం పక్కన పెడితే.. వ్యక్తిగత జీవిత విషయంలో మాత్రం తరచూ వార్తల్లో నిలిచింది. కారణం సింగర్ నోయెల్.. అతని ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆమె, ఏడాదిలోనే మనస్పర్థలతో విడాకులు తీసుకున్నారు. అయితే ఈ మధ్యకా లంలో ఎస్తేర్ రెండో పెళ్లి చేసుకోబోతు న్నారంటూ గాసిప్స్ వినిపిం చాయి. తాజాగా వాటిని నిజం చేస్తూనే ఓ బిగ్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేలా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. జీవితంలో మరో అందమైన సంవత్సరం.. అవకాశాలు, అద్భుతాలను ఇచ్చినందుకు దేవుడికి కృతజ్ఞతలు. పుట్టినరోజు సందర్భంగా మీ ప్రేమ, ఆశీర్వాదాలకు ధన్యవాదాలు. త్వరలోనే మీతో ఓ స్పెషల్ అనౌన్స్‌మెంట్ పంచుకుంటాను. వేచి ఉండండి' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో ఎస్తేర్ నిజంగానే రెండో పెళ్లి చేసుకోబోతుందా అనే వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి.

# హోమ్‌బౌండ్ హీరో మంచి నటుడు

**హీరోయిన్ జాన్వీ కపూర్ కితాబు**

జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్ బౌండ్' విడుదలకు ముందే ఎన్నో ఘనతలు సొంతం చేసుకుందీ చిత్రం. తాజాగా దీని గురించి జాన్వీకపూర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇషాన్ ఖట్టర్‌పై ప్రశంసలు కురిపించారు. ఇది గొప్ప కథ. అందుకే ఈ చిత్రం నా కెరీర్‌కు ఉపయోగ పడుతుందా.. లేదా అని ఆలోచించకుండానే అంగీకరించాను. 'హోమ్‌బౌండ్' చిత్రీకరిస్తున్నప్పుడు ప్రతి సన్నివేశంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. దీన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించినప్పుడు వచ్చిన ఆదరణ చూశాక ఆశ్చర్యపోయాం. ఇది ప్రేక్షకు లపై ఎంత ప్రభావం చూపిందో మాకు అర్థమైంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ సినిమా చేసినందుకు ప్రేక్షకులు నన్ను ట్రోల్ చేస్తారే మో అనే భావన నాకెప్పుడూ రాలేదని జాన్వీకపూర్ అన్నారు. ఇక కేన్స్‌లో ఈ చిత్రానికి లభించిన స్పందన గురించి జాన్వీ మాట్లాడుతూ చిత్రబృందంలోని ప్రతిఒక్కరూ అంతర్జాతీయ గుర్తింపునకు అర్హులని అన్నారు. ఇందులో ప్రధానపాత్రలో నటించిన ఇషాన్ దేశంలోని ప్రతిభావంతులైన నటులలో ఒకడు. కానీ, అతడికి భారతీయ సినిమాలో ఇప్పటి వరకూ సరైన గుర్తింపు రాలేదు. ప్రపంచం అతడి నటనను ప్రశంసించడం చూసి నేనెంతో ఆనందించా.

# మిరాయ్ తొలిరోజు 27 కోట్లు వసూలు

**చిత్ర విజయంతో.. హీరో తేజ సజ్జా ఆనందం**

యంగ్ హీరో తేజ సజ్జా , మంచు మనోజ్ కీలక పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మిరాయ్'. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. తాజాగా నిర్మాణసంస్థ అధికారికంగా దీని వసూళ్లను వెల్లడించింది. తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 27.20 కోట్లు– వసూలుచేసినట్లు– తెలిపింది. దీనిపై హీరో తేజ సజ్జా స్పందిస్తూ.. 'మీ ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇదే చరిత్ర, ఇదే భవిష్యత్తు, ఇదే మిరాయ్' అని ఆనందం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'మిరాయ్'కు మంచి స్పందన లభిస్తోంది. మొదటిరోజు విదేశాల్లో రూ. 7లక్షల డాలర్లు వసూలుచేసినట్లు– నిర్మాణ సంస్థ పేర్కొంది. దీని వీఎఫ్ఎక్స్ వర్క్‌పై నెట్టింట ప్రశంసలు వస్తున్నాయి. ప్రముఖులు కూడా దీనిపై పోస్ట్ పెడుతున్నారు. దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ ఆనందం వ్యక్తంచేశారు. ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారని.. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయని సోషల్ మీడియా వేదికగా వీఎఫ్ఎక్స్ టీమ్‌ను ప్రశంసించారు. 'హను–మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ ఆ చిత్రం తర్వాత ఎన్ని ఆఫర్లు వచ్చినప్పటికీ 'మిరాయ్' కోసం వాటన్నిటినీ వదులుకున్నారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787